'మన్ కీ బాత్'కు హాజరు కాలేదని...

- 36 నర్సింగ్ విద్యార్థినిలకు పనిష్మెంట్
- వారం పాటు హాస్టల్‌ను వీడి బయటకు రాకుండా ఆదేశాలు
- చండీగఢ్‌లోని పిజిఐఎంఇఆర్ సంస్థ నిర్వాకం

7

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 279 | విజయవాడ, శుక్రవారం 12 మే 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Friday 12 May 2023 | Rs



బౌలింగ్‌లో చాహల్.. బ్యాటింగ్‌లో జైస్వాల్..

- ఒకేరోజు రెండు రికార్డు నమోదు
- కోల్‌కతాపై తొమ్మిది వికెట్ల తేడాతో రాజస్తాన్ గెలుపు

8

యువతకు నిరంతర ప్రోత్సాహం

- క్రీడాకారులతో సిఎం మాటామంతీ
- విశాఖలో సీ హారియర్ మ్యూజియం ప్రారంభోత్సవంలో జగన్



సీ హారియర్ మ్యూజియాన్ని తిలకిస్తున్న సిఎం జగన్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం నిరంతర ప్రోత్సాహం అందిస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. విశాఖలో గురువారం ఆయన పర్యటన బిజీబిజీగా సాగింది. తొలుత పిఎం.పాలెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఎసిఎ-విడిసిఎ క్రికెట్ స్టేడియం ముందు ఏర్పాటు చేసిన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి వారిని ప్రోత్సహిస్తూ మాట్లాడారు. అండర్ - 19 క్రికెట్ ప్రపంచ కప్‌లో ప్రాతినిధ్యం వహించిన కె.అంజలి శర్వాణికి రూ.10 లక్షల నగదు బహుమానం అందించారు. క్రికెట్ క్రీడకు సంబంధించి చారిత్రాత్మక ఘట్టాలను, విశేషాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. శక్తి సామర్థ్యాలు ఉన్న క్రీడాకారులను గుర్తించి, ప్రోత్సహించాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గోపినాథ్‌రెడ్డికి సిఎం సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఎంను అసోసియేషన్ బృందం సత్కరించింది. సిఎం వెంట మంత్రులు, అధికారులు ఉన్నారు.

ఆరిలోవ హెల్త్‌సిటీలోని అపోలోలో నూతనంగా నిర్మించిన కేన్సర్ యూనిట్‌ను సిఎం ప్రారంభించారు. రూ.10 కోట్లతో విశాఖ బీచ్‌రోడ్డులో నిర్మించిన సీ - హారియర్ యుద్ధ విమాన మ్యూజియాన్ని ప్రారంభించారు. ఎంవిపి.కాలనీలో 1.18 ఎకరాల విస్తీర్ణంలో రూ.25.50 కోట్లతో జివిఎంసి నిర్మించిన ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియాన్ని, రామ్ నగర్‌లో రూ.13.50 కోట్లుతో విఎంఆర్‌డిఎ నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. భీమిలి వద్ద రూ.2486.38 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం బీచ్‌రోడ్డులోని ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తనయుడి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువరులను సిఎం ఆశీర్వదించారు.

500 మంది అరెస్టు

జిఒ ఏడు ప్రకారం రూ.18,500 జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న క్లాప్ డ్రైవర్లు, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్ల ఆందోళన గురువారానికి తీవ్రరూపం దాల్చింది. సిఎంను కలిసి వినతిపత్రం అందించేందుకు జివిఎంసి గాంధీ విగ్రహం వద్దకు వచ్చిన క్లాప్ డ్రైవర్లను, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్లను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. నగర పరిధిలోని గోపాలపట్నం, త్రీ టౌన్, గాజువాక, వన్‌టౌన్ తదితర ప్రాంతాల్లోనూ అరెస్టుల పర్వం కొనసాగింది. సుమారు 500 మందిని అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులను సిఐటియు తీవ్రంగా ఖండించింది.

మహా ఉల్లంఘనలు

శివసేన ప్రభుత్వ కూల్చివేత సమయంలో గవర్నర్, స్పీకర్ చర్యలు చట్టవిరుద్ధం!

- సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవ తీర్పు

న్యూఢిల్లీ : మహారాష్ట్రలో ఉద్ధవ్ థాకరే ప్రభుత్వ కూల్చివేతలో గవర్నరు వ్యవహరించిన తీరు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఈ విషయంలో స్పీకర్ వ్యవహరించిన తీరు కూడా అనైతికమని పేర్కొంది. అయినా ఉద్ధవ్ థాకరే ప్రభుత్వ పునరుద్ధరణకు ఆదేశించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. శివసేనను వీడుతూ ఏక్‌నాథ్ షిండే తీసుకున్న నిర్ణయం, పార్టీ చీలిక నేపథ్యంలో బలపరీక్షకు వెళ్లకుండానే ఉద్ధవ్ రాజీనామా చేశారని అందువల్ల ఆయన రాజీనామాను రద్దు చేసి, మళ్లీ ముఖ్యమంత్రిగా చేయలేమని పేర్కొంది. రాజీనామా చేయకుండా థాకరే సంయమనం పాటించి వుంటే ఆయన్ని తిరిగి సిఎం గద్దెపై కూర్చోబెట్టవచ్చని పేర్కొంది. రాజీనామా కారణంగా బలపరీక్ష జరగనందున ఈ అవకాశమే తలెత్తదని బెంచ్ పేర్కొంది.

ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ ఎం.ఆర్.షా, జస్టిస్ కృష్ణమురారి, జస్టిస్ హిమా కొహ్లి, జస్టిస్ పి.ఎస్.నరసింహాలతో కూడిన బెంచ్ ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. పార్టీ అంతర్గత వివాదాలను పరిష్కరించడానికి బల పరీక్ష నిర్వహించాలని గవర్నర్ నిర్ణయం తీసుకోవడం తప్పు అని బెంచ్ స్పష్టం చేసింది. ఏక్‌నాథ్ షిండే వర్గం నుండి పార్టీ విప్‌ను నియమించడం స్పీకర్ చేసిన తప్పని పేర్కొంది. "రాజకీయ రంగంలోకి ప్రవేశించేందుకు, పార్టీలో, పార్టీల మధ్య వివాదాల్లో పాత్ర పోషించేందుకు అటు రాజ్యాంగం గానీ ఇటు చట్టం గానీ గవర్నర్‌కు అధికారం కల్పించడం లేదు." అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. గవర్నర్ కోషియారి వ్యవహరించిన తీరును ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించింది. తన రాజ్యాంగ పరిధులు దాటి ఆయన వ్యవహరించారని వ్యాఖ్యానించింది. మహావికాస్ అఘాది (ఎంవిఎ) ప్రభుత్వం మెజారిటీని, సభా విశ్వాసాన్ని కోల్పోయిందన్న తన అనుమానానికి మద్దతుగా ఎలాటి స్పష్టమైన ఆధారాలు లేకుండానే విశ్వాస పరీక్షకు పిలుపునివ్వడం ద్వారా ఆయన రాజకీయ రంగంలోకి దూకారని వ్యాఖ్యానించింది. "అసంతృప్తిగా వున్న ఎంఎల్‌ఎలు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించాలని

మిగతా 7లో



ప్రజా ప్రభుత్వానిదే అసలైన అధికారం

- శాంతి భద్రతలు మినహా అన్ని అంశాలూ ఢిల్లీ ప్రభుత్వ పరిధిలోనే
- సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ తీర్పు

7

సొంతింటి కలను సాకారం చేస్తాం

- అమరావతిలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల వారికి ఇళ్లస్థలాలు
- మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించండి
- సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని పేదలకు అమరావతిలో ఇళ్ల స్థలాల పట్టాలను నవరత్నాల కింద ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖపై సిఎం సమీక్షించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన 50 వేల మంది పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మొత్తం 1,402.58 ఎకరాల్లో 50,004 మందికి పట్టాలు ఇచ్చేందుకు 21 లే అవుట్‌లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందులో గుంటూరు జిల్లాకు చెందిన లబ్ధిదారులకు 10 లే అవుట్లు, ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన లబ్ధిదారులకు 11 లే అవుట్లను సిద్ధం చేసినట్లు అధికారులు సిఎంకు వివరించారు. ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేసి, 180 కిలోమీటర్ల అంతర్గత గ్రావెల్ రోడ్లు వేసేందుకు పనులు చేపడుతున్నామని తెలిపారు. హైకోర్టు ప్రాంగణంలో చేపట్టిన అదనపు భవన నిర్మాణం కూడా పూర్తవుతోందని వివరించారు. 76,300 చదరపు అడుగులు విస్తీర్ణంతో ఈ భవనం అందుబాటులోకి వస్తోందని, 14 కోర్టు హాళ్లకు అవసరమైన సదుపాయాల కల్పన కూడా జరుగుతోందన్నారు. ఈ పనులను సిఐటిఐఐఎస్ కార్యక్రమం కింద చేపడుతున్న పనులనూ వివరించారు. రాష్ట్రంలో దాదాపు 12 అర్బన్ ప్రాంతాల్లో ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు.

టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు కేటాయించండి

రాష్ట్రంలో టిడ్కో ఇళ్లను పేదలకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సిఎం ఆదేశించారు. టిడ్కో ఇళ్లలో ఫేజ్ వన్ కింద 1.50 లక్షల ఇళ్లలో ఇప్పటికే 1.39 లక్షలు పూర్తి చేశామని, ఇందులో 51,564 ఇళ్లు లబ్ధిదారులకు అందించామని సిఎంకు అధికారులు వివరించారు. జూన్ నాటికి మొత్తం ఇళ్లను లబ్ధిదారులకు అప్పగిస్తామని తెలిపారు. రెండో విడతకు సంబంధించి 1.12 లక్షల ఇళ్లను సెప్టెంబరు నుంచి డిసెంబరు మధ్యకాలంలో అందిస్తామన్నారు.

విశాఖపట్నంలో బీచ్‌లను శుభ్రం చేసేందుకు ఆధునిక యంత్రాలను అందుబాటులో వుంచాలని సిఎం సూచించారు. విజయవాడలో కృష్ణానది వరద ముప్పు నుంచి తప్పించేందుకు నిర్మించిన రిటైనింగ్ వాల్ ద్వారా ఏర్పడ్డ రివర్ బెడ్‌ను అందంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సిఎస్ వై శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ ఎస్ఎస్ రావత్, టిడ్కో ఎమ్‌డి సిహెచ్ శ్రీధర్, ఎపిసిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బిజెపితో కలిసే నిర్ణయం

- పొత్తులపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్

లోపలి పేజీలో..

ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం

- టిడిపి డిమాండ్

మధ్యాహ్నం 2 గంటల వరకు ఓపి

- వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు
- ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రభుత్వ టీచింగ్ ఆస్పత్రుల పరిపాలనా విభాగ అధికారులకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రోగులకు వైద్యులు అందుబాటులో వుంటూ మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రభుత్వ టీచింగ్ ఆస్పత్రుల పరిపాలనా విభాగానికి చెందిన అధికారులకు విజయవాడలో నిర్వహించిన శిక్షణలో భాగంగా రెండోరోజైన గురువారం ముగింపు కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ.. సూపరింటెండెంట్లు, మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్ సమన్వయంతో వుండాలన్నారు. వైద్యారోగ్యశాఖలో బయోమెట్రిక్ హాజరును దుర్వినియోగం కాకుండా చూడాలని, ప్రతి ఉద్యోగీ నిర్ణీత సమయానికి ఆస్పత్రిలో ఉండాలన్నారు. ఆస్పత్రులకు కావాల్సిన నిధులు, మౌలిక వసతులు ఏర్పాటుచేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. డ్రగ్ స్టోర్‌లో మందులు, సర్జికల్ ఐటమ్స్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందు కోసం రూ.200 కోట్లు కేటాయించామని తెలిపారు. పారిశుధ్యం, సెక్యూరిటీ వంటి ఆస్పత్రి నిర్వహణ పనుల పర్యవేక్షనకు రిటైర్డు అధికారుల నియామకానికి కార్యాచరణ తయారు చేస్తున్నామన్నారు. వైద్య సిబ్బంది నియామకాలు, వైద్య సేవలకు సంబంధించిన వ్యవస్థలన్నీ సక్రమంగా ఉండేలా సూపరింటెండెంట్లు, మెడికల్ కాలేజీల ప్రిన్సిపల్స్ ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు.

ప్రస్తుతం చాలా ప్రభుత్వాస్పత్రుల్లో మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపి రాస్తున్నారని, దానిని మధ్యాహ్నం 2 గంటల వరకు పొడిగించాలన్నారు. వైద్యులు కూడా సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులను క్లియర్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తున్నామని, ఇందులో ఈ ఏడాది ఐదు మెడికల్ కళాశాలల్లో తరగతులు కూడా ప్రారంభం కాబోతున్నాయన్నారు. కేన్సర్ బాధితులకు సైతం రాష్ట్రంలోనే కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.



రైతు సంఘం నేతల గృహ నిర్బంధం

- సిఎం కార్యాలయ ముట్టడికి వెళ్లొద్దంటూ నోటీసులు
- ఆందోళనకు పిలుపు ఇవ్వకుండానే నోటీసులు ఇవ్వడం తగదు : ఎపి రైతుసంఘం

2



జిసిసి ఉత్పత్తులకు దేశ వ్యాప్తంగా గుర్తింపు



- గిరిజన శాఖ మంత్రి రాజన్న దొర

లోపలి పేజీలో..

అరెస్టు చట్ట విరుద్ధం

- ఇమ్రాన్‌ను తక్షణమే విడుదల చేయండి : పాక్ సుప్రీం
- ఎన్‌ఎబి వ్యవహార శైలిని తప్పుబట్టిన న్యాయస్థానం



ఇస్లామాబాద్ : మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను తక్షణమే విడుదల చేయాలని పాకిస్తాన్ సుప్రీంకోర్టు గురువారం ఆదేశించింది. భూ అవినీతికి సంబంధించిన కేసులో ఖాన్‌ను మంగళవారం అవినీతి నిరోధక విభాగం (నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో) అరెస్టు చేసిన తీరుతో దేశవ్యాప్తంగా నిరసనలు తలెత్తాయి. దాంతో శాంతి భద్రతలను పునరుద్ధరించేందుకు సైన్యాన్ని రంగంలోకి దించారు.

ఇస్లామాబాద్ హైకోర్టును శుక్రవారం ఆశ్రయించాలని, కోర్టు తీసుకునే నిర్ణయాన్ని ఆమోదించాలని సుప్రీం కోర్టు ఇమ్రాన్‌కు తెలియజేసింది. తన అరెస్టు తర్వాత చెలరేగిన హింసాత్మక నిరసనలను ఖాన్ ఖండించాలని పాక్ ప్రధాన న్యాయమూర్తి చెప్పినట్లు మరో మీడియా వార్త పేర్కొంది. సుప్రీం కోర్టులో ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ, హైకోర్టులో తనను కిడ్నాప్ చేశారని, కర్రలతో బాదారని చెప్పారు. తన అరెస్టు తర్వాత దేశంలో ఏం జరుగుతోందో కూడా తనకు తెలియదని ఆయన చెప్పారు. "దేశానికి ఏం నష్టం జరగదు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు ప్రశాంతంగా వుండాలి." అని ఆయన కోరారు.

రిజిస్ట్రార్ అనుమతి లేకుండా కోర్టు ఆవరణలో ఖాన్‌ను ఎన్‌ఎబి అరెస్టుచేయడం కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఎలాంటి భయం, బెదిరింపులు లేకుండా న్యాయం అందరికీ అందాలన్నది ప్రతి ఒక్కరి హక్కని, తాజా చర్య, ఆ హక్కును తిరస్కరించడమే కాగలదని పేర్కొంది. "ఒక వ్యక్తి కోర్టుకు లొంగిపోతే, అప్పుడు ఆ వ్యక్తిని అరెస్టు చేయడమంటే అర్థం ఏమిటి?" అని ప్రశ్నించింది. గంటలోగా న్యాయస్థానం ముందు హాజరుపరచాల్సిందిగా ఎన్‌ఎబిని ఆదేశించింది. దాంతో వెంటనే ఇమ్రాన్‌ను న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. తన అరెస్టును వ్యతిరేకిస్తూ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఇమ్రాన్ విడుదలకు ఆదేశాలు జారీ చేసింది.

శాంతియుతంగా వ్యవహరించండి : అధ్యక్షుడు అరిఫ్ అల్వి

దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షోభం, అశాంతిపై పాకిస్తాన్ అధ్యక్షుడు అరిఫ్ అల్వి ఆందోళన వ్యక్తం చేశారు. బలవంతపు చర్యలు, అరెస్టుల కన్నా

మిగతా 7లో

ఉదయ్‌కుమార్ రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దు

- కుట్ర, సాక్ష్యాల ధ్వంసంలో అవినాష్ ప్రమేయం
- వివేకా హత్య కేసు డైరీని హైకోర్టుకు సమర్పించిన సిబిఐ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడుగా ఉన్న గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి బెయిల్ ఇవ్వవద్దని హైకోర్టును సిబిఐ కోరింది. ఉదయ్ కుమార్ రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు వేసవి సెలవుల ప్రత్యేక బెంచ్‌లో గురువారం సిబిఐ కౌంటర్ దాఖలు చేసింది. వివేకా హత్యకు కుట్ర, సాక్ష్యాల ధ్వంసంలో ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందని కౌంటర్‌లో సిబిఐ పునరుద్ఘాటించింది. ఉదయ్ కుమార్‌రెడ్డికి బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని, వివేకా హత్య కేసులో ఆధారాలు సేకరించిన తర్వాతే ఆయన్ను అరెస్టు చేశామని కోర్టుకు వివరించింది. ఉదయ్ బెయిల్‌కు అడ్డు చెప్పేందుకు సిబిఐ ఎటువంటి సహేతుక కారణాలు చెప్పలేదనీ, ఉద్దేశపూర్వకంగానే వ్యవహరిస్తోందని ఉదయ్ కుమార్ రెడ్డి తరఫు అడ్వకేట్ వాదించారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం.. బెయిల్ పిటిషన్‌పై ఉత్తర్వులను ఈ నెల 15కు వాయిదా వేసింది. కాగా, వివేకా హత్య కేసు విచారణకు సంబంధించి కీలకమైన కేసు డైరీని హైకోర్టుకు సిబిఐ సమర్పించింది.

బ్లాక్ డే విజయవంతం

- సత్యం కోసం మాతో చేరండి : రెజ్లర్లు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎస్‌కెఎం లేఖ
- వందలాదిమంది సిఐటియు కార్యకర్తల మద్దతు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి, రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అగ్రశ్రేణి రెజ్లర్లు చేస్తున్న ఆందోళన 20వ రోజుకు చేరుకుంది. ఈ ప్రక్రియలో జాప్యాన్ని నిరసిస్తూ క్రీడాకారులు గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బ్లాక్ డే నిర్వహించారు. వినేష్ ఫోగాట్, సంగీతా ఫోగాట్, బజరంగ్ పునియా, సాక్షి మాలిక్ సహా అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించారు. చేతికి, తలకి నల్ల బ్యాండ్ కట్టుకుని ధర్నాలో కూర్చున్నారు. రాత్రి, పగలు జరుగుతున్న ఆందోళనకు వందలాదిమంది రైతులు, కార్మికులు మద్దతుగా నిలిచారు. పోలీసులు భద్రతను పెంచారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) లేఖ రాసింది. బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకొని, ఆడపిల్లలను రక్షించాలని డిమాండ్ చేసింది. సిఐటియు ఆధ్వర్యాన హర్యానా నుంచి 200 మంది కార్మికులు జంతర్ మంతర్‌కు చేరుకుని, రెజ్లర్లకు మద్దతు తెలిపారు.

లైంగిక వేధింపుల ఫిర్యాదులను దాఖలు చేసేందుకు అంతర్గత ఫిర్యాదుల కమిటీలు లేవనే నివేదికల ఆధారంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) కేంద్ర ప్రభుత్వానికి, వివిధ క్రీడా సమాఖ్యలకు నోటీసులు జారీ చేసింది. క్రీడా మంత్రిత్వ శాఖ, ఎస్ఎఐ, బిసిసిఐ, రెజ్లింగ్ ఫెడరేషన్, 15 జాతీయ క్రీడా సమాఖ్యలకు నోటీసులు పంపింది. ప్రస్తుత పరిస్థితి, కమిటీల ఏర్పాటుకు తీసుకున్న చర్యలపై నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని కమిషన్ ఆదేశించింది.

స్టేటస్ రిపోర్టు ఇవ్వాలని ఢిల్లీ కోర్టు ఆదేశం

ఫిర్యాదుదారుల్లో మైనర్ రెజ్లర్ వాంగ్మూలాన్ని మేజిస్ట్రేట్ ముందు నమోదు చేసినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఫిర్యాదుదారులుగా ఉన్న మిగిలిన ఆరుగురు

మిగతా 7లో



జంతర్‌మంతర్ వద్ద నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలుపుతున్న రెజ్లర్లు

టిడిపి మహానాడు నిర్వహణకు కమిటీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి మహానాడు నిర్వహణ కమిటీలను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు నియమించారు. ఈ నెల 27, 28 తేదీల్లో రాజమండ్రిలో మహానాడు నిర్వహించనున్న విషయం తెలిసిందే. మొత్తం 198 మందితో నిర్వహణ కోసం 15 కమిటీలను నియమించారు. ఆహ్వాన కమిటీలో తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, కాసాని జ్ఞానేశ్వర్ ఉన్నారు. తీర్మానాల కమిటీ, వసతి ఏర్పాట్లు, సభా నిర్వహణ, భోజనాల ఏర్పాట్లు, మీడియా సంబంధాలు, ఆర్థిక వనరులు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫొటో ప్రదర్శన, ప్రతినిధుల నమోదు, ప్రాంగణ పర్యవేక్షణ, నగర అలంకరణ, రవాణా, వాహన పార్కింగ్, రక్తదానం, మెడికల్ క్యాంపు, వాలంటీర్ల నిర్వహణ వంటి కమిటీలను ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

కాంట్రాక్టు పనుల బిల్లుల చెల్లింపుల విధానం చెప్పండి : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

కాంట్రాక్టర్లు చేసే పనులకు బిల్లుల చెల్లింపునకు అమలు చేసే విధానం ఏమిటో తెలియజేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బిల్లుల చెల్లింపునకు అనుసరించే విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన ఆర్థిక, రోడ్లు-భవనాలశాఖ ముఖ్యకార్యదర్శులను ఆదేశించింది. ముందు పనులు చేసిన వారికి కాకుండా ఇష్టారీతిన బిల్లులు చెల్లిస్తున్నారంటూ బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ బి రాఘవరావు ఇతరులు వేసిన వ్యాజ్యాలను జస్టిస్ వి సుజాత గురువారం విచారణ జరిపారు. వరుస క్రమంలోనే బిల్లులు చెల్లిస్తున్నామని, పూర్తి వివరాలు నివేదించేందుకు సమయం కావాలని ప్రభుత్వం కోరింది. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు తమ ముందున్న మూడు కేసుల్లో బిల్లులను మూడు నెలల్లో చెల్లించాలని ఆదేశించింది.

రైతు సంఘం నేతల గృహ నిర్బంధం

- సిఎం కార్యాలయ ముట్టడికి వెళ్లొద్దంటూ నోటీసులు
- ఆందోళనకు పిలుపు ఇవ్వకుండానే నోటీసులు ఇవ్వడం తగదు : ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్ (ఏలూరు జిల్లా)

రైతుల సమస్యలపై ఈ నెల 12న సిఎం కార్యాలయం ముట్టడికి వెళ్లొద్దంటూ ఏలూరు జిల్లాలో ఎపి రైతు సంఘం నేతలను పోలీసులు గురువారం గృహ నిర్బంధం చేశారు. పలువురికి నోటీసులు అందజేశారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్‌కు ఏలూరు పవర్‌పేటలోని అన్నే భవనం వద్ద నోటీసు ఇచ్చారు. పోలీసుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సంఘం ఎలాంటి ఆందోళనకు పిలుపు ఇవ్వకుండానే నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రైతు ఉద్యమ నాయకులను పోలీసులు ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. ముందస్తు అరెస్టులు, నిర్బంధాల వల్ల ప్రజల్లో చైతన్యం కలిగి ప్రభుత్వాలపై మరింత వ్యతిరేకత వస్తుందని హెచ్చరించారు. అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జంగారెడ్డిగూడెంలో ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబుకు పోలీసులు నోటీసు అందజేశారు. సిఎం కార్యాలయం ముట్టడికి వెళ్లొద్దంటూ బుధవారం అర్ధరాత్రి సమయంలో నోటీసు ఇచ్చారు. జిల్లాలో రైతాంగ సమస్యలు పరిష్కరించకుండా నోటీసులు ఇవ్వడం ఏమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.


ఏలూరులో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్‌కు నోటీసు అందజేస్తున్న పోలీసులు


జంగారెడ్డిగూడెంలో బొడ్డు రాంబాబుకు నోటీసులు అందిస్తున్న పోలీసులు

రైతులపట్ల ఉదారంగా వ్యవహరించండి

- మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం అందించే అంశంలో ఉదారంగా వుండాలని అధికారులకు వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్‌శాఖలపై సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాలకు పంటల నష్టాల అంచనా, నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కజొన్న తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలను చేపట్టాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి, సబ్సిడీ విత్తనాలు అందించేందుకు ఖరారు చేసిన యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖరీఫ్ సంబంధించి, అవసరమైన ఎరువులు, పురుగు మందులు ఆర్‌బికెలకు అందుబాటులో వుంచాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, సహకార, మార్కెటింగ్‌శాఖ ప్రధాన కార్యదర్శి చిరంజీవి చౌదరి, వ్యవసాయశాఖ కమిషనరు హరికిరణ్, ఉద్యానవన శాఖ కమిషనరు శ్రీధర్, మార్కెటింగ్‌శాఖ కమిషనరు రాహుల్ పాండే తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు 15 నుంచి దరఖాస్తులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 15 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవి శేషగిరి బాబు గురువారం విడుదల చేశారు. ఈ నెల 15 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. జూన్ 6 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నెల 26 నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం తరగతులు జూన్ 1 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. జూన్ 14తో మొదటి దశ అడ్మిషన్ల ప్రక్రియ ముగుస్తుందని పేర్కొన్నారు. రెండో దశ అడ్మిషన్ల షెడ్యూల్‌ను తరువాత వెల్లడిస్తామన్నారు. ఇంటర్‌నెట్ మార్కుల ఆధారంగా జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ విద్యార్థుల అడ్మిషన్లు చేర్చుకోవాలని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సి ఒరిజినల్ సర్టిఫికెట్లు వచ్చిన తరువాత అడ్మిషన్లు నిర్ధారించాలన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎస్‌సిలకు 15 శాతం, ఎస్‌టిలకు 6 శాతం, బిసిలకు 29 శాతం, ప్రత్యేక అవసరాల విద్యార్థులకు 3 శాతం, ఎన్‌సిసి స్పోర్ట్స్ కోటాకు 5 శాతం, ఇడబ్ల్యుఎస్‌కు 10 శాతం, ఎక్స్ సర్వీస్ వారికి 3 శాతం చొప్పున సీట్లు కేటాయించాలని ఆదేశించారు. 33.33 శాతం సీట్లు బాలికలకు కేటాయించాలని తెలిపారు. సెక్షన్‌కు 88 మంది విద్యార్థులే ఉండాలని ఆదేశించారు. అడ్మిషన్ల కోసం కళాశాలలు ప్రత్యేక పరీక్షను నిర్వహించొద్దని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలుంటాయని హెచ్చరించారు.

బిజెపితో కలిసే నిర్ణయం

- పొత్తులపై జనసేన అధినేత పవన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పొత్తులపై బిజెపితో కలిసే నిర్ణయం తీసుకుంటానని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తెలిపారు. వైసిపి వ్యతిరేక ఓటును చీలనివ్వబోమని పేర్కొన్నారు. పొత్తులపై కూర్చుని మాట్లాడుకుంటామని, అవసరమైతే ఒప్పిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని కూల్చి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడమే తమ లక్ష్యమన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో కలిసి గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రభావం చూపగలిగే ప్రధాన పార్టీలతోనే తమ పొత్తు ఉంటుందన్నారు. తాను టిడిపి నేతలను కలుస్తుంటే కొన్ని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి పదవి వస్తేనే పొత్తులు పెట్టుకోవాలని కొందరు అంటున్నారని, గత ఎన్నికల్లో 30-40 స్థానాల్లో గెలిచి ఉంటే ఆ వాదనకు బలం చేకూరేదని చెప్పారు. కర్ణాటకలో కుమారస్వామి లాగా చక్రం తిప్పాలంటే చేతిలో 30-40 సీట్లు ఉండాలని అన్నారు. బలం చూపించి పదవి తీసుకోవాలే తప్ప షరతులు పెడితే పని జరగదన్నారు. తమ గౌరవానికి భంగం కలగకుండా ఉంటే కలిసి ముందుకెళ్తామన్నారు. ఈసారి ముందస్తు ఎన్నికలు వస్తాయంటున్నారని, జూన్ నుంచి మంగళగిరిలోనే ఉండి కార్యకలాపాలు ముమ్మరం చేస్తామన్నారు. వైసిపి దాష్టీకాన్ని ఎదుర్కొనేందుకు తీవ్రంగా పోరాడతామన్నారు. రాయలసీమలో తమకు బలం లేకపోవచ్చునని, తమకు పట్టున్న స్థానాల్లో 30 శాతానికి బలం పెరిగిందన్నారు. తన వరకు అందర్నీ కలుపుకుని వెళ్తానని, అసెంబ్లీలో బలమైన సమూహంతో వెళ్లాలన్న ఉద్దేశంతోనే రాజకీయ పార్టీ పెట్టామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించిన శాఖలు పనిచేయడం లేదని విమర్శించారు. దళారీ వ్యవస్థ వల్ల రైతాంగానికి నష్టం కలుగుతోందన్నారు. అకాల వర్షాలకు ప్రతిసారీ రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రాత్రికి రాత్రి తాము వస్తున్నామనగానే గోనె సంచులు ఇచ్చారని చెప్పారు. రైస్ బౌల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా పేరున్న ఉభయ గోదావరి జిల్లాలను వైసిపి ప్రభుత్వం ఎండగట్టేసిందని విమర్శించారు. పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసే వరకు జనసేన రైతులకు అండగా నిలబడుతుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రభుత్వం చంపేసిందని విమర్శించారు. కేరళ తరహా పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు.



'ఉక్కు' ఉద్యమంలో కలిసిరండి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమంలో ప్రతి ఒక్కరూ కలిసిరావాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 819వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఎస్ఎంఎస్-2 విభాగానికి చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ త్వరలోనే పోరాట కమిటీ ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమ కార్యక్రమాలు రూపొందించనున్నట్టు తెలిపారు. వాటిని విజయవంతం చేయాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని తెలిపారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం దిగివచ్చి ప్రయివేటీకరణ అంశాన్ని ఉపసంహరించుకోవాలని, సొంత గనులు కేటాయించి, పూర్తి స్థాయిలో ఉత్పత్తి జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తోన్న పోరాటం తప్పక విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న అయోధ్యరామ్

రాష్ట్ర ప్రభుత్వ అప్పీల్ కొట్టివేత

ప్రజాశక్తి-అమరావతి

విశాఖపట్నం, మద్రిపాలెం ప్రాంతంలో వ్యాపారవేత్త కాట్రగడ్డ లలితేష్ కుమార్ భూముల విషయంలో సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేసిన రాష్ట్ర ప్రభుత్వ అప్పీల్ పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం కొట్టేసింది. సింగిల్ జడ్జి తీర్పులో జోక్యం చేసుకోబోమని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. ఈ తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేస్తామని, 3 వారాలపాటు స్టేటస్‌కో ఉత్తర్వులు ఇవ్వాలన్న ప్రభుత్వ వినతిని ఆమోదించింది. జూన్ 3 వరకు యథాతథస్థితి ఉత్తర్వులు అమల్లో ఉంటాయని ప్రకటించింది. కాట్రగడ్డకు దఖలు పడిన సర్వే నెంబరు 81/1, 81/3లోని 17,135 చదరపు మీటర్ల భూమిని రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జిఓ 115ను సింగిల్ జడ్జి రద్దు చేశారు. దీనిపై ప్రభుత్వ అప్పీల్‌ను బెంచ్ కొట్టేసింది.

'జగజ్జననీ' ఎమ్‌డికి బెయిల్

జగజ్జననీ చిట్‌ఫండ్ ప్రైవేటు లిమిటెడ్ ఎమ్‌డి ఆదిరెడ్డి అప్పారావు, ఆయన కొడుకు, ఆ సంస్థ డైరెక్టరు ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. సిఐడి నమోదు చేసిన కేసును సవాల్ చేసిన వ్యాజ్యాన్ని జస్టిస్ కె శ్రీనివాస్‌రెడ్డి విచారించారు. రూ.50 వేల వ్యక్తిగత బాండ్‌తో రెండు పూచీకత్తులు సమర్పించాలి. చార్జిషీట్ దాఖలు చేసే వరకు బుధ, శుక్రవారాలు పిఎస్‌లో హాజరుకావాలి వంటి షరతులు విధించింది.

విచారణకు హాజరైన స్వప్నిల్ దినకర్

కోర్టు ధిక్కార కేసులో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనరు స్వప్నిల్ దినకర్ హైకోర్టు విచారణకు హాజరయ్యారు. పి నాగరత్నమ్మ అక్రమ నిర్మాణాలు చేస్తున్నారనే ఫిర్యాదు చేసినా చర్యలు లేవంటూ ఎపి యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీ క్యాంపెయిన్ అధ్యక్షులు సత్యనారాయణ దాఖలు చేసిన పిల్ విచారణకు హాజరయ్యారు. పిటిషనరు వినతిపత్రాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలన్న గత ఉత్తర్వులు అమలు చేయలేదని కమిషనరుపై దాఖలైన కోర్టు ధిక్కరణ కేసు విచారణకు హాజరయ్యారు. నిర్దిష్ట వ్యవధిలోనే కోర్టు ఉత్తర్వులను అమలు చేసినట్లు కమిషనరు తరపున న్యాయవాది చెప్పడంతో కోర్టు ధిక్కార పిటిషన్‌పై విచారణను ముగిసింది.

టిడిపి నేతలకు ముందస్తు బెయిల్

టిడిపి మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి, తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డితోపాటు మరో 9 మందికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్‌రెడ్డి ముందస్తు బెయిల్ మంజూరు చేశారు. కడప జిల్లా చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లెలోని రియల్ ఎస్టేట్ వెంచర్‌ను వాళ్లు ధ్వంసం చేశారని పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ లభించింది.

రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం

- పశ్చిమ పర్యటనలో చంద్రబాబు
- కాన్వాయ్‌లోకి దూసుకొచ్చిన వాహనాలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వైసిపి ప్రభుత్వానికి రైతులంటే లెక్కలేదని, రైతులను దగా చేస్తున్నారని టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. గురువారం సాయంత్రం పశ్చిమగోదావరి జిల్లాలో ఆయన పర్యటించారు. తణుకు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వైటి.రాజా నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం రోడ్డు మార్గాన మండల కేంద్రం ఇరగవరం చేరుకుని పంచాయతీ చెరువు సమీపంలో ఉన్న ఆలయం వద్ద రైతులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు కోటిలింగం, ద్వారపూడి సుబ్బరెడ్డి, పలువురు రైతులు మాట్లాడుతూ.. అకాల వర్షాల కారణంగా కోత ఖర్చులతో పాటు అన్ని భారీగా పెరిగిపోయాయన్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి జవాబుదారీతనం ఉండాలని, మిల్లర్లు పెత్తందారులు కాదన్నారు. 40 కిలోల బస్తాకు రెండు కిలోలు అదనంగా, 100 కిలోల బస్తాకు ఐదు కిలోలు అదనంగా తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. రబీ సీజన్‌లో పండిన పంటను ఆన్‌లైన్ పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని సిఎం తన సొంత ప్రయోజనాలు చూసుకుంటున్నారని విమర్శించారు. రైతులను ఎర్రిపప్ప, బుజ్జినాన్న అంటూ పౌరసరఫరాల శాఖ మంత్రి పిలుస్తున్నారని, తాను వస్తుంటే దారి పొడవునా వైసిపి ఫ్లెక్సీలు కడుతూ సైకో ఆనందం పొందుతున్నారన్నారు. రచ్చబండ కార్యక్రమం మధ్యలో ఒక వ్యక్తి లేచి మీరు అధికారంలో ఉన్నప్పుడు ఆయన, ఆయన అధికారంలో ఉన్నప్పుడు మీరు జనాల్లో తిరుగుతున్నారని, అసెంబ్లీలో సమస్యలు ప్రస్తావించలేదంటూ మాట్లాడారు. అసెంబ్లీలో బూతులు మాట్లాడుతున్నారని, న్యాయం జరగడం లేదు కాబట్టే క్షేత్రస్థాయిలో కూర్చుని మాట్లాడుతున్నామని చంద్రబాబు అన్నారు. ఉంగుటూరు సమీపంలో రెండు వాహనాలు చంద్రబాబు కాన్వాయ్‌లోకి చొరబడి తాడేపల్లిగూడెం తర్వాత పక్కకు వెళ్లిపోయినట్లు టిడిపి నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, జవహర్, పీతల సుజాత, ఆరిమిల్లి రాధాకృష్ణ, శేషరావు పలువురు పాల్గొన్నారు. శుక్రవారం ఇరగవరం నుంచి తేతలి వరకు పాదయాత్ర కొనసాగనుంది. అనంతరం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడనున్నారు.


రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రబాబు

కాంట్రాక్టు పనుల బిల్లుల చెల్లింపుల విధానం చెప్పండి : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

కాంట్రాక్టర్లు చేసే పనులకు బిల్లుల చెల్లింపునకు అమలు చేసే విధానం ఏమిటో తెలియజేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బిల్లుల చెల్లింపునకు అనుసరించే విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన ఆర్థిక, రోడ్లు-భవనాలశాఖ ముఖ్యకార్యదర్శులను ఆదేశించింది. ముందు పనులు చేసిన వారికి కాకుండా ఇష్టారీతిన బిల్లులు చెల్లిస్తున్నారంటూ బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ బి రాఘవరావు ఇతరులు వేసిన వ్యాజ్యాలను జస్టిస్ వి సుజాత గురువారం విచారణ జరిపారు. వరుస క్రమంలోనే బిల్లులు చెల్లిస్తున్నామని, పూర్తి వివరాలు నివేదించేందుకు సమయం కావాలని ప్రభుత్వం కోరింది. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు తమ ముందున్న మూడు కేసుల్లో బిల్లులను మూడు నెలల్లో చెల్లించాలని ఆదేశించింది.

తుది తీర్పుకు లోబడి ఉండాలిందే..

మున్సిపాల్టీల పర్యవేక్షణలోని పాఠశాలలను పాఠశాల విద్యాశాఖ పరిధిలోకి తెస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2022 జూన్ 24న జిఓ 84 మేరకు తీసుకునే నిర్ణయాలు తాము జారీ చేసే తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆ జిఓను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాన్ని జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు విచారణ జరిపారు. మున్సిపల్ పాఠశాల పర్యవేక్షణ బాధ్యత పాఠశాల విద్యాశాఖకు అప్పగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జిఓ 84ను రద్దు చేయాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లాకు చెందిన టీచర్ ఎన్ మురళీకృష్ణ ఇతరులు దాఖలు చేసిన వ్యాజ్యంపై విచారణను జూన్ 16కు వాయిదా వేశారు.

ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం

- టిడిపి నేత ఆలపాటి డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని టిడిపి నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి దువ్వూరి కృష్ణ ఆర్థిక పరిస్థితి బాగుందనడం అవాస్తవమని అన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2019 మార్చి నాటికి రాష్ట్ర అప్పు రూ.3,02,952 కోట్లు ఉంటే.. 2023 మార్చి నాటికి రూ.7,05,710 కోట్లు అయ్యిందన్నారు. బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులు, మూలధనం వ్యయం వివరాలను జగన్ ప్రభుత్వం ఎందుకు ప్రజల ముందు ఉంచడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు.


4 శాతం చేయని మేఘాకే మళ్లీ పనులా? : అనగాని

పోలవరం ప్రాజెక్టును నాలుగేళ్లలో 4 శాతం కూడా పూర్తిచేయని మేఘా కంపెనీకే తిరిగి డయాఫ్రం వాల్ పనులు కట్టబెట్టడం దేనికి సంకేతమని టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ప్రశ్నించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో మేఘా కంపెనీకి ప్రజాధనాన్ని ధారాదత్తం చేస్తున్నారని ఒక ప్రకటనలో విమర్శించారు. టెండర్ నిబంధనలు ఉల్లంఘించి రూ.1600 కోట్ల పనులు మేఘాకే దోచిపెడుతున్నారని ఆరోపించారు.

ఆదివాసీల సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి - పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలంటూ ఎపి గిరిజన సంఘం ఆధ్వర్యాన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్‌ను గిరిజనులు గురువారం ముట్టడించారు. తొలుత పాడేరు పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టి కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, ఆదివాసీ అధికార్ రాష్ట్ర మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనర్స మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కేంద్రంలోని మోడీ సర్కారుతో దోస్తీ కట్టి గిరిజన వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని మండిపడ్డారు. అటవీ భూములను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. ఏజెన్సీలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల కోసం గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతున్నారన్నారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ భూములను అప్పగించేందుకు వైసిపి ప్రభుత్వం అనుమతులు కల్పించి అసెంబ్లీలో తీర్మానం చేసిందని గుర్తు చేశారు. ఇది గిరిజన హక్కులు, చట్టాలకు భంగం కలిగించడమేనని తెలిపారు. గిరిజనులకు నూరు శాతం రిజర్వేషన్ కల్పించే జిఒ నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు, బోయ/వాల్మీకిలను ఎస్‌టి జాబితాలో చేర్చరాదని, హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు బోనంగి చిన్నయ్యపడాల్, జిల్లా అధ్యక్షులు పాలికి లక్కు, పలు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.


అల్లూరి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించిన గిరిజనులు

పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి- జరుగుమల్లి (ప్రకాశం జిల్లా)



పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించలేదన్న మనస్తాపంతో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కామేపల్లి గ్రామానికి చెందిన బుడంగుంట్ల సుజిత్ కుమార్ (15) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాశాడు. ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాల్లో రెండు సబెక్టుల్లో ఉత్తీర్ణత సాధించకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరివేసుకున్నాడు. తల్లిదండ్రులు గమనించి కొండపి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే సుజిత్ మృతినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

లక్ష్మీ చేతనకు టిడిపి సన్మానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టెన్త్ ఫలితాల్లో 596 మార్కులు సాధించిన విద్యార్థి లక్ష్మీచేతనను టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు సన్మానించారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో గురువారం ఆమెను అభినందించారు. పేద కుటుంబంలో పుట్టినప్పటికీ చదువులపై లక్ష్మీ చేతనకు మక్కువ ఏ స్థాయిలో ఉందో మార్కులు చూస్తేనే అర్థమవుతోందని అచ్చెన్నాయుడు అన్నారు. లక్ష్మీచేతన ఉన్నత చదువులకు ఎప్పుడు ఏ సాయం కావాలన్నా టిడిపి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

ఆర్‌టిసి ఉద్యోగులపై వేధింపులు ఆపాలి : ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసిలో కేడర్ స్ట్రెంగ్త్ పేరుతో ఉద్యోగులపై వేధింపులను ఆపాలని ఎపిపిటిడి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా వినతిపత్రం అందజేశారు. ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసిన తరువాత ఉద్యోగులకు సమస్యలు పెరిగిపోయాయని వివరించారు. పాలసీలపై అధికారుల ఏకపక్ష నిర్ణయాలతో ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రతి డిపో పరిధిలో షెడ్యూల్స్ ఆధారంగా కేడర్ స్ట్రెంగ్త్‌ను తయారుచేయాల్సి వుండగా, అలాంటి ప్రక్రియ జరగలేదని వివరించారు. ఆర్‌టిసిలో కేడర్ స్ట్రెంగ్త్ అమలుపై తీసుకుంటున్న నిర్ణయాలపై ఆర్‌టిసిలోని ఉద్యోగ సంఘాలతో చర్చించాలని కోరారు. తక్షణమే చొరవ తీసుకుని ఆర్‌టిసి ఉద్యోగులపై నెలకొన్న ఒత్తిడిని తగ్గించేందుకు కేడర్ స్ట్రెంగ్త్ నిబంధనలను మార్చాలని కోరారు.

ఎన్‌ఎఫ్‌పిఇ గుర్తింపు రద్దు అప్రజాస్వామికం

- ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు



నిరసన ప్రదర్శనలో మాట్లాడుతున్న పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు

పోస్టల్ రంగంలో అతి పెద్ద యూనియన్‌గా ఉన్న నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ (ఎన్‌ఎఫ్‌పిఇ) గుర్తింపును పునరుద్ధరించాలని కోరుతూ ఉద్యోగ, కార్మిక, ఉపాధ్యాయ, ప్రజాసంఘాలు, పెన్షనర్స్ సంఘాల ఆధ్వర్యంలో గురువారం గుంటూరులో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక శంకర్ విలాస్ సెంటర్ నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. సహేతుకమైన కారణాలు చూపకుండా కేవలం రైతుల ఉద్యమానికి, సోదర సంఘాల ఉద్యమాలకు ఆర్థికంగా సహాయపడ్డారనే నెపంతో పోస్టల్ యూనియన్ గుర్తింపును నిరాకరించటం ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయటమేనని అన్నారు. వెంటనే యూనియన్ గుర్తింపును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ..కార్మిక సంఘాల మనుగడను కేంద్ర ప్రభుత్వం దెబ్బతిస్తోందని, త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను ఏకపక్షంగా రద్దు చేసి, నూతన లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాల ద్వారా ఎదుర్కొంటామని తెలిపారు. ఈ ప్రదర్శనలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు, పెన్షనర్స్ తరపున యం.రామకృష్ణ, వివికె సురేష్, సిహెచ్ కుమార్, యం. కళాధర్, బి.ముత్యాలరావు, ఎల్. అరుణ, మేడా హనుమంతరావు, యం.ఎ.చిష్తి, యన్.నాగేశ్వరరావు, యం. శ్రీనివాసరావు, కె. భానుప్రసాద్, టివిజి రవిశంకర్, సిహెచ్ విద్యాసాగర్, బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

నేడు సిఎం క్యాంపు కార్యాలయం ముట్టడి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అకాల వర్షాలకు 6 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. చేతికొచ్చిన పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయి ఆందోళనతో వున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. తడిచిన ధాన్యం మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ సిఎం కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున రైతాంగం పాల్గొనాలని కోరారు.

ఎన్‌ఆర్‌ఐ కళాశాల ఆస్తులు ఇడికి అటాచ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు జిల్లా మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ మెడికల్ కళాశాల ఆస్తులను ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ (ఇడి) అటాచ్ చేసింది. 2019 నుంచి 2022 మధ్య కాలంలో జరిగిన అక్రమ లావాదేవీల వ్యవహారంపై ఇడి ఇటీవల దృష్టి సారించింది. మేనేజ్‌మెంట్ కోటాలో ఎంబిబిఎస్ సీట్లకు అధిక మొత్తంలో వసూలు చేసినట్టు గుర్తించారు. ఎన్‌ఆర్‌ఐ కళాశాలకు చెందిన రూ.307 కోట్ల ఆస్తులను ఇడి అటాచ్ చేసింది. కళాశాల డైరక్టర్లుగా ఉన్న నిమ్మగడ్డ ఉపేంద్ర, మణి అక్కినేనికి చెందిన ఆస్తులను కూడా అటాచ్ చేస్తూ ఇడి గురువారం ఆదేశాలు జారీ చేసింది.

రానా స్టూడియో భూములపై పిల్ డిస్మిస్

ప్రజాశక్తి-అమరావతి

విశాఖపట్నం, మధురవాడలో రామానాయుడు స్టూడియోకు ప్రభుత్వం కేటాయించిన భూమిని నివాస స్థలాల లేఅవుట్ వేస్తున్నారంటూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టేసింది. నివాస స్థలాల లేఅవుట్ వేసేందుకు విశాఖ మున్సిపల్ కమిషనరు ఉత్తర్వులను రద్దు చేయాలంటూ విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ పిల్ దాఖలు చేశారు. దీనిని గురువారం చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ ఎన్ జయసూర్యతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. భూమి సినిమా స్టూడియో కోసం ప్రభుత్వం ఇచ్చిందని, ఇది పూర్తిగా ప్రైవేట్ భూమి వ్యవహారమని, దీనిపై ఎమ్మెల్యే పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఇందులో ప్రజా ప్రయోజనాలు ఎక్కడున్నాయో చెప్పాలంది. అందుకే పిల్‌ను కొట్టేస్తున్నట్లు ప్రకటించింది. మధురవాడలోని వివిధ సర్వే నెంబర్లల్లోని 33.44 ఎకరాలను రామానాయుడు స్టూడియో కోసం 2003 సెప్టెంబరు 13న అప్పటి ఉమ్మడి ఎపి ప్రభుత్వం జిఓ ఇచ్చింది. అందులోని 15.8 ఎకరాలను (సర్వే 387/పిలోని భూమి) రెసిడెన్షియల్ లేఅవుట్‌గా మార్చాలని సురేష్ ప్రొడక్షన్స్ ఎమ్‌డి అందజేసిన ప్లాన్‌ను జివిఎంసి 2022 మార్చి 2న ఆమోదించింది. దీనిని రద్దు చేయాలని ఎమ్మెల్యే వెలగపూడి పిల్‌పై జోక్యం చేసుకునేందుకు డివిజన్ బెంచ్ నిరాకరించింది.

బిసిలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం

- బిసిలతో ముఖాముఖిలో నారా లోకేష్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి


బిసిల సమావేశంలో మాట్లాడుతున్న నారాలోకేష్ , వేదికపై కొల్లు రవీంద్ర

బిసిలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో సాగింది. నందికొట్కూరు శివారు విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్ర తరిగోపుల, తంగడంచ మీదుగా బన్నూరు వరకు సాగింది. పలు గ్రామాల ప్రజలు, సంఘాల ప్రతినిధులు లోకేష్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. తరిగోపులలో బిసిలతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే ఆదరణ పథకాన్ని తిరిగి తెస్తామని, గొర్రెల కొనుగోలుకు రాయితీ రుణాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఉప కులాల వారీగా నిధులను ఖర్చు చేస్తామని తెలిపారు. చేపల చెరువులను తిరిగి మత్స్యకారులకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం బిసి కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిందని, టిడిపి అధికారంలోకి రాగానే దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. పాదయాత్రలో మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, భూమా అఖిలప్రియ, టిడిపి జిల్లా ఇన్‌ఛార్జ్ గౌరు వెంకటరెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు పార్వతమ్మ, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాండ్ర శివానంద రెడ్డి పాల్గొన్నారు.

టౌన్‌షిప్ ప్లాట్లు పేదలకు పంచండి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు
- అమరావతి టౌన్‌షిప్ ప్లాట్లు పరిశీలన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ (గుంటూరు జిల్లా)


నవులూరులో టౌన్‌షిప్ ప్లాట్లు పరిశీలిస్తున్న సిహెచ్ బాబూరావు తదితరులు

అమరావతి రాజధాని ప్రాంతమైన నవులూరు గ్రామంలో టౌన్‌షిప్ ప్లాట్లను అవసరమైన మార్పులు చేసి పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవులూరులో లేఔట్, టౌన్‌షిప్ ప్లాట్లను రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి, ఎం భాగ్యరాజుతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.. 2000 సంవత్సరంలో ప్రభుత్వం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పేరుతో లేఅవుట్ వేసిందని, క్రికెట్ అసోసియేషన్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో స్టేడియం నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అప్పటి ప్రభుత్వం రైతుల నుండి 390 ఎకరాల భూమిని సేకరించి ప్లాట్లు వేసిందన్నారు. ఈ ప్లాట్లను గజం రూ.17,500ల చొప్పున సిఆర్‌డిఎ అమ్మకానికి పెట్టిందన్నారు. జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ పేరుతో ప్లాట్ల అమ్మకం ద్వారా ఖజానా నింపుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఆర్3 జోన్‌లో వేలాది ఇళ్ళ స్థలాలు ఉన్నా రాజధాని గ్రామాల్లోని పేదలకు గజం స్థలం కేటాయించలేదన్నారు. నిర్మాణాలు పూర్తయిన 5024 టిడ్కో ఇళ్లు వృథాగా పడి ఉన్నాయన్నారు. ఇప్పుడు వేలాది మందికి రాజధానిలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారమే తప్ప మరొకటి కాదన్నారు. రాజధానిలో టిడ్కో ఇళ్లను, ఇళ్ల స్థలాలను పేదలకు కేటాయించాలని, గృహ నిర్మాణాలకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18న జరిగే ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో టౌన్‌షిప్‌లోని ప్లాట్లను పేదలకు కేటాయిస్తూ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరారు.



జిసిసి ఉత్పత్తులను ఆవిష్కరిస్తున్న గిరిజన శాఖ మంత్రి రాజన్నదొర, గిరిజన ప్రజాప్రతినిధులు

జిసిసి ఉత్పత్తులకు దేశ వ్యాప్తంగా గుర్తింపు

- గిరిజన శాఖ మంత్రి రాజన్న దొర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

జిసిసి (గిరిజన సహకారం సంస్థ) ఉత్పత్తులకు దేశంలోనే మంచి పేరు ఉందని, ఆన్‌లైన్ అమ్మకాలు వచ్చాక జిసిసి బ్రాండ్‌గా మారిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. విశాఖలోని ఓ హోటల్‌లో జిసిసిపై సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిసిసి నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ, జిసిసి ఉద్యోగులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిసిసి నేపథ్యం, గొప్పతనాన్ని వివరించారు. జిసిసి నూతన ఆవిష్కరణలతో ఇప్పటికే గుర్తింపు పొందిందని, ముఖ్యంగా అరకు కాఫీకి దేశంలోనే మంచి పేరు ఉందని తెలిపారు. ఇప్పుడు కొత్తగా రూపొందించిన ఉత్పత్తులతో మరింత గుర్తింపు వస్తుందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2500 మంది గిరిజనులకు వివిధ శాఖల్లో ఉద్యోగాలు లభించాయని తెలిపారు. వారిలో ఒక్క జిసిసిలోనే 430 మంది పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 600 వరకు గిరిజనులకు ఇవ్వాల్సిన ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, వాటిని దశలవారీగా భర్తీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో 2.70 లక్షల ఎకరాల అటవీ భూములకు హక్కుల పత్రాలు ఇచ్చామన్నారు. 200 మంది గిరిజనులకు కారుణ్య నియామక ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. జిసిసి చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతి రాణి మాట్లాడుతూ జిఒ 51 ప్రకారం జిసిసి ఉద్యోగులకు హెల్త్ కార్డులు అందించామని తెలిపారు. జిసిసి పరిధిలో కాఫీ ప్రాసెస్ యూనిట్‌ను, కోల్డ్ స్టోరేజీని ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో అరకు ఎంపి గొట్టేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి, పలాస ఎమ్మెల్యే కళావతి, విశాఖ జెడ్‌పి చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎపి ట్రైకార్ చైర్మన్ ఎస్.బుల్లిబాబు, జిసిసి ఎండి జి.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

రూ.8660 కోట్లు పంచాయతీలకు మళ్లించాలి

- ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి -శ్రీకాకుళం ప్రతినిధి

తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల కోసం కేంద్రం ఇచ్చిన రూ.8,660 కోట్ల నిధులను వెంటనే పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలని ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఆర్థిక సంఘం ఇచ్చిన రూ.2020 కోట్లు ఏమయ్యాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పంచాయతీలపై పెత్తనం చేసేందుకు ఏర్పాటు చేసిన గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల వ్యవస్థను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా రామచంద్రాపురం మండల కేంద్ర పంచాయతీ సర్పంచ్ ధనలక్ష్మి ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అప్పులు చేసి చేపట్టిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడంతోనే ఆమె ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. తక్షణమే ఆ కుటుంబానికి రూ.కోటి పరిహారంగా చెల్లించి, రూ.20 లక్షల పెండింగ్ బిల్లులనూ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే, తామే జోలిపట్టి ఆ కుటుంబానికి సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మి ముత్యాలరావు మాట్లాడుతూ.. అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్న సర్పంచులకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులు ఆనెపు రామకృష్ణ, నాయకులు గొండు శంకర్ పాల్గొన్నారు.

డిజిటల్ వేదికలతో అధిక ఆర్థిక మోసాలు

- పిడబ్ల్యుసి ఇండియా వెల్లడి



న్యూఢిల్లీ : డిజిటల్ వేదికలు, యాప్స్‌తో ఆర్థిక మోసాలు ఎక్కువ అవుతున్నాయని ఓ రిపోర్ట్‌లో వెల్లడయ్యింది. భారతదేశంలో జరిగిన అన్ని మోసాల సంఘటనలలో సగానికి పైగా సామాజిక మాధ్యమాలు, రిమోట్ వర్క్, ఇ-కామర్స్, డెలివరీ అప్లికేషన్స్, కాంటక్ట్‌లెస్ చెల్లింపులు, ఫిన్‌టెక్ వేదికలు తదితర వాటితోనే అధికంగా చోటు చేసుకున్నాయని పిడబ్ల్యుసి ఇండియా వెల్లడించింది. పిడబ్ల్యుసి గ్లోబల్ ఎకనామిక్ క్రైమ్ అండ్ ఫ్రాడ్ సర్వే 2022 రిపోర్ట్ ప్రకారం.. డిజిటల్ వేదికల వల్లే 26 శాతం పైగా భారతీయ సంస్థలు 1 మిలియన్ డాలర్లు (రూ.8.2 కోట్లు) మోసపోయాయి. 44 శాతం మంది నేరస్తులు ఆర్థిక లాభం కోసమే మోసానికి పాల్పడ్డారని పిడబ్ల్యుసి నివేదిక తెలిపింది. టెక్నాలజీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్యాంకింగ్, క్యాపిటల్ మార్కెట్లు, కన్స్యూమర్ ప్రొడక్ట్స్, రిటైల్, విద్యా, వైద్యం తదితర విభిన్న రంగాలకు చెందిన 111 సంస్థలను సర్వే చేసినట్లు పిడబ్ల్యుసి తెలిపింది.

గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ వినియోగదారులు, సంస్థలు వేగంగా కొత్త వేదికలను స్వీకరిస్తున్నాయని పిడబ్ల్యుసి ఇండియా ఫోరెన్సిక్స్ సర్వీసెస్ భాగస్వామి పునీత్ గార్కేల్ అన్నారు. "సగటున, ఒక భారతీయ కంపెనీ నేడు దాని సాధారణ వ్యాపార కార్యకలాపాలలో భాగంగా ఐదు వేర్వేరు ప్లాట్‌ఫారమ్‌లతో పనిచేస్తుంది. ఇ-కామర్స్, కాంటాక్ట్‌లెస్ చెల్లింపులు, హోమ్ డెలివరీ మోడల్‌లు, రిమోట్ వర్కింగ్ ఆవిర్భావం, పలు ఆవిష్కరణలు మోసగాళ్ల ప్రవేశానికి మార్గాలను సులభతరం చేశాయి." అని పునీత్ పేర్కొన్నారు. వీటి పట్ల అభివృద్ధి చెందుతున్న సంస్థలు అవగాహన కలిగి ఉండాలన్నారు. తమను తాము రక్షించుకోవడానికి మోసం నివారణ, గుర్తింపు వ్యూహాలలో తగినంతగా పెట్టుబడి పెట్టాలని సూచించారు. భారతదేశంలోని 10 ప్లాట్‌ఫారమ్ మోసాలలో నాలుగు అంతర్గత నేరస్థులచే జరిగినవేనని ఈ రిపోర్ట్ పేర్కొంది. బలమైన అంతర్గత నియంత్రణలు ఉంటే అన్ని ప్లాట్‌ఫారమ్ మోసాలలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ తగ్గించవచ్చని సూచించింది.

సోయ, సన్‌ఫ్లవర్ నూనెలపై దిగుమతి సుంకం రద్దు

న్యూఢిల్లీ: ముడి సోయాబీన్ చమురు, పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) సీడ్ ఆయిల్ దిగుమతులపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం, వ్యవసాయ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి సెస్‌ను రద్దు చేస్తున్నట్లు గురువారం కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటన చేసింది. ఈ దిగుమతి సుంకం మినహాయింపు జూన్ 30 వరకు అమలులో ఉంటుందని తెలిపింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి టారిఫ్ రేట్ కోటా లైసెన్స్ ఉన్న దిగుమతిదారులకు మాత్రమే ఇది వర్తిస్తుందని వెల్లడించింది. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో ముడి సన్‌ఫ్లవర్ సీడ్ ఆయిల్, ముడి సోయాబీన్ ఆయిల్‌కు సంవత్సరానికి 2 మిలియన్ టన్నుల వరకు సుంకం రహిత దిగుమతి వర్తిస్తుందని తెలిపింది. కేంద్రం విధించిన పరిమితి దాటితే అధిక సుంకం వసూలు చేస్తారు.

ఉజ్జీవన్ ఎస్‌ఎఫ్‌బి లాభాల్లో 144% వృద్ధి

ముంబయి : గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 144.4 శాతం వృద్ధితో రూ.309.50 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం 2021-22 ఇదే సమయంలో రూ.126.52 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2022-23లో మొత్తంగా రూ.1,099.92 కోట్ల నికర లాభాలు ఆర్జించింది. ప్రతీ రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.0.5 డివిడెండ్‌ను ప్రకటించింది. 2021-22లో ఈ సంస్థ రూ.414.58 కోట్ల నష్టాలు చవి చూసింది. 2023 మార్చి నాటికి స్థూల రుణ పుస్తకం 33 శాతం పెరిగి రూ.24,085 కోట్లకు చేరింది.

మాక్సివిజన్, గ్రేట్‌హెచ్‌ఆర్ ఒప్పందం

హైదరాబాద్ : గ్రేట్‌హెచ్‌ఆర్‌తో మాక్సివిజన్ ఐ హాస్పిటల్ ఒప్పందం కుదుర్చుకుంది. మాక్సివిజన్‌లో పేరోల్ ప్రక్రియలను డిజిటలైజ్ చేయడానికి, సరళీకృతం చేయడానికి ఈ ఒప్పందం దోహదం చేయనుందని ఇరు సంస్థలు పేర్కొన్నాయి. మాక్సివిజన్ ఐ హాస్పిటల్‌ను మా ప్లాట్‌ఫామ్‌లోకి సంతోషంగా ఆహ్వానిస్తున్నామని గ్రేట్‌హెచ్‌ఆర్ సిఇఒ, వ్యవస్థాపకులు గిరీష్ రౌజీ పేర్కొన్నారు. ఈ ఒప్పందం ఆ సంస్థ ఉత్పాదకతను మెరుగుపరచడానికి, సామర్థ్యాన్ని పెంచడానికి, మొత్తం ఉద్యోగుల సంతప్తిని పెంపొందించగలదన్నారు.

మలబార్ 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' నూతన ప్రచారం



హైదరాబాద్ : ప్రముఖ అభరణాల రిటైల్ చెయిన్ మలబార్ గోల్డ్ అండ్ డైమాండ్స్ కొత్తగా 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 2023' పేరుతో నూతన ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపింది. పెళ్లి పాట థీమ్‌తో బాలీవుడ్ నటులు అలియా భట్, అనిల్ కపూర్‌తో నూతన క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. గురువారం హైదరాబాద్‌లోని సోమాజిగూడలోని ఆ సంస్థ స్టోర్‌లో దీనికి సంబంధించిన ప్రచారచిత్రాన్ని విడుదల చేశారు. వధువరులకు సంబంధించిన విస్తృత శ్రేణీ అభరణాలను అందుబాటులో ఉంచినట్లు ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

మాన్‌కైండ్‌పై ఐటి దాడులు

న్యూఢిల్లీ : మాన్‌కైండ్ ఫార్మా కార్యాలయాల్లో ఆదాయపు పన్ను శాఖ (ఐటి) అధికారులు గురువారం దాడులు చేశారు. న్యూఢిల్లీలోని సంస్థ కార్యాలయాల్లో తనిఖీలు జరిగాయని రాయిటర్స్ రిపోర్ట్ చేసింది. ఈ కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ అయిన రెండు రోజులకే ఈ పరిణామం చోటు చేసుకోవడం విశేషం. ఐటి సోదాలతో ఓ దశలో 5 శాతం విలువ కోల్పోయిన కంపెనీ షేర్ తుదకు 0.16 శాతం నష్టంతో రూ.1,379.65 వద్ద ముగిసింది.

వేతనాల పెంపునకు మైక్రోసాఫ్ట్ నిరాకరణ

వాషింగ్టన్ : ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది ఉద్యోగుల వేతనాలను పెంచకూడదని నిర్ణయించినట్లు రిపోర్టులు వస్తున్నాయి. ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో ఇప్పటికే వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికిన మైక్రోసాఫ్ట్.. మిగిలిన ఉద్యోగుల వేతనాలు కూడా పెంచకూడదని, బోనస్‌లు, స్టాక్ అవార్డులను కూడా తగ్గించుకోవాలని భావిస్తుంది. ఈ విషయమై మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదేళ్ల తమ ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చారని తెలుస్తోంది. గడిచిన జనవరిలో ఈ కంపెనీ 10వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది.

ఏటా 45 కొత్త రెస్టారెంట్లు

న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 18 కొత్త రెస్టారెంట్లు తెరిచామని వెస్ట్‌లైఫ్ ఫుడ్ వరల్డ్ లిమిటెడ్ వెల్లడించింది. ఈ సంస్థ మెక్‌డొనాల్డ్స్ రెస్టారెంట్‌లను నిర్వహిస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 40-45 రెస్టారెంట్లను తెరువాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. 2027 నాటికి 580-630 కొత్త అవుట్‌లెట్‌లను ప్రారంభించాలని నిర్దేశించుకున్నట్లు పేర్కొంది. 2023 మార్చి ముగింపు నాటికి 56 నగరాల్లో 357 రెస్టారెంట్లను కలిగి ఉంది.

సంపాదకీయం

నియంతృత్వంతో ప్రజాస్వామ్యానికి చేటు

ప్రజాస్వామ్యంలో ప్రజలను భాగస్వామ్యం చేయకుండా ప్రయివేటు శక్తులు, లేదా సైన్యం ఏ రూపంలో జోక్యం చేసుకున్నా అది అరాచకానికి, అశాంతికి, అస్థిరత్వానికి దారితీస్తుంది. పాకిస్తాన్‌లో ప్రస్తుతం జరుగుతున్నది ఇదే. తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) అధినేత, పాక్ మాజీ ప్రధానమంత్రి, ఇమ్రాన్ ఖాన్‌ను అత్యంత భయానక వాతావరణంలో నేషనల్ అకౌంటబిలిటి బ్యూరో (ఎన్‌ఎబి) అరెస్టు చేయడం, అనంతరం దేశవ్యాప్తంగా హింస చెలరేగడం ఆందోళనకరం. ఇమ్రాన్‌ను అరెస్టు చేయరాదంటూ గతంలోనే న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినా ఎన్‌ఎబి బలగాలు వాటిని ఖాతరు చేయలేదు. సంఘ విద్రోహులను వేటాడినట్లు ప్రత్యేక సైనిక ఆపరేషన్ చేపట్టి..అందునా కోర్టు ప్రాంగణంలో ఇమ్రాన్‌ను అదుపులోకి తీసుకున్నాయి. ఆయన అరెస్టయిన వెనువెంటనే దేశవ్యాప్తంగా ఇమ్రాన్ మద్దతుదారులు భారీ స్థాయిలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. కోర్టు ఉత్తర్వులు ధిక్కరించి మరీ సైనిక బలగాలు ఇమ్రాన్‌ను అదుపులోకి తీసుకుంటుంటే మిన్నకుండిపోయిన ప్రభుత్వం.. అరెస్టు అనంతరం చేపట్టిన నిరసనలను అణిచేసేందుకు సైన్యాన్ని రంగంలోకి దించి ఇమ్రాన్ మద్దతుదారుల ఆగ్రహానికి ఆజ్యం పోసింది. నిరసనలు, హింసాత్మక ఘటనలతో పాకిస్తాన్ అట్టుడికింది. 50 మంది వరకు చనిపోయినట్లు కథనాలు వెలువడ్డాయి. ప్రజాస్వామ్య పాలనలో ఇలాంటి ఘటనలు అవాంఛనీయం. ఇమ్రాన్ అరెస్టు చట్ట ఉల్లంఘనేనంటూ, ఆయనను తక్షణమే విడుదల చేయాలని పాకిస్థాన్ సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి ఉమర్ అట బందియాల్ సముచిత ఆదేశాలు జారీ చేయడం కాస్త ఊరట కలిగించే అంశం.

ఇమ్రాన్‌ను అరెస్టు చేసిన కేసు ఇప్పటిది కాదు. పాకిస్తాన్‌కు చెందిన ఒక రియలెస్టేట్ సంస్థ, ఇతరులు జరిపిన మనీలాండరింగ్ అవినీతి కేసుల్లో బ్రిటన్ పోలీసులు పాక్ కరెన్సీలో 50 బిలియన్లకు సరిపడా అక్రమాలను నిర్ధారించి, ఆ సొమ్మును ఇస్లామాబాద్‌కు పంపారు. ఆ మొత్తాన్ని అక్రమాలకు పాల్పడిన వారి చేతుల్లో బాధితులుగా మారిన వారికి చెల్లించేందుకు ప్రధానిగా ఉన్నపుడు ఇమ్రాన్ ఖాన్, అతని భార్య విలువైన నగలు, కొంత భూమి, నగదుతో సహా ఐదు బిలియన్ల మేరకు లంచంగా తీసుకున్నారంటూ అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులోనే ఎన్‌ఎబి ఆయనను అరెస్టు చేసింది. తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని ఖాన్ చెబుతుండగా..ఆయన అక్రమాలను అధికారిక పత్రాలే తేటతెల్లం చేస్తున్నాయన్నది ప్రభుత్వ పెద్దల వాదన.

పాక్ సహా అనేక దేశాల్లో అధికారంలో ఉన్న పెద్దలు అవినీతికి పాల్పడటం అసాధారణమేమీ కాదు. అయితే రాజకీయ ప్రత్యర్థులను టార్గెట్‌గా పెట్టుకుని అక్రమ కేసుల్లో ఇరికించడం ద్వారా వేధింపులకు పాల్పడటం పాలకులకు పరిపాటిగా మారింది. లాటిన్ అమెరికాలో అనేక దేశాల పరిణామాలు దీన్ని వెల్లడించాయి. ప్రస్తుత బ్రెజిల్ అధ్యక్షులు లూలా డసిల్వాను గత ఎన్నికల్లో పోటీలో లేకుండా చేసేందుకు నాటి బోల్సనోరా ద్వారా అమెరికా ఎలా కుట్ర పన్నిందో చూశాం. ఇమ్రాన్ ఖాన్‌కు లూలాకు ఎలాంటి పోలికలేదు. కానీ తప్పు ఎవరు చేసినా శిక్ష పడాల్సిందే. అయితే అది చట్టబద్ధంగా, ప్రజాస్వామ్యయుతంగా జరగాలే తప్ప సహజ న్యాయసూత్రాలను ధిక్కరించి కాదు. ఇమ్రాన్ విషయంలోనూ అమెరికా మార్కు కుట్ర కోణం కనిపిస్తోంది.

ఉక్రెయిన్ సంక్షోభంలో ఇమ్రాన్ ఖాన్ ప్రధానిగా మాస్కో వెళ్లి పుతిన్‌తో భేటీ కావటం పాకిస్తాన్‌లో అమెరికా అనుకూల శక్తులకు మింగుడు పడలేదు. పాక్ సైనిక దళాల మాజీ అధిపతి జనరల్ జావేద్ బజ్వా రష్యా వైఖరిని ఖండించాలని కోరగా ప్రధానిగా ఉండగా తాను తిరస్కరించానని, తరువాత అమెరికాను సంతుష్టీకరించేందుకు బజ్వా స్వయంగా ఖండించినట్లు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇమ్రాన్ ఖాన్ ఒక సభలో వెల్లడించారు. అందువలన ఇప్పుడు జరుగుతున్న పరిణామాల్లో తెరవెనుక అమెరికా అనుకూల శక్తుల హస్తం లేదని చెప్పలేము. ఏదేమైనా అణిచివేత, నియంతృత్వ పోకడలు ఏ రూపంలో సాగినా అవి ప్రజాస్వామ్యానికి చేటు కలిగించేవే. పాక్‌లో ప్రజాస్వామ్యం తుమ్మితే ఊడిపోయే ముక్కులా వున్న ఈ పరిస్థితుల్లో సైనిక జోక్యానికి ఎంతమాత్రం అవకాశమివ్వరాదు. ప్రత్యర్థులను ఎలాగైనా దెబ్బతీయాలనే సంకుచిత రాజకీయాల కోసం ప్రజాస్వామ్యాన్ని పణంగా పెట్టకుండా రాజకీయపక్షాలు వివేచనతో వ్యవహరించాలి.

మహనీయుల మాట



విద్య అసలు లక్ష్యం ...
సమాధానాలను అందించడం
మాత్రమే కాదు.
మరిన్ని ప్రశ్నలను
సంధించడం కూడా.

- హెలెన్ కెల్లర్
అమెరికన్ రచయిత్రి,
ఉపాధ్యాయురాలు.

సైన్సును తొక్కిపెడితే చరిత్ర హీనులౌతారు!

కామన్ సెన్స్



డా॥ దేవరాజు మహారాజు

సామాన్యంగా తెలివైన వాళ్ళు తెలివిగల పనులు చేస్తారు. తెలివిలేని వారు తెలివి తక్కువ పనులు చేస్తారు. కానీ, ఇక్కడ జరిగేదేమంటే...మత పిచ్చి నెత్తికెక్కితే, తెలివైన వారు కూడా తెలివి తక్కువ పనులు చేస్తారు. ఆ పనులు అత్యంత హీనంగా కూడా ఉంటాయి. ఈ విషయం మనం సమకాలీనంలో చూస్తున్నాం. అందుకే మన సమాజంలో గౌరవనీయులైన మూర్ఖుల సంఖ్య పెరుగుతోంది. విద్యార్థుల పాఠ్యాంశాల్లో జాతిపిత గాంధీజీ స్థాయి తగ్గించడం, మొఘల్ చరిత్ర తీసెయ్యడం, అలాగే జీవశాస్త్రానికి సంబంధించి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం తీసెయ్యడం వల్ల ఈ దేశ పాలకుల అజ్ఞానం, కుత్సిత బుద్ధీ అవగతమవుతోంది. జీవపరిణామ సిద్ధాంతం తొలగించి – ఈ దేశంలో ఒక 'ప్రమాదకర పరిణామం' తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఆశిస్తున్నారు. విజ్ఞానం సముపార్జించాలంటే ఎంతో శ్రమించాలి. పరిశ్రమించాలి. కాని, విద్యార్థులకు శ్రమ లేకుండా చేస్తున్నారు. రాబోయే తరాలన్నీ తమలాగే అజ్ఞానవంతులు కావాలని నిర్ణయాలు తీసుకుంటున్నారు. పైగా వీరు 'రేషనలైజేషన్' అనే పదం ఉపయోగిస్తున్నారు. అసలు ఆ పదం ఉపయోగించే అర్హత తమకు ఉందా లేదా అని కూడా వారు ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. దీనికి ప్రతిస్పందనగా ఎన్‌సిఇఆర్‌టి తొలగించిన పాఠాలను తిరిగి చేరుస్తామని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేంద్రానికి లేఖ రాశారు. ఆయన మంత్రివర్గ సభ్యుడు శివన్ కుట్టి, తామే తమకు కావాల్సిన పాఠ్యగ్రంథాలు ముద్రించుకుంటామన్నారు. దేశవ్యాప్తంగా శాస్త్రవేత్తలు, సైన్సు ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మేధావులు కేంద్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా విమర్శిస్తూ సంతకాలు చేసి కేంద్రానికి పంపారు. విడతలు విడతలుగా ఇంకా పంపుతూనే ఉన్నారు.

జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించి, దాని స్థానంలో సృష్టివాదాన్ని జొప్పించాలని అధికార పార్టీ ప్రయత్నిస్తోంది. అందుకే గుజరాత్‌లో, కర్ణాటకలో 8 నుండి 10 తరగతులకు భగవద్గీతను పాఠ్యాంశంగా పెట్టింది. అంతే కాదు, దాన్ని జాతీయ గ్రంథం చేయాలని యోచిస్తోంది. గాయత్రీ మంత్రాన్ని పార్లమెంట్‌లో ప్రార్థనా గీతంగా పెట్టాలని పథకం వేస్తోంది. కర్ణాటకలోనైతే ఒక మతవాది సావర్కర్ ఉపన్యాసాల్ని పాఠ్యాంశాలుగా చేర్చింది. చరిత్ర పాఠ్యగ్రంథాల్లో అనేక మార్పులు, చేర్పులు చేసింది. కొన్ని విశ్వవిద్యాలయాల్లో వాస్తు, జ్యోతిష్యం పాఠ్యాంశాలుగా ఉన్నాయి. దానికి తోడు ఇప్పుడు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో భూతవైద్యం కోర్సు ప్రవేశపెట్టింది. సమాజాన్ని వెనక్కి నడిపించడానికి ఇంతకంటే మంచి మార్గం లేదని మన పాలకులకు తెలుసు. ఇకపోతే, ఆవు మూత్రంలో ఎంత బంగారం ఉందో పరిశోధించమని విశ్వవిద్యాలయాలకు ఆదేశాలు పంపడం–హాస్యాస్పదమని, మూర్ఖత్వమని మనం అంటున్నాం గానీ, ఎంతో దార్శనికతతో విప్లవాత్మకమైన, ప్రగతిశీలమైన నిర్ణయాలు తీసుకుంటున్నామని పాపం పాలకులు భ్రమలో బతుకుతున్నారు. వీటన్నింటి మీదా మేధావుల నిరసన వెల్లువెత్తుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ప్రస్తుతం, విన్నపాలు, పిటిషన్లు వెళుతున్నాయి.



ప్రశ్నను తొక్కిపెడితే అది ఎప్పుడూ ఏ కాలంలోనూ భూస్థాపితం కాలేదు. విత్తనాన్ని తొక్కి పెడితే ఎప్పుడైనా ఎక్కడైనా భూస్థాపితమైందా? మొక్కగా ఎదిగి, వృక్షంగా విస్తారమైపోలేదూ? ఆ నిర్ణయం తీసుకున్న వారి అజ్ఞానం బయటపడుతుందే తప్ప, ఈ ఇరవై ఒకటవ శతాబ్దంలో విజ్ఞానాన్ని తొక్కిపెడతానంటే మాత్రం వీలు కాదు- విజయం ఎప్పుడూ సైన్సుదే!

ఇవన్నీ ఇలా ఉంటే...మరో భయంకరమైన వార్త దేశ ప్రజల నెత్తి మీద పిడుగులా పడింది. కేంద్ర ప్రభుత్వం ఒక అహేతుకమైన నిర్ణయం తీసుకుంది. "విజ్ఞాన్ ప్రసార్"ను మూసివేస్తున్నామని అకస్మాత్తుగా ప్రకటించి, దేశ ప్రజల అవకాశాన్ని లాగేసుకుంది. అంతే కాదు, ఆ చర్య ఈ దేశ ప్రజల గౌరవాన్ని అవనతం చేసింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ–భారత ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నడుస్తున్న 'విజ్ఞాన్ ప్రసార్' గురించి 24 ఏప్రిల్ 2023న "ద స్టేట్స్‌మన్" పత్రిక సంపాదకీయం రాసింది. 'విజ్ఞాన్ ప్రసార్–అన్‌నేచురల్ డెత్' అనే శీర్షికతో వచ్చిన ఆ ఎడిటోరియల్ ఎన్నో వాస్తవాల్ని దేశ ప్రజల ముందు పెట్టింది. అది వచ్చిన వెంటనే ఎఐపిఎస్‌ఎన్ (ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్) తన తీవ్రమైన నిరసనను ప్రకటించింది. న్యూఢిల్లీలో ఒక కార్యక్రమంలో–విజ్ఞాన్ ప్రసార్‌ను మూసివేయొద్దని... తీవ్రంగా హెచ్చరించింది. విజ్ఞాన్ ప్రసార్‌ను మూసివేయాలని సూచించిన నీతి ఆయోగ్ చర్యను తీవ్రంగా ఖండించింది. వైజ్ఞానిక దృక్పథంతోనే ఈ దేశం ముందుకు పోతుందన్న తొలి ప్రధాని పండిట్ నెహ్రూని–మొన్నటి దాకా తక్కువ చేయడానికి ప్రయత్నించి విఫలమైన కేంద్రం, ఇప్పుడు వైజ్ఞానిక సంస్థల్ని మూసివేయడం ప్రారంభించింది!

'విజ్ఞాన్ ప్రసార్' సంస్థ ఏం చేస్తుంది? అంటే, దేశంలో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అందుకు అవసరమైన పుస్తకాలు, పత్రికలు ప్రచురిస్తుంది. హిందీ, ఇంగ్లీషు భాషల్లోనే కాకుండా కొన్ని భారతీయ భాషల్లో కూడా పత్రికలు ప్రచురిస్తుంది. రాజ్యాంగంలోని 51(ఎ)హెచ్ ప్రకారం దేశంలో వైజ్ఞానిక స్పృహను కలిగి ఉండటం, దాన్ని ప్రచారం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత–అయినప్పుడు సమాజంలో వైజ్ఞానిక స్పృహను ప్రచారం చేసి, పెంపొందించే సంస్థను, అన్ని స్థాయిల్లో విద్యార్థులందరికీ చేరువైన సంస్థను ఉన్నఫళంగా అకారణంగా మూసివేయడం హేయమైన చర్య! ప్రభుత్వ పెద్దల ఛాందసానికి, ప్రభుత్వాధికారుల బాధ్యతా రాహిత్యానికి ఈ చర్య అద్దం పడుతుంది.

'విజ్ఞాన్ ప్రసార్' ఒక స్వతంత్ర సంస్థగా 1989లో ప్రారంభమైంది. అప్పటి నుండి ఈ సంస్థ వైజ్ఞానిక దృక్పథం ప్రచారం చేయడంలో ఎంతో కృషి చేస్తూ ఉంది. నూతన పరిశోధనలు, ఆవిష్కరణలు ఎంత ముఖ్యమో, వాటి వివరాలు సామాన్య జనానికి అందించడం కూడా అంతే ముఖ్యం! దేశవ్యాప్తంగా ప్రజా సైన్సు కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉన్న విజ్ఞాన్ ప్రసార్‌ను మూసివేయడమంటే – దేశ ప్రజలను అవివేకులుగా, అజ్ఞానులుగా తయారు చేయాలని భావించడమే – రైతు నల్ల చట్టాలు తిప్పికొట్టినట్టు – పౌరసత్వ చట్టాలు తిప్పికొట్టినట్టు దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తవా? గతంలో వేల సంఖ్యలో షహీన్‌బాగ్‌లు వెలసినట్టు – ఉద్యమాలు ఊపందుకోవా? వెనక్కి నడుద్దామన్న వారి మెడలు వంచి ముందుకు నడిపించవా? ఈ 21వ శతాబ్దపు భారతీయ యువత అంత తేలికగా రాజీపడిపోరు. ఒప్పుకోరు. అసలు ప్రపంచమే వైజ్ఞానిక సృష్టి అయినప్పుడు – ఎవడో చెప్పే దైవసృష్టిని ఈ దేశ ప్రజలు విశ్వసిస్తారా? సైన్సు ఊపిరిగా బతుకుతున్న నేటి యువతరం ఆ సైన్సునే ఆయుధం చేసుకొని ఎందుకు తిరగబడరూ? ఈ తాత్కాలిక ప్రభుత్వాలు సైన్సు శాశ్వతత్వాన్ని శాసించగలవా? మత పిచ్చి ముదిరితే దాన్ని వదిలించే శక్తి ఈ దేశ ప్రజలకు ఉంది. నియంతలు శాశ్వతంగా నిలిచిపోయిన దాఖలాలు చరిత్రలో ఎక్కడా లేవు.

విజ్ఞాన్ ప్రసార్ ఇప్పటి వరకు వేర్వేరు శాస్త్రవేత్తలు, వేర్వేరు వైజ్ఞానిక రచయితలు రాసిన 300 పుస్తకాలు ప్రచురించింది. ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి అవార్డుల్ని ప్రతి సంవత్సరం ప్రకటిస్తోంది. అందులో సైన్సు ప్రచారానికి యునెస్కో కళింగ అవార్డు, నేషనల్ సైన్సు పాపులరైజేషన్ అవార్డు, ఇందిరాగాంధీ ప్రయిజ్ ఫర్ సైన్స్ పాపులరైజేషన్, ఆత్మారాం అవార్డ్ ఫర్ సైన్స్ బుక్ రైటింగ్...వంటి అవార్డులు నెలకొల్పి నిర్వహిస్తోంది. ఇంగ్లీషు, హిందీ భాషలలో 'డ్రీమ్ 2047' పేరుతో కళాశాల విద్యార్థుల కోసం సైన్స్ జర్నల్ ప్రచురిస్తోంది. బెంగాలీ, తమిళం, కన్నడం, ఉర్దూ, గుజరాతీ, మరాఠీ వంటి భారతీయ భాషలలో సైన్సు ప్రచురణలు తెస్తోంది. ఇవేకాక మంత్లీ న్యూస్ లెటర్స్ ప్రచురిస్తోంది (ఉర్దూలో తజస్సుస్, తమిళంలో అరివియల్ పలగై, బెంగాలీలో బిగ్యాన్ కథ, కన్నడంలో కుతూహల్ ఇవి న్యూస్ లెటర్ల పేర్లు). ఇక దూరదర్శన్‌తో కలిసి నిర్వహించే సైన్స్ కార్యక్రమాలు కొన్ని. అలాగే 'హామ్ రేడియో' ద్వారా పిల్లలకు, పెద్దలకు అవసరమైన వైజ్ఞానిక సమాచారం అందిస్తోంది. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు 'యాక్టివిటీ కిట్స్' అందిస్తోంది. వాటివల్ల వాళ్ళు సరదాగా ఆడుతూ పాడుతూ కొత్త విషయాలు నేర్చుకుంటారు. విజ్ఞాన్ ప్రసార్ మహిళల మీద కూడా దృష్టి పెట్టింది. వారి కోసం 'జెండర్ అండ్ టెక్నాలజీ' ప్రోగ్రాం రూపొందించింది. ఒక డిజిటల్ లైబ్రరీ'ని అందరికీ అందుబాటులోకి తెచ్చింది. సైన్స్ క్లబ్‌లు విరివిగా ఏర్పాటు చేసి, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించింది. సైన్స్ ప్రదర్శనలు, జాతాలు క్రమం తప్పక నిర్వహించింది. గ్రహణాల సమయంలో ఖగోళ పరిజ్ఞానం సామాన్యులకు అందించి, అంధ విశ్వాసాలు తగ్గించింది. చలన చిత్రాల ద్వారా సైన్స్ ప్రచారం చేయడమే కాదు, నేషనల్ సైన్స్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఎస్‌ఎఫ్‌ఎఫ్‌ఐ)ను పెద్ద ఎత్తున నిర్వహించింది. విజ్ఞాన్ ప్రసార్‌కు అనుబంధంగా పనిచేస్తున్న "ఇండియా సైన్స్" టి.వి ఒటిటి ఛానెల్ రెండు వేల సైన్స్ షార్ట్ ఫిలిమ్స్ రూపొందించింది. అవి 85 మిలియన్ల మందికి అందాయి. నిర్విరామంగా ఇంతగా కృషి చేస్తున్న ఒక గొప్ప సంస్థను మూసేయడం సబబా?

విజ్ఞాన్ ప్రసార్‌లో పనిచేస్తున్న సంపాదకులు, వైజ్ఞానిక రచయితలు, ఇతర ఉద్యోగులు అందరూ కలిసి ఎన్నో ప్రచురణల్ని ఎంతో శ్రద్ధగా ప్రజలకు అందిస్తున్నారు. ప్రచురణలు ఊపందుకుంటున్న దశలో–ఇంకా ఇతర భాషల్లో కూడా వైజ్ఞానిక స్పృహను పెంచే ప్రచురణలు వెలువరించాలని పథకాలు సిద్ధం చేసుకుంటున్న దశలో కేంద్ర ప్రభుత్వం అర్థాంతరంగా, అనూహ్యంగా విజ్ఞాన్ ప్రసార్‌ను మూసివేయడం బాధాకరం! వైజ్ఞానిక ప్రపంచంలో బతుకుతున్న మనకు ఒక పెద్ద వైజ్ఞానిక సమాచార సంస్థ మూతపడటం తీరని లోటు! కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయం వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా సైన్సు కార్యకర్తలే కాదు, బాధ్యత గల పౌరులందరూ ఏక కంఠంతో కోరుతున్నారు. కోరుతున్నారంటే బతిమిలాడుతున్నారని కాదు, ప్రభుత్వ పెద్దలు దీన్ని ఒక హెచ్చరికగా తీసుకుంటే–పునరాలోచించి ప్రజా నిర్ణయానికి అనుకూలంగా పనిచేస్తే...దేశం ముందుకు పోతుంది. వైజ్ఞానిక స్పృహ గల వారే ఆధునిక మానవులవుతారన్నది ఈ దేశ పౌరులకు బాగా తెలుసు!

ప్రశ్నను తొక్కిపెడితే అది ఎప్పుడూ ఏ కాలంలోనూ భూస్థాపితం కాలేదు. విత్తనాన్ని తొక్కి పెడితే ఎప్పుడైనా ఎక్కడైనా భూస్థాపితమైందా? మొక్కగా ఎదిగి, వృక్షంగా విస్తారమైపోలేదూ? ఆ నిర్ణయం తీసుకున్న వారి అజ్ఞానం బయటపడుతుందే తప్ప, ఈ ఇరవై ఒకటవ శతాబ్దంలో విజ్ఞానాన్ని తొక్కిపెడతానంటే మాత్రం వీలు కాదు–విజయం ఎప్పుడూ సైన్సుదే!

(వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, జీవశాస్త్రవేత్త)


పత్రికా స్వేచ్ఛను పరిరక్షించుకోవాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

కామెంట్

భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ పరిస్థితి ఎలా వుందో ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీ కచ్చితంగా తెలియచేసింది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవమైన మే 3వ తేదీన ఈ ఏడాది సూచీ విడుదల చేశారు. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఆర్.ఎస్.ఎఫ్) ఈ సూచీని సిద్ధం చేసింది. మొత్తంగా 180 దేశాల జాబితాలో భారత్‌కు 161వ స్థానాన్ని ఇచ్చింది. గతేడాది ఈ సూచీలో భారత్ 150వ స్థానంలో వుంది. కానీ ఈసారి 11 స్థానాలు కిందకి దిగజారడం ఆందోళన కలిగించే వాస్తవం. "జర్నలిస్టులపై హింస, రాజకీయ పక్షపాతంతో కూడిన మీడియా, మీడియా యాజమాన్యాల కేంద్రీకరణ ఇవన్నీ కలిసి ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో పత్రికా స్వేచ్ఛ సంక్షోభంలో వుందని తెలియచేస్తున్నాయి." ప్రభుత్వ అణచివేత, బెదిరింపులు అనేవి పత్రికా స్వేచ్ఛకు అతి పెద్ద ముప్పుగా వున్నాయి. మీడియాను కుదించడానికి, స్వతంత్ర మీడియా సంస్థలను, జర్నలిస్టులను అణచివేయడానికి మోడీ ప్రభుత్వం ప్రతి ఏడాది ఏవో చర్యలు తీసుకుంటూనే వస్తోంది.

గతేడాది మలయాళం వార్తా చానెల్ 'మీడియా వన్' పై నిషేధం విధించారు. అప్ లింక్, డౌన్ లింక్ లైసెన్స్‌ను సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. జాతీయ భద్రతను సాకుగా చూపింది. చివరకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని, ఆ ఆదేశాలను రద్దు చేయడంతో చానెల్‌పై నిషేధం తొలగిపోయింది. మీడియా సంస్థలపై దాడులకు ఇ.డి, ఆదాయ పన్ను వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి, వాటిని వెంటాడి వేధించింది. ఇది మీడియాను భయపెట్టడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న మరో ఎత్తుగడ. 2002 గుజరాత్ నరమేధంపై ఒక డాక్యుమెంటరీని ప్రసారం చేసిన వెంటనే బిబిసి వార్తా చానెల్ కార్యాలయాల్లో ఐ.టి సోదాలు మొదలయ్యాయి. దానికి ముందు, బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ వీడియో సామాజిక మాధ్యమాల్లో ప్రసారం కాకుండా నిరోధించేందుకు ఐ.టి చట్టాన్ని ప్రయోగించింది.

కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఏదన్నా వార్త ప్రచురితమైందని భావిస్తే చాలు. దేశద్రోహంతో సహా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని వివిధ క్లాజుల కింద జర్నలిస్టులను అరెస్టు చేసే ధోరణి పెరుగుతోంది. రత్నగిరిలో శశికాంత్ వారిషె వంటి క్రిమినల్ / మాఫియా కార్యకలాపాల గురించి బట్టబయలు చేస్తే జర్నలిస్టులు హత్యలకు గురవుతున్నారు. అందువల్లే, మొత్తం 180 దేశాల్లో చిట్టచివరి 31 స్థానాల్లో వున్న దేశాల్లో జర్నలిస్టుల పరిస్థితి 'చాలా దారుణంగా' వుందని సూచీ పేర్కొంది. భారత్ కూడా ఈ కేటగిరీలోనే వుంది.



ఇలా పత్రికా స్వేచ్ఛ గొంతు నులమడం... మోడీ ప్రభుత్వం నిరంకుశంగా ప్రజాస్వామ్యంపైన, ప్రజాస్వామిక హక్కులపైన చేస్తున్న దాడిలో భాగమే ఇదంతా. వార్తలు ఎలా వుండాలి? వాటిని ఎలా చిత్రీకరించాలి? అన్న అంశాలపై ప్రధాన స్రవంతి మీడియాకు షరతులు నిర్దేశించగలమన్న ధీమాతో ప్రభుత్వం వుంది. పత్రికా స్వేచ్ఛకు అత్యంత హాని ఒక వైపు తలపెడుతూ...మరోవైపు దేశంలో ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడానికి సాయపడడంలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు...ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం రోజున జర్నలిస్టులను అభినందిస్తున్నామని హోంమంత్రిత్వ శాఖకు సారథ్యం వహిస్తున్న అమిత్ షా చెప్పడం అత్యంత విచారకరమైన అంశం.

జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగా మారి, కేంద్ర ప్రభుత్వ అధీనంలోకి వచ్చినప్పటి నుండి అక్కడ మీడియా అణచివేత, సెన్సార్‌షిప్ బాగా పెరిగిపోయింది. కాశ్మీర్‌లో స్థానిక వార్తాపత్రికలపై, ఆన్‌లైన్ మీడియాపై పదేపదే దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఇక అక్కడ స్వతంత్ర మీడియాకు స్థానం లేకుండా పోయింది. ఏవో కొన్ని మాత్రమే వార్తా సంస్థలు వున్నప్పటికీ వాటిపై భారీగా ఆంక్షలు, సెన్సార్‌షిప్ విధించారు. ఈ ఏడాది మార్చిలో, ఇర్ఫాన్ మెహరాజ్ అనే జర్నలిస్టును ఎన్‌ఐఎ అరెస్టు చేసింది. యుఎపిఎ లోని ఒక క్లాజుతో సహా ఐపిసి లోని వివిధ నిబంధనల కింద అభియోగాలు మోపారు. ప్రస్తుతం, జైల్లో నలుగురు జర్నలిస్టులు వున్నారు. వారందరూ ప్రజా భద్రతాచట్టం లేదా యుఎపిఎ కింద నిర్బంధంలో వున్నారు.

ప్రధాన స్రవంతిలోని వార్తాపత్రికలు, టెలివిజన్ చానెళ్ళను లొంగదీసుకున్న తర్వాత, ఇక చిన్న స్వతంత్ర వార్తా వెబ్‌సైట్‌లు, డిజిటల్ మీడియాపై దాడిని కేంద్రీకరించింది. 2021లో సమాచార సాంకేతిక పరిజ్ఞానం (మధ్యంతర మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నిబంధనావళి) కింద నిబంధనలు రూపొందించారు. వార్తా వెబ్‌సైట్లను, డిజిటల్ మీడియాను నియంత్రించడానికి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖను ఈ నిబంధనలు అనుమతిస్తాయి. వార్తలు, సమాచార ప్రసారాలపై ప్రభుత్వ నియంత్రణను మరింత కఠినతరం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన వార్తల్లో ఏది బూటకమైన వార్త, ఏది కాదు అని నిర్ణయించే అధికారాన్ని, వాస్తవాలను తనిఖీ చేసే అధికారాన్ని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలోని కమిటీకి ఇచ్చారు.

కొద్దిమంది కార్పొరేట్లు మీడియాను గుప్పెట్లో పెట్టుకోవడం పత్రికా స్వేచ్ఛకు రెండో పెద్ద ముప్పుగా పరిణమించిందని పత్రికా స్వేచ్ఛ సూచీ నివేదిక పేర్కొంది.

ప్రింట్, విజువల్ మీడియాపై ఆధిపత్యం చెలాయిస్తున్న కార్పొరేట్ మీడియా మోడీ ప్రభుత్వానికి భజన చేస్తూ, గోడీ (ఇంటి పెంపుడు కుక్క) మీడియాగా మారిపోయింది. ఈ కార్పొరేట్ల అధీనంలోని టెలివిజన్ చానెళ్ళు మోడీ ప్రభుత్వానికి, కరడుగట్టిన హిందూత్వ రాజకీయ ప్రచార బాకాలుగా మారిపోయాయి. ఆ దారిలో వెళ్లకుండా స్వతంత్రంగా వ్యవహరించిన వారిపై దాడులు, వేధింపులు తప్పవు. లేదా అదానీ వంటి మోడీ ఆశ్రిత పెట్టుబడుదారులు ఎన్‌డి టీవీని కబళించిన విధంగానే కబళిస్తాయి.

ఫలితంగా స్వతంత్ర జర్నలిజానికి లభించే స్థానం కుంచించుకుపోతోంది. అధికారంలో వున్నవారి తప్పులను ఎత్తిచూపించగల పరిశోధనాత్మక జర్నలిజం మనుగడలో లేకుండా పోతోంది.

ఇలా పత్రికా స్వేచ్ఛ గొంతు నులమడం... మోడీ ప్రభుత్వం నిరంకుశంగా ప్రజాస్వామ్యంపైన, ప్రజాస్వామిక హక్కులపైన చేస్తున్న దాడిలో భాగమే ఇదంతా. వార్తలు ఎలా వుండాలి? వాటిని ఎలా చిత్రీకరించాలి? అన్న అంశాలపై ప్రధాన స్రవంతి మీడియాకు షరతులు నిర్దేశించగలమన్న ధీమాతో ప్రభుత్వం వుంది. పత్రికా స్వేచ్ఛకు అత్యంత హాని ఒక వైపు తలపెడుతూ...మరోవైపు దేశంలో ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడానికి సాయపడడంలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు...ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం రోజున జర్నలిస్టులను అభినందిస్తున్నామని హోంమంత్రిత్వ శాఖకు సారథ్యం వహిస్తున్న అమిత్ షా చెప్పడం అత్యంత విచారకరమైన అంశం.

భారతదేశంలో జర్నలిజం వున్న ఇటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో, అన్ని రకాల బెదిరింపులు, ఒత్తిళ్ళను తట్టుకుని నిలబడి ధైర్య సాహసాలతో, నిజాయితీతో తమ విధి నిర్వహణను సమర్థవంతంగా నిర్వహిస్తున్న అనేకమంది జర్నలిస్టులకు, మీడియా సిబ్బందికి శాల్యూట్ చేయాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి జరుగుతున్న పోరాటంలో పత్రికా స్వేచ్ఛ కోసం జరిగే పోరాటం భాగం కావాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

★

జనవాక్యం

...చింతిస్తున్నాము

గ్రామాలను నిర్లక్ష్యం చేయడంలో వైసిపి ప్రభుత్వం ఈపాటికే అపవాదు మూటగట్టుకుంది. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీలు గెలుచుకున్న అసెంబ్లీ నియోజక వర్గాల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇక్కడ రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. టోల్ ఫ్రీ నంబర్లను ప్రతీ స్ట్రీట్ కార్నర్ వద్దకు చేర్చిన వైసిపి ప్రభుత్వం ఆ కాల్ సెంటర్ల స్పందనను హాస్యాస్పదంగా మార్చింది. నెల రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయించినా ఏడు రోజులు గడువు కోరుతున్నారు. అప్పటికీ పరిష్కరించ లేదని తిరిగి కాల్ చేస్తే "ఆలస్యం అయినందుకు చింతిస్తున్నాము" అంటూ సానుభూతి ఒలకబోస్తున్నారు. అదే ఫిర్యాదును మళ్లీ నమోదు చేసుకుని మరో ఏడు రోజులు గడువు తీసుకోవడం తప్ప చేసేదేమీ ఉండడం లేదు. ఇప్పుడు తాజాగా మెరుగైన పరిష్కారం పేరుతో జగనన్నకు చెబుదాం కార్యక్రమం గడువును కొన్ని నెలలకు పెంచింది. జగనన్నకు చెబుదాం కార్యక్రమం కింద సమస్యను పరిశీలించడానికి పరిమితమైన అధికారులు తాత్కాలిక పరిష్కారంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల బాధ్యతను ప్రజల మానానికి వదిలేసి చోద్యం చూస్తున్నారు. మెరుగైన పరిష్కారం అంటే మెరుగైన ఆలోచన, మెరుగైన సేవలు అన్నప్పుడు సమస్యల పరిష్కారంలో ప్రాధాన్యతలను నిర్ణయించుకోవాలి. అప్పుడు మాత్రమే అధికారులు, సిబ్బంది యాంత్రికంగా పని చేసినా ప్రజలకు సకాలంలో సేవలు అందుతాయి. "మీకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము" అంటూ పలికే తియ్యని మాటలనే స్పందన కార్యక్రమంగా మార్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు నేరుగా 'జగనన్నకు చెబుదాం' పేరుతో కాలాతీత కార్యక్రమానికి తెర తీయడం ప్రజల్ని వంచించడమే. మెరుగైన పరిష్కారం అనే ముఖ్యమంత్రి నినాదం మబ్బుల్ని చూపించి ముంతలు పగులగొట్టేదిలా తయారైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

– కోటేశ్వర్రావు,
బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్.

రైతు గోడు పట్టదే...

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు గగ్గోలు పెడుతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మనోధైర్యం కల్పించవలసిన తరుణంలో ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ మొహం చాటేశారు. గత మార్చి మాసంలో అకాల వర్షాలకు జరిగిన పంట నష్టం అంచనాలు ఇంతవరకు పూర్తి కాలేదు! రైతుల కష్టనష్టాలు అన్ని దిన పత్రికల్లో పతాక శీర్షికలతో వస్తున్నాయి. అయినా మంత్రులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూశారు. ఇప్పుడు ప్రతిపక్ష నేత పర్యటనకు వచ్చిన తర్వాత హడావిడి చేస్తూ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదు. చేసిన దానికి చెల్లింపులు లేవు! రైతులను దీనస్థితి పాలకులకు పట్టకపోవడం విచారకరం.

– ఉప్పలపాటి రాజా,
గంగన్నగూడెం, ఏలూరు జిల్లా.

బిఫోర్ ది హానరబుల్ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, డోర్ నెం. 31-31-21, శ్రీ నారాయణ భవన్, సాయి బాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్టణం - 530020

O.A. No. 121/2023

అప్పీలుదారు/లు : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) మాచవరం బ్రాంచి, విజయవాడ. రిప్రజెంటెడ్ బై ఛీఫ్ మేనేజర్ ... ధరఖాస్తుదారులు

మరియు

ప్రతివాది/లు : శ్రీమతి వేమూరి నాగలక్ష్మి మరియు ఇతరులు ...ప్రతివాది

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

టు,

1) శ్రీమతి వేమూరి నాగలక్ష్మి, భర్త : వేమూరి చంద్రశేఖర్, డి.నెం. 20-3/1-62ఎ, రాజేశ్వరి నిలయం, అయోధ్యనగర్, విజయవాడ-520004.

2. శ్రీ వేమూరి చంద్రశేఖర్, తండ్రి : నాగేశ్వరరావు, డి.నెం. 20-3/1-62ఎ, రాజేశ్వరి నిలయం, అయోధ్యనగర్, విజయవాడ-520004

1. అయితే, దరఖాస్తుదారు బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల కారణంగా చెల్లించవలసిన అప్పుల రికవరీ చట్టం, 1993 లోని సెక్షన్ 19 కింద మీకు (ప్రతివాదులు 1 నుండి 3 వరకు) వ్యతిరేకముగా ప్రస్తుత మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఉపశమనాలతో పాటుగా అందులో పేర్కొన్న మొత్తాన్ని రికవరీ కోసం ఏర్పాటు చేశారు. పై క్లయిములపై సమాధానం ఇవ్వడానికి ది. 16-05-2023 న ట్రిబ్యునల్ సౌలభ్యం ప్రకారం ఈ ట్రిబ్యునల్ ముందు ఉదయం 10.30 ని॥లకు లేదా ఆ తర్వాత వెంటనే హాజరు కావాలని మరియు వ్రాత పూర్వక స్టేట్‌మెంట్‌ను దాఖలు చేయాలని మీకు ఇందుమూలముగా సమన్లు పంపబడ్డాయి.

2. అప్పీల్ యొక్క నకలు దీనితో జతచేయబడింది. అనుబంధాల కాపీలు కూడా జత చేయబడ్డాయి. ట్రిబ్యునల్ ముందు మీరు హాజరై అనుబంధాన్ని సేకరించవలసిందిగా మీరు నిర్దేశించబడ్డారు.

3. మీరు ఏదైనా పత్రాలను సమర్పించాలని అనుకుంటే, మీరు దానితో పాటు జాబితాతో కూడా ఇవ్వవచ్చు.

4. మీరు వ్యక్తిగతంగా లేదా ప్లీడర్ / న్యాయవాది తగు సూచనల ద్వారా ట్రిబ్యునల్ ముందు హాజరైనప్పుడు మీ నమోదిత చిరునామా మరియు ప్రదర్శన యొక్క మెమోను అందించాలి.

5. డిఫాల్ట్‌గా, ముందు ఇక్కడ పేర్కొన్న రోజున మీ ప్రదర్శన, మీరు లేనప్పుడు విచారణ వినబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

2023, మే 1వ తేదీన ఈ ట్రిబ్యునల్‌కు నా చేతుల మీదుగా మరియు ముద్రతో అందించబడింది.

సమన్లు జారీ చేయడానికి అధికారం కలిగిన అధికారి సంతకం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్టణం

విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

VISTAAR FINANCE

నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం. 59 మరియు 60-23, 22వ క్రాస్, 29వ మెయిన్ బిటిఎమ్, 2వ స్టేజ్, బెంగళూరు-560076. www.vistaarfinance.com

అనుబంధం IV (రూల్ 8(1) చూచుట)
స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, మెస్సర్స్ **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారైన దిగువ సంతకందారుడు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002, క్రింద మరియు యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) నిబంధనల ప్రకారం, 14.02.2023 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. లోను ఎ/సి నెం. **0183SBML00578** పిలువబడిన **రుణగ్రహీత(లు) శ్రీ/శ్రీమతి. శ్రీనివాసరావు దొంతు మరియు శ్రీ/శ్రీమతి. లిస్సీ దొంతు, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి రూ॥ 20,82,452/- (ఇరవై లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే) 05.02.2023 నాటికి పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని వాస్తవ చెల్లింపు భవిషత్తు వడ్డీ, ఇతర ఛార్జీలు మొదలైన వాటితో తిరిగి చెల్లించాలని నోటీసు జారీ చేయడమైంది.**

రుణగ్రహీత(లు) మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా రూల్ 8 చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద అతని అధికారాలను నిర్ణయించి అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థిని 11 మే, 2023వ తేదీన దిగువసంతకందారుడు సూచనప్రాయంగా స్వాధీనపరుచుకున్నాడు. రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 05.02.2023 నాటికి రూ॥ 20,82,452/- (ఇరవై లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే) మరియు దానిపిమ్మట వడ్డీ చెల్లించి జరుపవచ్చు.**

రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

స్థిరాస్తి వివరణ: కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ముసునూరు తాలూక, గొల్లపుడి గ్రామం, ఆర్.ఎస్.నం.377/8లో ఉన్న స్థిరాస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ విస్తీర్ణం 242.0.0 చ.గ.లు. రూఫ్డ్ ఇల్లు మరియు హద్దులు: ఉత్తరం: కొలుసు నాగేశ్వరరావు, దక్షిణం : ఆర్ అండ్ బి రోడ్డు, తూర్పు: సూరపనేని ప్రభాకర్ రావు యొక్క సైట్, పడమర: పల్లి రామయ్య యొక్క సైట్.

తేది: 11.05.2023 సం/- ఆధీకృత అధికారి
ప్రదేశం : ఏలూరు విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.

ఇ-వేలం - అమ్మకం నోటీసు

ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

సిఐఎన్: U67100MH2007PLC174759

నమోదిత కార్యాలయం: ఈడెల్‌వీస్ హౌజ్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్ , కలిన, ముంబాయి 400098

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002, క్రింద సెక్యూర్డ్ అసెట్స్ స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.

ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "ఇహెచ్‌ఎఫ్ఎల్/ అసైనర్"గా సూచిస్తారు) ఆర్థిక సౌకర్యాలు అందించిన కాలమ్‌లో స్పష్టంగా పేర్కొన్న ఇఎఆర్‌సి- ట్రస్ట్-ఎస్‌సి-477 యొక్క ట్రస్టీ హోదాలో పనిచేస్తున్న ఈడెల్‌వైజ్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కి కేటాయించబడ్డాయి. ఈ అసైన్‌మెంట్‌కు అనుగుణంగా ఇఎఆర్‌సి అసైనర్‌కి చేరింది. మరియు సురక్షితమైన రుణదాతగా దాని హక్కులను వినియోగించుకుంటుంది.ఆ ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటర్ హోదాలో, క్రింద పేర్కొన్న స్థిరమైన సెక్యూర్డ్ ఆస్తులను సర్ఫేసీ చట్టం మరియు 13(4) నిబంధనల క్రింద స్వాధీనం చేసుకుంది.
30 రోజుల నోటీసు దీని ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి అనుకూలంగా తనఖా పెట్టబడ్డాయి, దాని భౌతిక స్వాధీనాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఆధీకృత అధికారి (ఎఒ) తీసుకున్నారు. "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించబడిన ఏదైనా డబ్బు కోసం తీసివేయబడిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు /ఖర్చులతో పాటు ఇఎఆర్‌సి కారణంగా దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగి పొందడం కోసం. ప్రతి ఆస్తికి రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ క్రింద పేర్కొనబడ్డాయి.
వేలానికి ఉంచిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు:

క్ర. సం	లోన్ ఎకౌంట్ నెం/అసైనర్	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత యొక్క పేర్లు	ట్రస్ట్ పేరు	బ్యాంక్ పేరు మరియు బ్రాంచ్, అకౌంట్ నెం మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్	10.05.2023 నాటికి మొత్తం బకాయిలు ఐఎన్ఆర్	రిజర్వ్ ధర (ఐఎన్ఆర్ లో)	ధరావత్తు (ఇఎమ్‌డి) ఐఎన్ఆర్ లో	వేలం యొక్క తేదీ మరియు సమయం	స్వాధీనతా రకం
1	02400005739/ పిరామల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్	శ్రీమతి. శిరీష వజ్రాల ("రుణగ్రహీత") 2) శ్రీ. సీతారామిరెడ్డి వజ్రాల ("సహ-రుణగ్రహీత")	EARC TRUST SC 477	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 000405135291, ICIC0000004 నారీమన్ పాయింట్	Rs. 55,88,576.59	Rs. 30,00,000/-	Rs. 3,00,000	14.06.2023 at 2:00 PM	భౌతికం

తనఖా పెట్టిన ఆస్తి వివరణ: కృష్ణాజిల్లా, మైలవరం, గల్స్ హై స్కూల్ రోడ్డు, శివాలయం వీధి, బేరింగ్ డో.నం.1-118/2 వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న హద్దులు: తూర్పు: పంచాయతీ బజార్, దక్షిణం: ప్రిహ్యూ కాల్వ, పడమర: పి. శ్రీనివాసరావు యొక్క ఆస్తి, ఉత్తరం: ఎస్.వి.ప్రభాకర రావు మరియు నాగేశ్వరమ్మ యొక్క ఆస్తి.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం:

1	అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) పైన పేర్కొన్న విధంగా ట్రస్ట్ పేరుకు అనుకూలంగా డ్రా చేయబడతాయి మరియు ముంబైలో చెల్లించబడతాయి.	
2	ఇఎమ్‌డి సమర్పణ చివరి తేదీ	వేలం తేదీకి 1 రోజు ముందు స్వీకరించబడింది
3	బిడ్ల సమర్పణ కోసం స్థలం	ఈడల్వీజ్ హౌస్, ముంబై వద్ద
4	వేలం స్థలం (వేలం కోసం వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	ఫోన్ నంబర్లతో వ్యక్తులను సంప్రదించండి	18002666540
6	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం	ముందస్తు నియామకం ప్రకారం

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ఇఆర్‌సి వెబ్‌సైటలో అందించిన లింక్‌ను https://auction.edelweissarc.in చూడండి.

ప్రదేశం : ముంబాయి సం/- ఆధీకృత అధికారి
తేదీ: 10.05.2023 ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్. తరపున

Edelweiss
Asset Reconstruction

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పోరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-IV స్వాధీనత నోటీసు (స్థిరాస్తి)

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, కింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్ఎల్) కంపెనీ యొక్క ఆధీకృత అధికారి ద్వారా డిమాండ్ [illegible]

క్ర. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) యొక్క పేర్లు	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	స్వాధీనత యొక్క తేదీ
1	1) శ్రీమతి కుమారి కడియం 2. శ్రీమతి. కడియం [illegible] LAN NO.: AP/VWD/BENZ/A000000114 & AP/VWD/VJDA/A000000218 రూ. 24,37,681/- [illegible]	25.01.2023 మరియు రూ. 24,37,681/- 23.01.2023 నాటికి వడ్డీతో సహా.	09.05.2023
2	1. శ్రీ. రమణయ్య రాజన 2. శ్రీ.పాపారావు పోతుల LAN NO.: AP/VWD/NRST/A000000005 & AP/VWD/BENZ/A000000615 రూ. 28,77,052/- [illegible]	25.01.2023, రూ. 28,77,052/- 23.01.2023 నాటికి వడ్డీతో సహా.	09.05.2023
3	1. శ్రీ. ఉంతాంటి గోపినాథ్ రాజా [illegible] LAN NO.: AP/VWD/BENZ/A000000037 రూ.14,88,710/- [illegible]	23.08.2021 రూ. 14,88,710/- 12.08.2021 నాటికి వడ్డీతో సహా.	09.05.2023

ప్రదేశం: విజయవాడ, తేదీ: 11.05.2023 శ్రీ.ఎమ్. రామ కృష్ణ మూర్తి, (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్రిజ్‌భూషణ్ సింగ్‌ను తొలగించాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షులు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను ఆ పదవి నుంచి తొలగించాలని రెజ్లర్ల పోరాట సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలోని నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. పతకాలు తెచ్చినప్పుడు ప్రశంసలు తెలిపిన మోడీ.. రెజ్లర్ల ఆందోళనకు స్పందించకపోవటం సరైందికాదని, దీక్షా శిబిరాన్ని తొలగించే ప్రయత్నాలు, బెదిరింపులకు పాల్పడటాన్ని రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల ఆందోళనకు సంఘీభావంగా విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో రెజ్లర్ల పోరాట సంఘీభావ కమిటీ ఆధ్వర్యాన గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సమన్వయకర్తగా మహిళా నాయకులు కె స్వరూపారాణి వ్యవహరించి మాట్లాడారు. ఐదు నెలలుగా ఢిల్లీ నడిబొడ్డున రెజ్లర్ల ఆందోళన కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం శోచనీయమన్నారు. బేటీ పడావో - బేటీ బచావో అని వల్లెవేసే ప్రధాని మోడీ స్పందన కరువైందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు కేసు నమోదు చేయాలని చెప్పాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. లైంగిక వేధింపుల చట్టం, పోక్సో చట్టం వున్నప్పటికీ నేరాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా కాంగ్రెస్ నాయకులు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ.. మోడీని రాహుల్ గాంధీ విమర్శించారని కేసు నమోదు చేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేశారని గుర్తుచేశారు. రెజ్లర్లు 5 నెలలుగా బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా న్యాయం కోసం పోరాడుతుంటే మోడీ కేసులు నమోదు చేయలేదని పేర్కొన్నారు. పైగా వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారన్నారు. ఆంధ్రా జట్టు కబ్బడ్డీ క్రీడాకారిణి పద్మజ మాట్లాడుతూ.. రెజ్లర్లు మాత్రమే కాదని క్రీడారంగంలో మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎపి ఒలింపిక్ కార్యదర్శి కెపి రావు మాట్లాడుతూ.. క్రీడాకారుల వేధింపుల వెనుక ఉన్న నిజానిజాలను నిగ్గు తేల్చాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ బాధ్యులు గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ.. మనుధార్మికత తీవ్రత భయంకరంగా పెరిగిపోతుందన్నారు. కనీసం నిరసన తెలిపే స్వతంత్రం కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంబివికె కార్యదర్శి మురళీకృష్ణ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు దుర్గా భవాని, జగతి, ఐద్వా నాయకులు శ్రీదేవి, పి.ఓ.డబ్ల్యూ నాయకులు పద్మ, చైతన్య మహిళా సంఘం నాయకులు రాధ, ఝాన్సీ, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము, ఎఐవైఎఫ్ నాయకులు ఎల్ గోవిందరాజు తదితరులు మాట్లాతూ.. రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని, పదవి నుంచి తొలగించాలని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వారు ఏ స్థాయిలో వున్నా లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. నిరసన ప్రదేశంలో భద్రత కల్పించాలని శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనరు కె ధనలక్ష్మి సమావేశ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఎంబివికె బాధ్యులు పి విజయ వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు.

కొనసాగిన డిఎస్‌సి-1998 అభ్యర్థుల నిరాహార దీక్షలు

ప్రారంభించిన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిఎస్‌సి-1998 అభ్యర్థులందరికీ ఉద్యోగాలివ్వాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం కూడా కొనసాగాయి. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు రెండో రోజు ఈ దీక్షలను విజయవాడలోని ధర్నా చౌక్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎస్‌సి-1998 అభ్యర్థులది వినూత్నమైన పోరాటం అని చెప్పారు. ఉద్యోగాల కోసం 25 ఏళ్లు సుదీర్ఘ పోరాటం చేశారని తెలిపారు. మాట తప్పను, మడమ తిప్పను అన్న సిఎం జగన్ ఇప్పుడు తిప్పేశారని విమర్శించారు. ఉద్యోగాలు వచ్చే వరకు అభ్యర్థులు చేసే పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ.. ఎస్‌సి, బిసి మంత్రులు ఉన్నా వీరికి అన్యాయం జరిగిందని అన్నారు. ఈ దీక్షల్లో ఎస్ఎఫ్ఐ నాయకులు సోమేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకులు నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు నాయకులు రామకృష్ణ, పాల్గొని మద్దతు తెలిపారు. రిజర్వేషన్లు పాటించి అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిఎస్‌సి-1998 పోస్టుల సాధన పోరాట కమిటీ మహిళా కన్వీనరు సుహాసిని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అభ్యర్థులు శ్రీనివాసులు, రమేష్, రమణ, వి వెంకటేశ్వర్లు, గోవిందరావు, మోహనరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



వైజాగ్ పోర్టుకు సాగర్ శ్రేష్ట సమ్మాన్ పురస్కారం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

మేజర్ పోర్టులలో వివిధ రకాల నిర్వహణా సూచీలలో అసాధారణమైన పనితీరు కనబరిచినందుకు ఏటా ఇచ్చే సాగర్ శ్రేష్ట సమ్మాన్ పురస్కారం విశాఖపట్నం పోర్టు అథారిటీకి లభించింది. న్యూఢిల్లీలో జరిగిన హరిత్ సాగర్ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి శర్బానంద్ సోనోవాల్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని విశాఖపట్నం పోర్టు చైర్మన్ మధేయాన్ అంగముత్తు స్వీకరించారు. ఇదే కార్యక్రమంలో జీరో కార్బన్ ఎమిషన్ గోల్ సాధించేందుకు పాటించాల్సిన మార్గదర్శకాలను కేంద్ర మంత్రి విడుదల చేశారు. కార్యక్రమంలో పోర్టు సహాయ మంత్రి శ్రీపాద వై నాయక్, షిప్పింగ్ సెక్రటరీ సుధాన్ష పంత్ పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖలో ఖాళీల భర్తీకి దరఖాస్తులు

ప్రజాశక్తి-ఏలూరు టౌన్

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పొరుగు సేవల పద్ధతిలో పశుసంవర్ధకశాఖలో అప్కాస్ నియమ నిబంధనల ప్రకారం మూడు డేటా ఎంట్రీ ఆపరేటర్, ఒక హాస్పిటల్ అటెండెంట్, ఎనిమిది ల్యాబ్ అటెండెంట్ పోస్టుల ఖాళీల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు టెక్నికల్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా గుర్తింపు పొందిన సంస్థ నుంచి పిజిడిసిఎతో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి అవసరమైన అర్హత డిగ్రీ కలిగి ఉండాలని తెలిపారు. హాస్పిటల్ అటెండెంట్, ల్యాబ్ అటెండెంట్ పోస్టులకు ఎస్ఎస్‌సి విద్యార్హత కలిగి ఉండాలని చెప్పారు. 18 నుంచి 42 సంవత్సరవాల మధ్య వయసు ఉండాలని తెలిపారు. (ఎస్‌సి, ఎస్‌టి, బిసి) అభ్యర్థులకు ఐదు సంవత్సరవాలు, ఎక్స్ సర్వీస్ మెన్‌లకు మూడు సంవత్సరాలు, వికలాంగ అభ్యర్థులకు పది సంవత్సరాలు సడలింపు కలదని చెప్పారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ ధరఖాస్తులను ఈ నెల 20వ తేదీ వరకు సంయుక్త సంచాలకులు వారి కార్యాలయంలో అందించాలని తెలిపారు.

సీలేరు నాలుగో యూనిట్ మరమ్మతు పనులు

చీఫ్ ఇంజినీర్ శ్రీధర్

ప్రజాశక్తి -సీలేరు

సీలేరు జల విద్యుత్ కేంద్రంలో నాలుగో యూనిట్ మరమ్మతు పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఏపీ జెన్కో సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజినీర్ బి.శ్రీధర్ వెల్లడించారు. గురువారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ నాలుగో యూనిట్ మరమ్మతు పనులను అబిరామ ఇంజనీరింగ్ కంపెనీకి కాంట్రాక్ట్ ప్రాతిపదికన అప్పగించామని తెలిపారు. నాలుగో యూనిట్ పూర్తిస్థాయిలో ఓపెన్ చేసి పరిశీలించగా యూనిట్లో ట్రస్ట్ బేరింగ్ ప్యాడ్స్, జనరేటర్ గైడ్ బేరింగ్ ప్యాడ్స్ మరమ్మతులు గురయ్యాయని గుర్తించామని చెప్పారు. పాత వాటిని మరమ్మతులు చేస్తే ఉపయోగపడతాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించి ఉపయోగపడన పక్షంలో వాటి స్థానంలో కొత్త ట్రస్ట్ బేరింగ్ ప్యాడ్స్‌ను అమర్చడానికి చర్యలు చేపడతామని వెల్లడించారు. యూనిట్ మరమ్మతులకు రూ.22 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. స్థానిక జల విద్యుత్ కేంద్రంలో మూడు యూనిట్ల నుంచి విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నామన్నారు. డొంకరాయి రిజర్వాయర్లో నీటి నిల్వలు తక్కువగా ఉండడంతో అక్కడ జల విద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ ఉత్పత్తి నిలిపివేశామని చెప్పారు. పొల్లూరు జల విద్యుత్ కేంద్రంలో నాలుగు యూనిట్లు



ద్వారా గ్రిడ్ ఆదేశాల మేరకు విద్యుత్ ఉత్పత్తి నిరాటకంగా కొనసాగుతుందని వెల్లడించారు.

డ్రాఫ్ట్ చూబ్ గేట్లు లీకేజీ నీరు వెళ్లకుండా చర్యలు

డ్రాఫ్ట్ చూబ్ గేట్లు ద్వారా లీకేజీ నీరు నాలుగో యూనిట్‌లోకి వెళ్ళకుండా నియంత్రించడానికి ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీర్ బి.శ్రీధర్, ఈఈ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో గురువారం పనులు చేపట్టారు. నాలుగో యూనిట్ మరమ్మతులు చేపట్టాలంటే యూనిట్‌లోకి నీరు రాకుండా నియంత్రించవలసి ఉంది. ఇందులో భాగంగానే డ్రాఫ్ట్ చూబ్ గేట్లు ద్వారా లీకేజీ నీటిని అరికట్టే విధంగా అండర్ వాటర్ సర్వీస్ జాన్ పనులు అప్పగించారు. చీఫ్ ఇంజనీర్ శ్రీధర్ సూచన మేరకు డ్రాఫ్ట్ చూబ్ గేట్లు కిందికి దింపడానికి జెన్కో ఇంజనీర్లు, కార్మికులు చర్యలు చేపట్టారు. దీంతో నాలుగో యూనిట్‌లోకి లీకేజీ నీరు వెళ్లకుండా నియంత్రించగలిగారు.

మణిపూర్ హింసాకాండకు బిజెపి ప్రభుత్వానిదే బాధ్యత

- గిరిజన సంఘాల విమర్శ

ఇంఫాల్: మణిపూర్‌లో గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య హింసాకాండకు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వమే బాధ్యత వహించాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి. బీరెన్‌సింగ్ ప్రభుత్వ తీరు వల్లే రాష్ట్రంలో అశాంతి నెలకొందని ఆల్ ట్రైబల్ స్టూడెంట్స్ యూనియన్ మణిపూర్ (ఎటిఎస్‌యుఎం) విమర్శించింది. మైటీ వర్గానికి ఎస్‌టి హోదా కల్పించడానికి వ్యతిరేకంగా ఎటిఎస్‌యుఎం ఈ నెల 3న గిరిజనులు నివశిస్తున్న జిల్లాల్లో సంఘీభావ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీ కొండ ప్రాంతాల్లోని పది జిల్లాల్లో శాంతియుతంగానే జరిగింది. ర్యాలీ ముగిసిన వెంటనే అక్కడ హింసాత్మక ఘర్షణలు చోటుచేసుకున్నాయి. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఉంటే, హింసాకాండ అదుపులోకి వచ్చేదని ఎటిఎస్‌యుఎం పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం నిశ్శబ్ద ప్రేక్షకుడిగా ఉండిపోయిందని విమర్శించింది. ఈ ఘర్షణల వల్ల గిరిజన ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎటిఎస్‌యుఎం డిమాండ్ చేసింది. మణిపూర్‌లో ఘర్షణల వల్ల 60 మంది మరణించారని, దాదాపు 231 మందికి గాయాలయ్యాయని 1,700 ఇళ్లు కాలిపోయాయని, వీటివల్ల 35,655 మంది ప్రజలు ప్రభావితమయ్యారని, వారిలో 10 వేలమంది కుకీలు, 9,500 మంది మైటీలు ఉన్నారని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. సంయుక్త పార్లమెంటరీ బృందంతో ఈ ఘర్షణలపై విచారణ జరిపించాలని మిజోరాం రాజ్యసభ ఎంపి కె. వన్‌లాల్వేనా క్రిస్టియన్ ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. క్రిస్టియన్‌లు, మైటీ క్రిస్టియన్‌లను లక్ష్యం చేసుకుని ఈ ఘర్షణలు జరిగాయని ఆయన విమర్శించారు. 'ఇంఫాల్‌లో మైటీయేతర వర్గాలకు చెందిన ఇళ్లు, దుకాణాలు, వాహనాలను లక్ష్యంగా చేసుకుని ఈ ఘర్షణలు జరిగాయి. దాదాపు 42 చర్చిలకు నిరసనకారులు నిప్పంటించారు. వీటిలో ఆరు మైటీ క్రిస్టియన్లకు చెందినవి. ఈ సంఖ్య ఏమీ తక్కువది కాదు' అని ఆయన అన్నారు.

MUNICIPAL CORPORATION, RAJAMAHENDRAVARAM

e-Procurement Tender Notice dt. 09-05-2023

Tender Notice No. 30, 46/MCR/RUDA/2022-23
With total EC Value of Rs. 1,40,41,472/-

Name of Scheme	RUDA Funds
No. of Works	2 Works
Bid Document download starting date	09-05-2023 at 2.00 P.M
Bid Document download end date	23-05-2023 at. 2.00 P.M
Last date and time for receipt of Bids	23-05-2023 at 2.30 P.M
Commercial Bid Opening Date	23-05-2023 at 3.00 P.M

Name & Address of the Concerned Officer Commissioner, Municipal Corporation, Rajamahendravaram.
Further details can be seen @ e-procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- **K.DINESH KUMAR,** *I.A.S.,*
COMMISSIONER
Municipal Corporation, Rajamahendravaram

బిఫోర్ ది హానరబుల్ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, డోర్ నెం. 31-31-21, శ్రీ నారాయణ భవన్, సాయి బాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్టణం - 530020

O.A. No. 136/2023

అప్పీలుదారు/లు : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) మాచవరం బ్రాంచి, విజయవాడ. రిప్రజెంటెడ్ బై ఛీఫ్ మేనేజర్ ... ధరఖాస్తుదారులు

మరియు

ప్రతివాది/లు : శ్రీ పాణిగ్రాహి అశ్వనీకుమార్ మరియు ఇతరులు ...ప్రతివాది

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

టు,

1) శ్రీ పాణిగ్రాహి అశ్వనీకుమార్, తండ్రి : జగన్‌మోహన్‌రావు, డి.నెం. 10-3-42, సంపర తాతబ్బయ్య వీధి, మల్లిఖార్జునపేట, విజయవాడ - 520001

2. శ్రీమతి పాణిగ్రాహి ప్రవల్లిక, భర్త : అశ్వనీకుమార్, డి.నెం. 10-3-42, సంపర తాతబ్బయ్య వీధి, మల్లిఖార్జునపేట, విజయవాడ - 520001

1. అయితే, దరఖాస్తుదారు బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల కారణంగా చెల్లించవలసిన అప్పుల రికవరీ చట్టం, 1993 లోని సెక్షన్ 19 కింద మీకు (ప్రతివాదులు 1 నుండి 3 వరకు) వ్యతిరేకముగా ప్రస్తుత మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఉపశమనాలతో పాటుగా అందులో పేర్కొన్న మొత్తాన్ని రికవరీ కోసం ఏర్పాటు చేశారు. పై క్లయిములపై సమాధానం ఇవ్వడానికి ది. 16-05-2023 న ట్రిబ్యునల్ సౌలభ్యం ప్రకారం ఈ ట్రిబ్యునల్ ముందు ఉదయం 10.30 ని॥లకు లేదా ఆ తర్వాత వెంటనే హాజరు కావాలని మరియు వ్రాత పూర్వక స్టేట్‌మెంట్‌ను దాఖలు చేయాలని మీకు ఇందుమూలముగా సమన్లు పంపబడ్డాయి.

2. అప్పీల్ యొక్క నకలు దీనితో జతచేయబడింది. అనుబంధాల కాపీలు కూడా జత చేయబడ్డాయి. ట్రిబ్యునల్ ముందు మీరు హాజరై అనుబంధాన్ని సేకరించవలసిందిగా మీరు నిర్దేశించబడ్డారు.

3. మీరు ఏదైనా పత్రాలను సమర్పించాలని అనుకుంటే, మీరు దానితో పాటు జాబితాతో కూడా ఇవ్వవచ్చు.

4. మీరు వ్యక్తిగతంగా లేదా ప్లీడర్ / న్యాయవాది తగు సూచనల ద్వారా ట్రిబ్యునల్ ముందు హాజరైనప్పుడు మీ నమోదిత చిరునామా మరియు ప్రదర్శన యొక్క మెమోను అందించాలి.

5. డిఫాల్ట్‌గా, ముందు ఇక్కడ పేర్కొన్న రోజున మీ ప్రదర్శన, మీరు లేనప్పుడు విచారణ వినబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

2023, మే 1వ తేదీన ఈ ట్రిబ్యునల్‌కు నా చేతుల మీదుగా మరియు ముద్రతో అందించబడింది.

సమన్లు జారీ చేయడానికి అధికారం కలిగిన అధికారి సంతకం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్టణం

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL

Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 1163 / 2023

BETWEEN:
Union Bank of India, Enikepadu Branch, Krishna District.
Rep. by its Chief Manager **... Applicant**
AND :
Mrs. P. Sai Leela Kumari and another .... Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To
1) Mrs. P. Sai Leela Kumari, W/o. P. Mohana Rao, aged 40 years, House No. 5-52, Kanuru, Krishna Dist.
2) Mr. P. Mohana Rao, S/o. Not Known, aged 40 years, House No. 5-52, Kanuru, Krishna Dist.

1. Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 to 3) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 23-05-2023** to answered the claim.

2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.

3. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.

4. You file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.

5. Take notice that, in default of your appearance on the day mentioned herein before the proceeding will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 29th day of April 2023 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal, Visakhapatnam

బిఫోర్ ది హానరబుల్ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, డోర్ నెం. 31-31-21, శ్రీ నారాయణ భవన్, సాయి బాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్టణం - 530020

O.A. No. 244/2023

అప్పీలుదారు/లు : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) మాచవరం బ్రాంచి, విజయవాడ. రిప్రజెంటెడ్ బై ఛీఫ్ మేనేజర్ ... ధరఖాస్తుదారులు

మరియు

ప్రతివాది/లు : శ్రీ గండు దుర్గాభవాని మరియు ఇతరులు ...ప్రతివాది

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

టు,

1) శ్రీ గండు దుర్గాభవాని, భర్త : జి. లక్ష్మయ్య, వయస్సు : 37 సం॥, డి.నెం. 5-58, ఎన్.హెచ్. రోడ్డు, రామవరప్పాడు, విజయవాడ - 521108

2. శ్రీ గండు లక్ష్మయ్య, తండ్రి : గంగరాజు, డి.నెం. 5-58, ఎన్.హెచ్. రోడ్డు, రామవరప్పాడు, విజయవాడ - 521108

1. అయితే, దరఖాస్తుదారు బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల కారణంగా చెల్లించవలసిన అప్పుల రికవరీ చట్టం, 1993 లోని సెక్షన్ 19 కింద మీకు (ప్రతివాదులు 1 నుండి 3 వరకు) వ్యతిరేకముగా ప్రస్తుత మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఉపశమనాలతో పాటుగా అందులో పేర్కొన్న మొత్తాన్ని రికవరీ కోసం ఏర్పాటు చేశారు. పై క్లయిములపై సమాధానం ఇవ్వడానికి **ది. 26-05-2023** న ట్రిబ్యునల్ సౌలభ్యం ప్రకారం ఈ ట్రిబ్యునల్ ముందు ఉదయం 10.30 ని॥లకు లేదా ఆ తర్వాత వెంటనే హాజరు కావాలని మరియు వ్రాత పూర్వక స్టేట్‌మెంట్‌ను దాఖలు చేయాలని మీకు ఇందుమూలముగా సమన్లు పంపబడ్డాయి.

2. అప్పీల్ యొక్క నకలు దీనితో జతచేయబడింది. అనుబంధాల కాపీలు కూడా జత చేయబడ్డాయి. ట్రిబ్యునల్ ముందు మీరు హాజరై అనుబంధాన్ని సేకరించవలసిందిగా మీరు నిర్దేశించబడ్డారు.

3. మీరు ఏదైనా పత్రాలను సమర్పించాలని అనుకుంటే, మీరు దానితో పాటు జాబితాతో కూడా ఇవ్వవచ్చు.

4. మీరు వ్యక్తిగతంగా లేదా ప్లీడర్ / న్యాయవాది తగు సూచనల ద్వారా ట్రిబ్యునల్ ముందు హాజరైనప్పుడు మీ నమోదిత చిరునామా మరియు ప్రదర్శన యొక్క మెమోను అందించాలి.

5. డిఫాల్ట్‌గా, ముందు ఇక్కడ పేర్కొన్న రోజున మీ ప్రదర్శన, మీరు లేనప్పుడు విచారణ వినబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

2023, ఏప్రియల్ 29వ తేదీన ఈ ట్రిబ్యునల్‌కు నా చేతుల మీదుగా మరియు ముద్రతో అందించబడింది.

సమన్లు జారీ చేయడానికి అధికారం కలిగిన అధికారి సంతకం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్టణం

బిఫోర్ ది హానరబుల్ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, డోర్ నెం. 31-31-21, శ్రీ నారాయణ భవన్, సాయి బాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్టణం - 530020

O.A. No. 122/2023

అప్పీలుదారు/లు : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) మాచవరం బ్రాంచి, విజయవాడ. రిప్రజెంటెడ్ బై ఛీఫ్ మేనేజర్ ... ధరఖాస్తుదారులు

మరియు

ప్రతివాది/లు : శ్రీమతి జి. వెంకటరమణమ్మ మరియు ఇతరులు ... ప్రతివాది

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

టు,

1) శ్రీమతి జి. వెంకటరమణమ్మ, భర్త : జి. లక్ష్మి నరసింహారెడ్డి, డి.నెం. 6-223/1-1, శ్రీ లక్ష్మి నాగ సాయి రెసిడెన్సీ, బడేవారివీధి, రామవరప్పాడు, విజయవాడ - 521108.

2. శ్రీ జి. లక్ష్మి నరసింహారెడ్డి, డి.నెం. 6-223/1-1, శ్రీ లక్ష్మి నాగ సాయి రెసిడెన్సీ, కోలవారి వీధి, రామవరప్పాడు, విజయవాడ - 521108.

1. అయితే, దరఖాస్తుదారు బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల కారణంగా చెల్లించవలసిన అప్పుల రికవరీ చట్టం, 1993 లోని సెక్షన్ 19 కింద మీకు (ప్రతివాదులు 1 నుండి 3 వరకు) వ్యతిరేకముగా ప్రస్తుత మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఉపశమనాలతో పాటుగా అందులో పేర్కొన్న మొత్తాన్ని రికవరీ కోసం ఏర్పాటు చేశారు. పై క్లయిములపై సమాధానం ఇవ్వడానికి **ది. 18-05-2023** న ట్రిబ్యునల్ సౌలభ్యం ప్రకారం ఈ ట్రిబ్యునల్ ముందు ఉదయం 10.30 ని॥లకు లేదా ఆ తర్వాత వెంటనే హాజరు కావాలని మరియు వ్రాత పూర్వక స్టేట్‌మెంట్‌ను దాఖలు చేయాలని మీకు ఇందుమూలముగా సమన్లు పంపబడ్డాయి.

2. అప్పీల్ యొక్క నకలు దీనితో జతచేయబడింది. అనుబంధాల కాపీలు కూడా జత చేయబడ్డాయి. ట్రిబ్యునల్ ముందు మీరు హాజరై అనుబంధాన్ని సేకరించవలసిందిగా మీరు నిర్దేశించబడ్డారు.

3. మీరు ఏదైనా పత్రాలను సమర్పించాలని అనుకుంటే, మీరు దానితో పాటు జాబితాతో కూడా ఇవ్వవచ్చు.

4. మీరు వ్యక్తిగతంగా లేదా ప్లీడర్ / న్యాయవాది తగు సూచనల ద్వారా ట్రిబ్యునల్ ముందు హాజరైనప్పుడు మీ నమోదిత చిరునామా మరియు ప్రదర్శన యొక్క మెమోను అందించాలి.

5. డిఫాల్ట్‌గా, ముందు ఇక్కడ పేర్కొన్న రోజున మీ ప్రదర్శన, మీరు లేనప్పుడు విచారణ వినబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

2023, ఏప్రియల్ 29వ తేదీన ఈ ట్రిబ్యునల్‌కు నా చేతుల మీదుగా మరియు ముద్రతో అందించబడింది.

సమన్లు జారీ చేయడానికి అధికారం కలిగిన అధికారి సంతకం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్టణం

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - చోడవరం (అనకాపల్లి జిల్లా)

అనకాపల్లి జిల్లా చోడవరం పంచాయతీ గ్రామానికి చెందిన పొట్నూరి హరి (39) అనే వ్యక్తి గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి ఆర్థికంగా నష్టపోవడంతో అప్పులు భారం అధికమై గురువారం రేవళ్లు వెళ్లే మార్గ మధ్యలో ఉన్న మామిడి తోటలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

వాటా ముందుగా చెల్లించాల్సిందే

- ఇప్పటికీ ఖరారవని కంది విత్తన ధర
- విత్తన రిజిస్ట్రేషన్లు మొదలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



ఖరీఫ్ సాగుకు సంబంధించి వేరుశనగ సబ్సిడీ విత్తన పంపిణీకి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఆయా గ్రామాల పరిధిలోని రైతుభరోసా కేంద్రాల్లో విత్తనం అవసరమైన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే రైతులు తమ వాటా డబ్బులు ముందుగానే రైతు భరోసా కేంద్రాల్లో జమ చేయాల్సి ఉంటుంది. గతంలో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటుకాక ముందు విత్తన పంపిణీ సమయంలోనే రైతులు వారి వాటా డబ్బులు చెల్లించి విత్తనం తీసుకునే వారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విత్తన పంపిణీ ప్రక్రియ మొత్తాన్ని మార్చివేసింది. రైతుభరోసా కేంద్రాల్లో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని తమ వాటా డబ్బులు ముందుగా చెల్లిస్తే గ్రామ పరిధిలోనే విత్తనాన్ని రైతులకు అందజేయడం జరుగుతోంది. ఇప్పుడు కూడా అదే పద్ధతిన పంపిణీ చేపట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రైతుభరోసా కేంద్రాల వారీగా డిమాండ్‌ను అంచనా వేసి కేటాయింపులను అధికారులు పూర్తి చేశారు. కె-6, కదిరి లేపాక్షి 1812 రకం రెండు రకాలు పంపిణీ చేపట్టనున్నారు. కె-6 సేకరణ ధర కిలో రూ.93 కాగా సబ్సిడీ 40 శాతం ప్రభుత్వమిస్తోంది. దీని ప్రకారం కిలోకు రైతు రూ.55.80 చొప్పున తన వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. ఇక కదిరి, లేపాక్షి రకం సేకరణ ధర రూ.83 కాగా సబ్సిడీ 40 శాతం ప్రకారం రైతు తన వాటాగా కిలోకు రూ.49.80 చొప్పున ముందుగా రైతు భరోసా కేంద్రంలో చెల్లించాలి. 30 కిలోల బస్తా అర ఎకరాలోపు ఉంటే ఒకటి, అర ఎకరం నుంచి ఒక ఎకరా వరకు ఉంటే రెండు బస్తాలు, ఆపైన ఎంతున్నా మూడు బస్తాలు మాత్రమే గరిష్టంగా ఒక్కో రైతుకు ఇవ్వడం జరుగుతుంది. అనంతపురం జిల్లాకు సంబంధించి 78450 క్వింటాళ్ల విత్తనాన్ని కేటాయించారు. ఈ స్టాకును సేకరించే పనిని ఏపీసీడ్స్ చేపడుతోంది.

ఇప్పటి వరకు 300 క్వింటాళ్లు పొజిషన్

అనంతపురం జిల్లాలో ఇప్పటి వరకు 300 క్వింటాళు మాత్రమే పొజిషనింగ్ ఉంది. అది కూడా నాలుగు రైతు భరోసా కేంద్రాల పరిధిలోనే స్టాకుంది. బ్రహ్మసముద్రం, రాప్తాడు మండలాల పరిధిలోని నాలుగు రైతుభరోసా కేంద్రాల్లో ఈ స్టాకుంది. తక్కిన చోట ఇంకా స్టాకు రావాల్సి ఉంది. ప్రభుత్వం గత వారంలోనే విత్తన సేకరణ, సబ్సిడీ ధరలను నిర్ధారించింది. దీంతో సేకరణ ప్రక్రియ కూడా ఆలస్యంగానే ప్రారంభమైంది. గతంలో 'మన విత్తనం సొంత విత్తనం' కూడా లేకపోవడంతో పూర్తిగా బయట నుంచి విత్తన సేకరణ చేపట్టింది. టెండర్లు కూడా ఖరారై ఉండటంతో ప్రయివేటు సంస్థల చేత మొత్తం విత్తన సేకరణ చేపట్టింది ఉంది.

కంది, ఆముదం ఇంకా లేనట్టే

జిల్లాలో వేరుశనగతోపాటు అంతర పంటగానూ, పూర్తి పంటగానూ ఖరీఫ్ కాలంలో కంది, ఆముదం పంటలు సాగు పెరిగింది. సాధారణంగా అయితే వేరుశనగతోపాటు ఈ విత్తనాలు పంపిణీ చేస్తే రైతుకు ప్రయోజనకరంగా ఉంటుంది. కంది ధరను ఇంత వరకు ప్రభుత్వం నిర్ణయించలేదు. దీంతో పంపిణీ జాప్యం జరిగే అవకాశముంది. కేటాయింపులు మాత్రం అనంతపురం జిల్లాకు 4300 క్వింటాళ్లు జరిపారు. ఆముదం పంటకు ప్రభుత్వం సబ్సిడీతో ఇవ్వదు. బహిరంగ మార్కెట్ ప్రకారమే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ విత్తనాలతోపాటు పంపిణీ చేస్తే రైతులు ఒకేసారి కొనుగోలు చేసేందుకు వీలుంటుంది. రైతుల నుంచి డిమాండ్ వస్తే అప్పుడు ఆముదం విత్తనాన్ని తెప్పిస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రానాయక్ తెలిపారు.

5.2 కేజీల బంగారం స్వాధీనం

- నలుగురు అరెస్టు- రెండు కార్లు సీజ్

ప్రజాశక్తి - దొరవారిసత్రం (తిరుపతి)



ఎలాంటి బిల్లులు, అనుమతులు లేకుండా చెన్నై నుండి పల్నాడు జిల్లా నరసరావుపేటకు 5.2 కేజీల బంగారు బిస్కెట్లను కారులో తీసుకెళ్తున్న నలుగురు వ్యక్తులను తల్లంపాడు టోల్ ప్లాజా వద్ద పోలీసు వారు పట్టుకున్నారు. నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి రాజగోపాల్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నాయుడుపేట సిఐ సోమయ్య, సూళ్లూరుపేట సిఐ వెంకటేశ్వర్లురెడ్డి, దొరవారిసత్రం ఎస్సై తిరుమలరావు, తడ ఎస్సై శ్రీనివాసరెడ్డి లు తల్లంపాడు టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తూ ఉండగా రెండు కార్లలో ఎలాంటి బిల్లులు, అనుమతులు లేకుండా 2.5 కోట్లు విలువచేసే 5.2 కేజీలు బంగారు బిస్కెట్లను గుర్తించి నలుగురు వ్యక్తులను, బంగారు బిస్కెట్లను రెండు కార్లను స్వాధీనపరుచుకున్నారు. ఈ నలుగురు వ్యక్తులు పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన వెంకట్ సుమంత్, దిలీప్ వెంకట్, సాయికుమార్, రాజులుగా గుర్తించి వారిని అరెస్టు చేసి కోర్టుకి పంపుతున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి, పట్టుబడిన బంగారాన్ని కస్టమ్స్ అధికారులకు అప్పగించనున్నట్లు చెప్పారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

తేది: 09.05.2023, ఇ-టెండర్ నోటీసు నం.: 09-2023, PUB/0483

భారత రాష్ట్రపతి మరియు సీనియర్ డివిజనల్ ఇంజనీర్/కోర్డినేషన్/గుంతకల్లు తరపున దిగువ పేర్కొన్న పనుల కోసం తాత్కాలిక బాధ్యతలు స్వీకరించేందుకు ఇ-టెండర్‌లు ఆహ్వానించడమైనది.

ముగింపు తేది మరియు సమయం : 05.06.2023, 15.00 గం. వద్ద

క్ర.సం.: 01. టెండర్ నం.: ఇఎన్‌జిజి-జిటిఎల్-వెస్ట్-1386, **పని వివరణ : ఎస్‌డబ్ల్యూ-1 జివై-**డిఎమ్ఎమ్ సెక్షన్: ఎడిఇఎన్/ఎటిపి సబ్ డివిజన్‌లో వంతెన రక్షిత మరియు వంతెనకు మరమత్తు పనులు. **ఎస్‌డబ్ల్యూ-2 :** డిఎమ్ఎమ్-పిఎఎమ్ సెక్షన్: తానకల్లు మరియు ములకచెరువు స్టేషన్ల మధ్య 95/9-96/4 కి.మీ (ఎస్ఎల్) వద్ద వరదలు/ఉల్లంఘనల కారణంగా దెబ్బతిన్న ట్రాక్‌ల ఒడ్డు రక్షణకు వాలు మరమతులు. **ప్రకటన విలువ రూ.లో: 1,68,12,916.70/-,** ధరావత్తు **డిపాజిట్ మొత్తం రూ.లో: 2,34,100.00/-.**

బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరాల కొరకు **http://ireps.gov.in** లాగిన్ అవ్వండి.

సవరణ ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

తేది: 09.05.2023, నం.జి/డబ్ల్యూ.496/టిసి/ఇ-నోటీసు-09-2023

A0682 డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్ గుంతకల్లు.

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

230 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి -పెదబయలు రూరల్ (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలోని రూడకోట జంక్షన్ వద్ద ఎస్ఐ పి.మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎపిఎస్‌పి పోలీసులతో కలిపి స్థానిక పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 230 కిలోల గంజాయి పట్టుబడింది. ముందస్తుగా అందిన పక్కా సమాచారం మేరకు తనిఖీలు చేయగా, జామిగూడ, కుమడ వైపు నుంచి ఎపి30 టిసి2330 నెంబరు గల ఆటో వస్తుండగా, అనుమానంతో పోలీస్ సిబ్బంది వాహనాన్ని తనిఖీ చేయగా, ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించారు. వెంబడించి వారిని పట్టుకున్న పోలీసులు, తర్వాత ఆటో తనిఖీ చేయగా 230 కిలలో గంజాయి పట్టుబడింది. ఒడిశా సరిహద్దు బెజ్జంగి నుంచి కొనుగోలు చేసి విశాఖపట్నం గంజాయిని తీసుకెళు తున్నట్లు నిందితులు అంగీకరించారు. ఈ మేరకు జి.మాడుగుల మండలం, పికె.పల్లి పంచాయతీ కొత్తఊరుకు చెందిన కొర్ర ప్రసాద్, గన్నేరుపుట్టు గ్రామానికి చెందిన సూరిబాబులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఎస్ఐ మనోజ్‌కుమార్ తెలిపారు.

బటన్ సరిగా నొక్కలేదేమో!

- 45రోజులు దాటినా కానరాని ఆసరా
- డ్వాక్రా సంఘాలకు కడగండ్లు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి/రేగిడి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఆసరా పథకం డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమకాకపోవడంతో డ్వాక్రా సంఘాల మహిళలకు ఎదురుచూపులే మిగులుతున్నాయి. 45 రోజులు దాటినా మహిళల అకౌంట్లలో డబ్బులు జమ కాకపోవడంతో జగన్ మోహన్‌రెడ్డి సరిగా బటన్ నొక్కలేదేమోనని మహిళలు విమర్శిస్తున్నారు. మరోవైపు ఆసరా డబ్బులు తమ అకౌంట్లలో ఎప్పుడుపడతాయోనని ఎదురు చూస్తున్నారు. అసలు డబ్బులు వస్తాయో రావోనని మరికొందరు ఆందోళన చెందుతున్నారు.

అధికారంలోకి వస్తే స్వయం సహాయక సంఘాల రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికలకు ముందు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అధికారంలోకి వచ్చాక 2019 ఏప్రిల్ 11వ తేది నాటికి ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యుల రుణ బకాయి నగదును నాలుగు విడతల్లో తిరిగి సభ్యుల ఖాతాల్లో జమచేస్తామని చెప్పారు. మూడో విడతగా జిల్లాలో 36,463 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.251.30 కోట్లు అందజేయాల్సి ఉంది. దీనికి సంబంధించిన రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాన్ని మార్చి 25న సిఎం జగన్మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా కేంద్రంలో బటన్ నొక్కి ప్రారంభించారు. దీనిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు సుమారు పది రోజులపాటు మండల కేంద్రాల్లో నిర్వహించిన సభలు నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులను బలవంతంగా తీసుకెళ్లి వైఎస్ఆర్ ఆసరా వేడుకలు నిర్వహించారు. తీరా సిఎం సిఎం బటన్ నొక్కి 45 రోజులు దాటినా ఇప్పటికీ వందలాది గ్రూపుల్లోని వేలాది మంది సభ్యుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని మండలాల్లోని బాధితులు ఉన్నారు. ఇంతకీ ప్రభుత్వం వద్ద డబ్బులు లేవా? లేక ఉద్దేశపూర్వకంగా తాత్సారం చేస్తుందా? అంటూ ప్రజానీకం సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

రేగిడి మండలంలో 39 గ్రామపంచాయతీల్లో 66 గ్రామాలు ఉన్నాయి. 1408 గ్రామ మహిళా సంఘాలు ఉన్నాయి.. వీరికి ఆసరా పథకంలో భాగంగా రూ.10 కోట్ల 32 లక్షలు మంజూరయ్యాయి. 1408 గ్రామ మహిళా సంఘాలకుగాను 1074 సంఘాలకు డబ్బులు జమయ్యాయి. మిగిలిన 334 సంఘాలకు పూర్తిగా జమకాలేదు. కొన్ని సంఘాలకు జమ కావడంతో మరికొన్ని సంఘాలకు జమ కాకపోవటంతో మహిళల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి.

ఆసరా రాలేదు..

ఆసరా పథకం మూడో విడత ఇంతవరకు రాలేదు. వాటి కోసం రోజూ తిరుగుతున్నాం. ఆ డబ్బులు రాకపోతే బ్యాంకు రుణం తీరదు. డబ్బులు కట్టకపోతే బ్యాంకు వాళు పీడిస్తారు. ఇన్ని రోజులైనా ఎందుకు ఇవ్వడం లేదో తెలియడం లేదు.

దువ్వి చిన్నమ్మి, సంకిలి గ్రామం

వైసిపి వారికే ఇస్తున్నారు

ఆసరా పథకం వైసిపికి చెందిన మహిళలకే ఇస్తున్నారు. ఈ పథకం లబ్ధిదారులకు పూర్తిగా అందడం లేదు. 2నెలలు అయినా ఇంతవరకు రాలేదు. ఈ పథకం ఒకరికి వస్తే మరొకరికి రావడం లేదు.

జయమ్మ, రేగిడి గ్రామం

HDFC BANK We understand your world

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

40-5-4ఎ, 3వ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, టిక్కిల్ రోడ్, విజయవాడ-520010.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద.

[illegible]

... బకాయిలను తిరిగి చెల్లించుటకు పై చట్టం యొక్క యు/ఎస్ సెక్షన్ 13(2) క్రింద ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, బ్యాంకు పై చట్టం యొక్క యు/ఎస్ సెక్షన్ 13(4) క్రింది హక్కుల్లో ఏవేని లేదా అన్ని అధికారాలను వినియోగిస్తుంది. పై చట్టం యొక్క సెక్షన్ 13(13) యొక్క నియమాల ప్రకారం మీరు పై సదరు సెక్యూర్డ్ అసెట్స్ ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా మీరు బదిలీచేయలేరని, కూడా మీ దృష్టికి తేవడమైనది.

ప్రదేశం: విజయవాడ
తేది: 12.05.2023
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరఫున, అధీకృత అధికారి.

రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

- పట్టపగలే యథేచ్ఛగా రవాణా
- చోద్యం చూస్తున్న సెబ్, పోలీస్, రెవెన్యూ అధికారులు
- లబోదిబోమంటున్న రైతులు

ప్రజాశక్తి-హిందూపురం (సత్యసాయి జిల్లా)

హిందూపురం మండల పరిధిలోని బీరేపల్లి పంచాయతీ సెక్రటరీ విజయ్ అనే వ్యక్తికి సంతకాలు చేసి మలుగూరు నుంచి పూలకుంటకు ఇసుక తరలింపునకు అనుమతులు ఇచ్చారు. ఈ లేఖను చూపి హిందూపురం సమీపంలోని పెన్నానది నుంచి ఇసుకను తరలిస్తున్నారు. ఇదంతా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోంది. అనుమతుల లేఖ పొందిన వ్యక్తి అధికార పార్టీ జెడ్‌పిటిసి సోదరుని కుమారుడు, వైసిపి నాయకుడు కావడం గమనార్హం. బీరేపల్లి పంచాయతీ సెక్రటరీ సంతకంతో విజయ్ తీసుకున్న లేఖతో ఏకంగా పెన్ననదిలో ప్రతి రోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లను పెట్టి పట్టణంలోని హౌసింగ్ బోర్డు, టీచర్స్ కాలనీ తదితర ప్రాంతాలకు ఇసుకను సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణా కోసమే బేవినహళ్లి, సడ్లపల్లి ప్రాంతాల్లో పదుల సంఖ్యలో అక్రమ ఇసుక వ్యాపారులు ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. వీరందరూ పగలు అనుమతులు పేరుతో, రాత్రి అనుమతులు లేకుండానే 24 గంటలూ ఇసుకను పెన్నానది నుంచి అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

వైసిపి అధికారంలో మరింత దోపిడీ

వైసిపి అధికారంలోకి వచ్చాక హిందూపురం నియోజకవర్గంలో ఇసుక మాఫియా మరింత రెచ్చిపోతోంది. ఇసుక మాఫియాను అరికట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ విధానాన్ని తీసుకువచ్చింది. ఇసుక అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఇసుక బుక్ చేసుకుని, ప్రభుత్వం సూచించిన వాహనంలో తీసుకుపోవాల్సి ఉంది. దీంతో ప్రభుత్వానికి ఆదాయంతో పాటు అవసరం ఉన్నా వారికి ఇసుకను అందించడానికి అవకాశం ఉంది. హిందూపురం మండలంలో ఇసుక అక్రమార్జనే ధ్యేయంగా అలవాటు పడిన కొందరు రాత్రీపగలూ అన్న తేడా లేకుండా పెన్నానదిలో ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. పట్టణమే కాకుండా, పక్కన ఉన్న కర్నాటక రాష్ట్రనికి సైతం ఇసుకను తరలించి కోట్లు సంపాదిస్తున్నారు. అక్రమార్కుల పరిస్థితి ఇలా ఉంటే సామాన్యులు మాత్రం ఇసుకదొరక్క నానావస్థలు పడుతున్నారు. ఇంటికోసం ఇసుకను తరలిస్తే సెబ్, ఫోలీస్ అధికారులు టక్కున దాడులు చేసి వారిపై జరిమానాలు విధిస్తున్నారు. అధికార పార్టీ నేతలు పట్టపగలే దర్జాగ ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదు. అక్రమ ఇసుక రవాణా గురించి ఆయా ప్రాంత రైతులు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకుండా మరింత ఎక్కువ మాముళ్లు తీసుకుని వెళ్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

పడిపోతున్న భూగర్భ జలాలు

గతంలో ఇసుక వ్యాపారులు పెన్నానదిలో ఉన్న ఇసుకను పూర్తిగా కనమరుగు చేశారు. రెండు సంవత్సరాలుగ కురుస్తున్న వర్షాలతో పెన్నా ఏరు బాగా పారింది. దీంతో ఇసుక ఎక్కువగా చేరింది. దీంతో భూగర్భ జలాలు పెరిగి, రైతుల బోరు బావుల్లో నీళ్ల సంవృద్ధిగా చేరాయి. ఈ పరిస్థితి ఎక్కువ రోజులు ఉండకనే అక్రమ ఇసుక రవాణాతో మళ్లీ భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం నెలకొంది. బోరుబావి తవ్విస్తే నీరు పడడమే కష్టంగా ఉంది. హిందూపురం పరిసర ప్రాంతాల్లో దాదాపు 1200 అడుగులు బోరు వేసినా నీరు పడని పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో పంటల సాగు కోసం రైతులు బోరుబావులు తవ్విస్తే అప్పులపాలు అవుతున్నారు. పెన్నానదిలో ఇసుకను అక్రమంగా తరలించడమే ఈ పరిస్థితికి కారణం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు రైతుల ఇబ్బందులను గుర్తించి పెన్నా నదీ పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (TATA)

రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిసుల బిజినెస్ పార్కు, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచి చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూలు 9(1) ప్రకారం)

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

ఇందుమూలంగా యావద్మందికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు/లేదా సహ-రుణగ్రహీతకు, లేదా వారి చట్టబద్ధ వారసులు/ప్రతినిధులకు (రుణగ్రహీతలు)కు ప్రత్యేకించి ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)**కు తాకట్టుపెట్టబడినది, టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినవి, వాటిని దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన **29.05.2023**న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకం యొక్క ఏవేని వాయిదా/కొనసాగకపోవుట యొక్క కారణంలో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని సదరు **29.05.2023**న **మ.2.00గం.లకు ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు యొక్క డిమాండ్ డ్రాఫ్టు కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను బ్రాంచి చిరునామా: **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,** డోర్ నం.54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గలేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద **27.05.2023**న లేదా ముందుగా సా.5.00గం.లలోగా అధీకృత అధికారికి దాఖలుచేయవలెను.

ఇందు దిగువ వివరించిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అది అక్కడనే" షరతు పై సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి విక్రయించబడుతుంది.

క్ర. సం.	రుణ ఖాతా నం.& బ్రాంచి	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
3	10391127 & TCHI N0453000 100062186	శ్రీమతి దుంపల తులసి చలనకుమారి (రుణగ్రహీత) శ్రీ దుంపల లక్ష్మణ రావు (సహ-రుణగ్రహీతలు)	Rs.23,75,442/- & 12.01.2022	రూ.10,90,000/- (రూపాయలు పది లక్షల తొంబై వేలు మాత్రమే)	రూ.1,09,000/- (రూపాయలు ఒక లక్ష తొమ్మిది వేలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: షెడ్యూలు-ఎ: కృష్ణా జిల్లా, జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ ఈస్ట్, గునడాలా ఎస్ఆర్ఒ, విజయవాడ రూరల్ మండలం, నిడమనూరు గ్రామ పంచాయతి & గ్రామం, ఆర్ఎస్ నం.190/8, 193/1, సైటు విస్తీర్ణం 435-55చ.గ.లు, సరిహద్దులు: **తూర్పు:** బి. సాంబశివ రావు ఆస్తి, **దక్షిణం:** వి. కన్నయ్య ఆస్తి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** ప్రమీళ రాణి ఆస్తి. ఈ సరిహద్దుల్లో 435-55చ.గ.లు లేదా 364.16చ.మీ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 36-00చ.గ.లు లేదా 30-09చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగం. **షెడ్యూలు-బి:** పై పేర్కొన్న పూర్తి ఎ షెడ్యూలు ఆస్తి "పుల్లమ్మ ఎంక్లేవ్" పేరున గల అపార్టుమెంట్స్ నిర్మాణంలో డోర్ నం.7-107, అసెస్మెంట్ నం.1812, 2వ అంతస్తులో ఫ్లాట్ నం.301. మరియు సరిహద్దులు: **తూర్పు:** ఫ్లాట్ నం.302, **దక్షిణం:** మెట్లు& ఉమ్మడి కారిడార్, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** మెట్లు & ఉమ్మడి కారిడార్, ఈ పై సరిహద్దుల్లో దానిపై అన్ని ఈసిమెంట్స్ హక్కులతోపాటు, మెట్లు, లిఫ్టు, నీరు, డ్రైనేజి వంటి ఉమ్మడి సదుపాయాలలో ఉమ్మడి హక్కులతోపాటు పార్కింగ్, అన్ని వసతులు, ఫిక్షర్స్, ఫిట్టింగ్స్ మరియు 50చ.అ.ల ఉమ్మడి ఏరియా, 777చ.అ.ల విస్తీర్ణపు ఫ్లింత్ ఏరియా, 2వ అంతస్తులోని ఫ్లాట్ నం.301.

క్ర. సం.	రుణ ఖాతా నం.& బ్రాంచి	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
4	9115344 & 9675408	శ్రీ మహ్మద్ రియాజ్ బాషా, శ్రీమతి కరీమున్నీస మహ్మద్	లోన్ నం.9115344 క్రింద చెల్లించాల్సిన బకాయి **రూ.11,08,883/-** (రూపాయలు పదకొండు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై మూడు మాత్రమే) & లోన్ నం.9675408 క్రింద **రూ.6,46,338/-** (రూపాయలు ఆరు లక్షల నలభై ఆరు వేల మూడు వందల ముప్పై ఎనిమిది మాత్రమే). మీ చేత అనగా., పూర్తి మొత్తాలు **రూ.17,55,221/-** (రూపాయలు పదిహేడు లక్షల యాభై ఐదు వేల రెండు వందల ఇరువై ఒకటి మాత్రమే) & **07.05.2021**	రూ. 15,62,000/- (రూపాయలు పదిహేను లక్షల అరవై రెండు వేలు మాత్రమే)	రూ. 1,56,200/- (రూపాయలు ఒక లక్షల యాభై ఆరు వేల రెండు వందలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: షెడ్యూలు-ఎ: కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామ పంచాయతి, ఆర్ఎస్ నం.126/2ఎ, పాత అసెస్మెంట్ నం.2627, కొత్త అసెస్మెంట్ నం.571, సైటు విస్తీర్ణం 407చ.గ.లు సరిహద్దులు: **తూర్పు:** కె. సాంబశివ రావు & ఇతరుల ఆస్తి 50-9' అ.లు, **దక్షిణం:** 16-6అ.ల వెడల్పు పంచాయతి రోడ్ 72-0'అ.లు, **పడమర:** ఎన్. మంగయ్య నాయుడు ఆస్తి 53-0'అ.లు, **ఉత్తరం:** యు. సత్యవాణి ఆస్తి 69-3'అ.లు, ఈ సరిహద్దుల మధ్య పూర్తి విస్తీర్ణం 407చ.గ.లు లేదా 340.304చ.మీ.లకుగాను 25.43చ.గ.లు లేదా 21.26చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని ఉమ్మడి భాగం.
షెడ్యూలు-బి: పై పేర్కొన్న పూర్తి ఎ-షెడ్యూలులో "పవనపుత్ర ఎంక్లేవ్" పేరున నిర్మించిన అపార్టుమెంట్స్‌లో 3వ అంతస్తులోని ఫ్లాట్ నం.టిఎఫ్-4. సరిహద్దులు: **తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** టిఎఫ్-2 మరియు టిఎఫ్-4 మధ్య ఉమ్మడి గోడ, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై, ఈ పై సరిహద్దుల మధ్య దానిపై అన్ని ఈసిమెంట్ హక్కులతోపాటు, మెట్లు, లిఫ్టు, నీరు, డ్రైనేజీవంటి ఉమ్మడి సదుపాయాలులో ఉమ్మడి హక్కులతోపాటు అన్ని వసతులు, ఫిక్షర్స్, ఫిటింగ్స్‌తో 760చ.అ.ల ఫ్లింత్ ఏరియా, 20చ.అ.ల ఉమ్మడి ఏరియా, 20చ.అ.ల టూవీలర్ పార్కింగ్‌తో ఫ్లాట్ నం.టిఎఫ్-4.

క్ర. సం.	రుణ ఖాతా నం.& బ్రాంచి	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
5.	10056428	శ్రీ బల్లి వికాస్, (రుణగ్రహీత) శ్రీ బల్లి నాగేశ్వర రావు (సహ-రుణగ్రహీత)	రూ.23,28,905/- (రూపాయలు ఇరువై మూడు లక్షల ఇరువై ఎనిమిది వేల తొమ్మిది వందల ఐదు మాత్రమే) & 27.04.2021.	రూ.15,00,000/- (రూపాయలు పదిహేను లక్షలు మాత్రమే)	రూ.1,50,000/- (రూపాయలు ఒక లక్షల యాభై వేలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: షెడ్యూలు- పతంగులూరు గ్రామం& గ్రామపంచాయతీ, ఆర్.ఎస్.నం.125/2, సబ్ డివిజన్ తరువాత ఆర్.ఎస్.నం.125/2సి, డోర్ నం.1-153/ఎ, ఎస్‌సి స్ట్రీట్, రెడ్డిపాలెం మండలం, ఎస్ఆర్ఒ మైలవరం-521230, కృష్ణా జిల్లా, ఏ.పి. విస్తీర్ణం ఎక.0.33సెంట్లకుగాను ఎక.0.14సెంట్లు, అన్ని ఈసిమెంట్ హక్కులుతోపాటు ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్‌తో గ్రౌండ్& మొదటి అంతస్తులు. **ఐటెం నం.-1:** 150చ.గ.ల విస్తీర్ణం, సరిహద్దులు: **తూర్పు:** డ్రైనేజి కాలువ, **దక్షిణం:** బల్లి ఫ్రాన్సిస్ & ఇతరుల ఆస్తి, **పడమర:** బస్ షెల్టర్, **ఉత్తరం:** పిఎన్‌జిఎస్‌వై రోడ్, **ఐటెం నం.-2:** 150 విస్తీర్ణం, సరిహద్దులు: **తూర్పు:** ఆరెటమ్మ కాలువ, **దక్షిణం:** పిఎన్‌జిఎస్‌వై రోడ్, **పడమర:** కోల్సు కోనమ్మ ల్యాండ్, **ఉత్తరం:** మిక్కిలి జాన్ ల్యాండ్, **ఐటెం నం.1 మరియు 2:** మొత్తం 300గజాల సైటుతో దానిపై ప్రతిపాదిత నిర్మానము.

క్ర. సం.	రుణ ఖాతా నం.& బ్రాంచి	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
7.	10147431	శ్రీ ఏవూరి నాగరాజు (రుణగ్రహీత) శ్రీమతి ఏవూరి ఇంద్రజా (సహ-రుణగ్రహీత)	Rs.39,44,870/- & 23.09.2021	రూ.14,60,000/- (రూపాయలు పద్నాలుగు లక్షల అరవై వేలు మాత్రమే)	రూ.1,46,000/- (రూపాయలు ఒక లక్ష నలభై ఆరు వేలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట్ సబ్-రిజిస్ట్రార్, సుబ్బయ్య గూడెం గ్రామ పంచాయతి మరియు గ్రామం, వద్ద ఆర్.ఎస్.నం.35/2ఎ1ఎ, 35/2ఎ1బి, 35/2సి1, ఎపిసిఆర్‌డిఎ విజయవాడ వారిచే ఆమోదించబడిన లేఔట్ ఎల్.పి.నం.53/2016, లేఔట్ ప్లాన్ ప్లాట్ నం.203, విస్తీర్ణం 200చ.గ.లు ప్లాట్ నం.204, విస్తీర్ణం 150చ.గ.లు ప్లాట్ నం.211 విస్తీర్ణం 150చ.గ.లు ప్లాట్ నం.212 విస్తీర్ణం 200చ.గ.లు మొత్తం 04 ఒపెన్ ప్లాట్లు విస్తీర్ణం 700చ.గ.లు, సరిహద్దులు: **తూర్పు:** 40-0అ.ల వెడల్పు రోడ్డు 70-0'అ.లు, **దక్షిణం:** 40-0అ.ల వెడల్పు రోడ్డు 90-0'అ.లు, **పడమర:** 40-0అ.ల వెడల్పు రోడ్డు 70-0'అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నం.205 & 210, 90-0'అ.లు, సదరు సరిహద్దుల్లో 700చ.గ.లు లేదా 585.29చ.మీ.ల విస్తీర్ణం ఖాళీ సైటు అన్ని ఈసిమెంటు హక్కులతోసహా.

క్ర. సం.	రుణ ఖాతా నం.& బ్రాంచి	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
8.	10229198	శ్రీ కొలగాని యోడుకొండలు (రుణగ్రహీత) శ్రీమతి కొలగాని వీర రాఘమ్మ (సహ-రుణగ్రహీత)	Rs.12,70,441/- & 16.11.2021	రూ.5,75,000/- (రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఐదు వేలు మాత్రమే)	రూ.57,500/- (రూపాయలు యాభై ఏడు వేల ఐదు వందలు మాత్రమే)	భౌతికం

స్తిరాస్తి వివరణ: క్రిష్నా జిల్లా, జగ్గయ్యేపేట సబు-రిజిస్ట్రారు, సుబ్బయ్య గూడెం గ్రామ పంచాయతి మరియు గ్రామం, ఆరు.ఎసు నం.35/2ఎ1ఎ, 35/2ఎ1బి, 35/2సి1లో, ఎపిసిఆరుడిఎ విజయవాడ వారిచే ఆమోదించబడిన లేఔటు ఎలు పి నం.53/2016, లేఔటు ప్లాను ప్లాటు నం.207, విస్తీర్ణం 248.75చ.గ.లు సరిహద్దులు: **తూర్పు:** ప్లాటు నం.208, **దక్షిణం:** ప్లాటు నం.206, **పడమర:** 40-0అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల ఆస్తి. ఈ సదరు సరిహద్దుల్లో 248.75చ.గ.లు లేదా 207.97చ.మీ.ల ఖాళీ సైటుతోపాటు అన్ని ఈసిమెంట్ హక్కులతోసహా.

క్ర. సం.	రుణ ఖాతా నం.& బ్రాంచి	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
9.	10390190	శ్రీ బోడెపుడి నాగేశ్ (రుణగ్రహీత) శ్రీమతి బోడెపుడి భారతి (సహ-రుణగ్రహీత)	Rs.22,30,210/- & 19.03.2020	రూ.8,90,000/- (రూపాయలు ఎనిమిది లక్షల తొంబై వేలు మాత్రమే)	రూ.89,000/- (రూపాయలు ఎనభై తొమ్మిది వేలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: గుంటూరు జిల్లా, నర్సారావుపేట్ రెవెన్యూ డిస్ట్రిక్ట్, అమరావతి ఎస్ఆర్ఓ, దిడుగు గ్రామం వద్దగల డోర్ నం.116-3, విస్తీర్ణం ఎక.1-83సెంట్లు మరియు డోర్ నం.116-1 విస్తీర్ణం ఎక.0-57 సెంట్లు, మొత్తం ఎక.2-40సెంట్లు ల్యాండ్‌ను ఇంటి స్థలాలుగా విభజించి హరిత ఇన్‌ఫ్రా& డెవపర్స్ ఫేజ్-1లో ఏదైతే ఎపిసిఆర్‌డిఎ చేత ప్లాను ఆమోదించబడినది ఎల్.పి.నం.20/2018/జిఎన్‌టి, ఒకటైన అట్టి ప్లాట్ నం.4, విస్తీర్ణం 345చ.గ.లు సరిహద్దులు: **తూర్పు:** లేఔట్ ప్లాన్ ఖాళీ సైటు 46-0"అ.లు, **దక్షిణం:** గంగిరెడ్డి రామి రెడ్డి ఆస్తి 62-2"అ.లు, **పడమర:** 60-అ.ల వెడల్పు సర్కారు డొంక 47-3" అ.లు, **ఉత్తరం:** లేఔట్ ప్లాట్ ప్లాట్ నం.03, 72-10"అ.లు, ఈ నాలుగు సరిహద్దుల్లో ప్లాట్ నం.4 విస్తీర్ణం 345చ.గ.లు లేదా 288.42చ.మీ.ల సైటు.

క్ర. సం.	రుణ ఖాతా నం.& బ్రాంచి	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
10.	9717213	శ్రీ రఘునాథగుప్త అర్వపల్లి, శ్రీమతి భారతి అరవపల్లి	రూ. 20,97,385/- (రూపాయలు ఇరువై లక్షల తొంబై ఏడు వేల మూడు వందల ఎనభై ఐదు మాత్రమే) & 18.07.2022.	రూ.17,90,000/- (రూపాయలు పదిహేడు లక్షల తొంబై వేలు మాత్రమే)	రూ.1,79,000/- (రూపాయలు ఒక లక్షల డెబ్బై తొమ్మిది వేలు మాత్రమే)	భౌతికం

స్తిరాస్తి వివరణ: గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ గుంటూరు, బొగరాలబీడు, స్టాటిపేట్, 2వ లైన్, పాత వార్డు నం.3, కొత్త వార్డు నం.5, బ్లాక్ నం.12, రీ సర్వే నం. టిఎస్.నం.722/4, గుంటూరు లోని సైటు ఎక.6.26518సెంట్లు మింజువాలె, విస్తీర్ణం 110చ.గ.లు (91.97చ.మీ.)ల విస్తీర్ణంతో ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ 19.6అ.లు, **పడమర:** దవల మరియమ్మ టైల్డ్ ఇల్లు 21.0అ.లు, **ఉత్తరం:** పులి పద్మజా ఇల్లు 21.0అ.లు, **దక్షిణం:** ప్రత్తిపాటి తేరొజమ్మ ఇల్లు 49.6అ.లు.

వేలం వద్ద స్వయంగా వారి బిడ్స్‌ను సమర్పించవలసిందిగా ప్రజలందరినీ కోరబడుచున్నది. రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఇందుమూలంగా చివరి అవకాశం ఇవ్వడమేమనగా, ఈ ప్రకటన ప్రచురించిన **15 రోజుల్లో**గా తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించగలరు విఫలం చెందిన ఏదైతే, షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడుతుంది. వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖరుతోసహా)తో, పై చెప్పినట్లుగా బకాయి మొత్తాలు చెల్లించబడినట్లైతే వేలం తేదీకి ముందు చెల్లించినట్లుగా అట్టి సెక్యూర్డ్ డెట్స్, వడ్డీ& ఖర్చులు వంటి మొత్తాలను చెల్లించిన రుజువును అధీకృత అధికారి సంతృప్తిచెందిన ఇ-వేలం నిలిపివేయబడుతుంది.
అమ్మకంతో సంబంధించిన ఏదేని అధికారి లేదా ఇతర వ్యక్తి ఏ డ్యూటీని కలిగిలేరు, అయితే నేరుగా లేదా పరోక్షంగా బిడ్ కొరకు, సేకరించిన లేదా ఏవేని వడ్డీ సేకరణలో స్థిరాస్తి విక్రయించబడుతుంది.
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2022లో సిఫారసుచేసిన షరతుల ప్రాతిపదికన మరియు దిగువ తదుపరి షరతులు పాటించుట ద్వారా విక్రయం ఉంటుంది.
రూపంలో పై పేర్కొన్న ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చివేయబడుతుంది. ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుల కొరకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించవచ్చును.
ఇ-వేలం అనునది ప్రతి సారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో **29.05.2023న మ.2.00గం.ల నుండి మ.3.00గం.ల మధ్య** పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా నిర్వహించబడుతుంది.

[illegible]

manish.bansal@tatacapital.com

ప్రదేశం: విజయవాడ
తేది: 12.05.2023
సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

కార్ల్‌మార్క్స్ రోడ్డు బ్రాంచ్ (13750)
32-26-55/7, కార్ల్‌మార్క్స్ రోడ్డు, విజయవాడ.
ఫోన్: 0866-2433443, 7382616743.

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **కెనరా బ్యాంక్, కార్ల్‌మార్క్స్ రోడ్డు బ్రాంచ్** వారికి **ఋణగ్రహీత: శ్రీ గోపి చిమత, తండ్రి: సిహెచ్ కోటేశ్వరరావు** వారు తేది. 11.05.2023 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.25,01,923.76 (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఒక వెయ్యి తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయలు మరియు డబ్బై ఆరు పైసలు)** + వడ్డీ కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు **కెనరా బ్యాంక్, కార్ల్‌మార్క్స్ రోడ్డు బ్రాంచ్** అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **తేది 26.05.2023**న **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది"** అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 26.05.2023, ఉ॥ 10.30 గం.లకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, కార్ల్‌మార్క్స్ రోడ్డు బ్రాంచ్ అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0013750 వారికి తేది: 23.05.2023, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

కృష్ణా జిల్లా, గుణదల సబ్-రిజిస్ట్రీ, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ ఏరియా, ప్రసాదంపాడు గ్రామం, ఆర్.ఎస్.నెం. 84/1, 84/3 నందు మొత్తం విస్తీర్ణం 347.55 చ॥గ॥ లేదా 290.58 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు వాటా 25.0 చ॥గ॥ లేదా 20.903 చ॥మీ॥. **హద్దులు:-** తూర్పు: 6 అ॥ వెడల్పు ఉమ్మడి దారి, దక్షిణం: ఆకురాతి శివ ప్రసాద్ యొక్క ఆస్తి, పడమర: దోసూరి వీర రాఘవయ్య, నందం సత్యనారాయణ గార్ల ఆస్తి, ఉత్తరం: బజారు.

పైన తెలిపిన మొత్తం స్థలం లోని "శ్రీ సాయి టవర్స్" అపార్ట్‌మెంట్స్, 1వ అంతస్తులో 612.0 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగి అసంపూర్తిగానున్న **ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-1** అన్ని సౌకర్యాలతో. **హద్దులు:-** తూర్పు: ఈ ఫ్లాట్‌కి మరియు ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-2కి మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఉమ్మడి వరండా, మెట్లు.

రిజర్వు ధర: రూ. 21,35,000/-   ధరావత్తు సొమ్ము: రూ. 2,13,500/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, కార్ల్‌మార్క్స్ రోడ్డు బ్రాంచ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు: ఫోన్: 0866-2433443, 7382616743.
ఇ-వేలం విధానం కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222

తేది: 11.05.2023, ప్రదేశం: విజయవాడ   సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఏజెన్సీలో పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక కృషి

- అల్లూరి జిల్లా డిఎఫ్ఒ వినోద్‌కుమార్

ప్రజాశక్తి -అనంతగిరి (అల్లూరి సీతారామరాజు జిల్లా)



చిలకలగెడ్డ వద్ద ట్రెక్కింగ్‌లో డిఎఫ్ఒ వినోద్‌కుమార్

అల్లూరి జిల్లా మన్యంలోని అటవీ ప్రాంతాలను ఎకో టూరిజం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు అల్లూరి జిల్లా డిఎఫ్ఒ వినోద్‌కుమార్ అన్నారు. గురువారం ప్రపంచ అటవీ హక్కుల దినోత్సవం సందర్భంగా ఏజెన్సీకి ముఖద్వారమైన అనంతగిరి మండలం చిలకలగెడ్డ గ్రామంలో అటవీ సిబ్బంది, ఇతర సామాన్య వ్యక్తులతో సుమారు రెండు కిలోమీటర్లు దూరం కొండల మధ్య ట్రెక్కింగ్ నిర్వహించారు. అటవీ సంపద, వాటి సంరక్షణ, విలువలపై అందరికీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, మైదాన ప్రాంతంతోపాటు ఇతరత్రా ప్రదేశాల నుంచి ఏజెన్సీ ప్రాంత సందర్శనకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం చిలకలగెడ్డ చెక్‌పోస్టు వద్ద సందర్శకులు అలసటను తీర్చి,సేదదీరేందుకు వీలుగా పార్కులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. అక్కడ పిల్లలు అడుకునేందుకు అవసరమైన సౌకర్యాలతోపాటు పెద్దలకు ఉపశమనానికి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. చిలకలగెడ్డ చెక్ పోస్టుకు ఆనుకొని ఉన్న ఎత్తైన కొండశిఖరంలో ట్రెక్కింగ్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలపై పరిశీలించనున్నట్లు వెల్లడించారు. ట్రెక్కింగ్ వల్ల కలిగే ఆరోగ్య, ఇతరత్రా ప్రయోజనాలను ఈ సందర్భంగా వివరించారు.

అంతేకాకుండా ఎగువశోభ పంచాయతీ కాఫీ తోటలు, చాపరాయి వద్ద సీతాకోక చిలుకల పార్కు నిర్మించేందుకు ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేశామని, త్వరలో పనులను ప్రారంభించేందుకు శ్రీకారం చుడుతామన్నారు. జిల్లా పరిధిలో అన్ని మండలాల్లో ఫారెస్టు శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో రేంజర్ దుర్గాప్రసాద్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఎన్ సీతారాం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాప్రభుత్వానిదే అసలైన అధికారం

- ప్రభుత్వ నిర్ణయాలకు ఎల్‌జి కట్టుబడి ఉండాలి
- శాంతి భద్రతలు మినహా అన్ని అంశాలు ఢిల్లీ ప్రభుత్వ పరిధిలోనే
- సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ తీర్పు



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రభుత్వ అధికార యంత్రాంగంపై ఎన్నికైన ప్రభుత్వానికే సర్వాధికారాలు ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. దేశ రాజధాని ఢిల్లీలో పాలనా సర్వీసులపై నియంత్రణాధికారం ఎవరికి ఉండాలనే వివాదంలో అరవింద్ కేజ్రీవాల్ సర్కారుకు సుప్రీంకోర్టులో విజయం లభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణ మురారి, జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ పిఎస్ నరసింహలతో కూడిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం గురువారం ఏకగ్రీవంగా కీలక తీర్పునిచ్చింది. ఎన్నికైన ప్రభుత్వ నిర్ణయాలకు లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) కట్టుబడి ఉండాలని స్పష్టం చేసింది. భూమి, శాంతి భద్రతలు మినహా మిగతా అన్ని అంశాలపై ఢిల్లీ ప్రభుత్వానికే నియంత్రణ ఉండాలని తెలిపింది.

"ప్రజాస్వామ్యం, ఫెడరల్ విధానాలు.. రాజ్యాంగ మూల స్వరూపంలోని భాగమే. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అసలైన అధికారాలు.. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల చేతుల్లోనే ఉండాలి. పాలనా వ్యవహారాలపై నియంత్రణ కూడా వారిదే. ఎన్నికైన ప్రభుత్వం నిర్ణయాలకు ఎల్‌జి కట్టుబడి ఉండాలి. అధికారులు మంత్రులకు నివేదించకపోతే.. వారి ఆదేశాలను పాటించకపోతే.. అప్పుడు సమగ్ర పాలనా విధానాలపై అది ప్రతికూల ప్రభావం చూపిస్తుంది" అని సుప్రీంకోర్టు పేర్కొంది. "ఢిల్లీ దేశంలోని ఇతర కేంద్ర పాలిత ప్రాంతాల మాదిరిగా ఉండదు. దేశ రాజధాని అయినందున దీనికి ప్రత్యేక స్వరూపం ఉంది. ఇక్కడ పబ్లిక్ ఆర్డర్, భూమి, పోలీసు వ్యవస్థపై కార్యనిర్వాహక అధికారాలు కేంద్రానికే ఉంటాయి. ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఢిల్లీలోనూ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ఉంది. అందువల్ల పాలనా సర్వీసులపై అసలైన అధికారాలు ప్రజాప్రతినిధులతో కూడిన ప్రభుత్వానికే ఉంటాయి" అని తెలిపింది. ఢిల్లీలోని అన్ని పాలనా సర్వీసులపై కేంద్రానికే నియంత్రణ ఉంటుందంటూ 2015లో కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దీన్ని సవాల్ చేస్తూ అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ సానుకూల ఫలితం రాకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం సుదీర్ఘంగా విచారణ జరిపింది. సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం 2019 ఫిబ్రవరి 14న ఈ వివాదంపై భిన్నాభిప్రాయ తీర్పును వెలువరించింది. పాలనా సర్వీసులపై ఢిల్లీ ప్రభుత్వానికి ఎలాంటి అధికారాలు లేవని జస్టిస్ అశోక్ భూషణ్ చెప్పగా.. జస్టిస్ ఎకె సిక్రి దాన్ని వ్యతిరేకించారు. ఢిల్లీలోని పాలనాధికారుల నియంత్రణకు సంబంధించిన శాసన, కార్యనిర్వాహక అధికారం కేంద్రానిదా, ఆ రాష్ట్ర ప్రభుత్వానిదా అనే వివాదాన్ని రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేస్తున్నట్లు గతేడాది మే 6న సుప్రీంకోర్టు తెలిపింది. దీనిపై విచారణ జరిపిన రాజ్యాంగ ధర్మాసనం జనవరి 18న తీర్పు రిజర్వ్ చేసింది. ఈ క్రమంలోనే జస్టిస్ అశోక్ భూషణ్ ఇచ్చిన తీర్పును విస్తృత ధర్మాసనం తోసిపుచ్చింది.

చారిత్రాత్మక తీర్పు: కేజ్రీవాల్

కేంద్ర ప్రభుత్వం-ఢిల్లీ సర్వీసుల వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని ఢిల్లీ సిఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. దేశ రాజధాని నగరంలోని సర్వీసెస్‌పై కేంద్ర ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని కేంద్ర హోం మంత్రిత్వశాఖ 2015లో జారీచేసిన నోటిఫికేషన్‌పై మండిపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలకు అడ్డంకులు సృష్టిస్తున్న అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తన చేతులను కట్టేసి, నీటిలో పడేసినప్పటికీ, తమ ప్రభుత్వం చాలా మంచి పనులు చేసిందన్నారు. ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనానికి ధన్యవాదాలు తెలిపారు. తాము దేశానికి సరికొత్త విద్యా విధానాన్ని అందించామన్నారు. ఇదివరకటి కన్నా 10 రెట్ల వేగంతో పనులు ఇకపై జరుగుతాయన్నారు. యావత్తు దేశానికి సమర్థ పరిపాలన నమూనాను ఢిల్లీ సమర్పిస్తుందన్నారు. రానున్న రోజుల్లో బ్యూరోక్రసీలో భారీ మార్పులు జరుగుతాయన్నారు. సమర్థులు, నిజాయితీపరులు, బాధ్యతాయుతంగా మెలిగేవారు, కారుణ్యంగలవారు ఢిల్లీ ప్రజలకు సేవ చేసే అవకాశం పొందుతారని చెప్పారు. పరిపాలనా వ్యవస్థను సంపూర్ణంగా ప్రక్షాళన చేస్తామన్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను త్వరలో కలుస్తానని, ఆయన ఆశీర్వాదాలు తీసుకుంటానని చెప్పారు. యాంటీ కరప్షన్ బ్రాంచ్ గురించి విలేకర్లు అడిగినపుడు ఆయన స్పందిస్తూ, ఎసిబి తన ప్రభుత్వ పరిధిలో లేదని, విజిలెన్స్ తన ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని చెప్పారు. సక్రమంగా పని చేయని అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు.

'మన్ కీ బాత్'కు హాజరు కాలేదని...

- 36 నర్సింగ్ విద్యార్థినులకు పనిష్మెంట్
- చండీగఢ్‌లోని పిజిఐఎంఇఆర్ సంస్థ నిర్వాకం



చండీగఢ్ : ప్రధాని మోడీ నిర్వహించే మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌కు హాజరు కాలేదని నర్సింగ్ విద్యార్థులపై చర్యలు తీసుకున్నది ఒక విద్యా సంస్థ. వారం పాటు సదరు విద్యార్థినులను వారుండే హాస్టల్ వీడి బయటకు రాకుండా ఆదేశాలు జారీ చేసింది. చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (పిజిఐఎంఇఆర్) చర్య తాజాగా వెలుగులోకి వచ్చింది. విద్యా సంస్థ తీరుపై ఇప్పుడు తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతనెల 30న మోడీ రేడియో కార్యక్రమం మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ జరిగింది. క్యాంపస్‌లో ప్రదర్శించబడే మోడీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వినడానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా విద్యార్థులను సదరు సంస్థ డైరెక్టర్ ఆదేశించారు. దీనికి సంబంధించిన ఒక సర్క్యులర్ సోషల్ మీడియాలో సైతం చక్కర్లు కొట్టింది. 28 మంది మొదటి సంవత్సరం విద్యార్థినులు, 8 మంది మూడో సంవత్సరం విద్యార్థినులు ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. దీంతో వారిని వారం పాటు హాస్టల్ వీడి బయటకు రాకుండా ఈనెల 3న సంస్థ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ డాక్టర్ సుఖ్‌పాల్ కౌర్ ఒక లేఖను జారీ చేశారు. ఈ విషయం ఇప్పుడు బయటకు రావటంతో విద్యాసంస్థ ఆత్మరక్షణలో పడింది. విద్యాసంస్థ చర్య నియంతృత్వ నిర్ణయమని చండీగఢ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మనోజ్ లుబానా విమర్శించారు.

గోల్డెన్ టెంపుల్ సమీపంలో పేలుళ్లు

ఐదుగురి అరెస్ట్

న్యూఢిల్లీ /అమృత్‌సర్ : అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్ సమీపంలో ఐదురోజులుగా వరుస పేలుళ్లు సంభవిస్తున్నాయి. గురువారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో.. గోల్డెన్ టెంపుల్ సమీపంలో తక్కువ జనసాంద్రత కలిగిన హెరిటేజ్ వీధిలో పేలుడు సంభవించిందని, ఈ ఘటనకు పాల్పడిన వారిని అరెస్టు చేశామని పంజాబ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ గురువారం తెలిపారు. ఈ నెల 6న స్వర్ణ దేవాలయం సమీపంలో పేలుడు సంభవించింది. మరలా ఆ తర్వాతి రోజు... ఇలా ఐదు రోజుల్లో మూడు పేలుళ్ల ఘటనలు జరిగాయి. గురువారం తెల్లవారుజామున పేలుడు జరిగిన ప్రదేశానికి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఎ) అధికారులతోపాటు, పంజాబ్ పోలీసులు చేరుకుని ఫోరెన్సిక్ నమూనాలను సేకరించి.. ఘటనపై విచారణ జరుపుతున్నారు. హెరిటేజ్ వీధిలో పేలుళ్లకు ఉపయోగించిన పేలుడు పదార్థాలు రెండు హెల్త్ డ్రింక్ క్యాన్‌లతో నిండి ఉన్నాయని పోలీసులు చెప్పారు.

బ్లాక్ డే విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

క్రీడాకారుల వాంగ్మూలాన్ని త్వరలో మేజిస్ట్రేట్ ఎదుట నమోదు చేస్తామని చెప్పారు. శుక్రవారంలోగా స్టేటస్ రిపోర్టు సమర్పించాలని పోలీసులను ఢిల్లీ కోర్టు ఆదేశించింది.

సోషల్ మీడియాలో ట్రెండ్‌గా బ్లాక్ డే

రెజ్లర్ల ఈ తరహా నిరసన ట్విట్టర్‌లో ట్రెండ్ అవుతోంది. సోషల్ మీడియాలో రెజ్లర్లకు మద్దతుగా ప్రజల ట్వీట్లు వెల్లువెత్తుతున్నాయి. బ్లాక్ డేకు మద్దతుగా ప్రజలు ముందుకు రావాలని రెజ్లర్లు కూడా విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియాలో బ్లాక్ డే వైరల్‌గా మారింది. అంతర్జాతీయ రెజ్లర్లు బజరంగ్ పునియా, సాక్షి మాలిక్, వినేష్ ఫోగాట్ తదితరులు కూడా బ్లాక్ డే ఫోటోను ట్విట్టర్‌లో షేర్ చేశారు.

సత్యం కోసం మాతో చేరండి : బజరంగ్ పునియా, వినేష్ ఫోగాట్

బ్రిజ్ భూషణ్‌పై విచారణలో పోలీసులు జాప్యం చేస్తున్నారని రెజ్లర్లు విమర్శించారు. బజరంగ్ పునియా మాట్లాడుతూ దేశ ప్రజలందరూ జంతర్ మంతర్‌కు వచ్చి, సత్యం కోసం పోరాటంలో చేరాలని కోరారు. ఈ వ్యవహారం హైకోర్టులో నడుస్తోందని, చర్యలు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయని రెజ్లర్ వినేష్ ఫోగాట్ అన్నారు. "మాకు న్యాయం కావాలి. మరింత మంది ప్రజలు మాతో చేరాలని మేము కోరుకుంటున్నాము. రాజకీయ పార్టీలకు మేము ప్రత్యేకంగా ఎలాంటి ఆహ్వానం పంపలేదు. ఎవరైనా వచ్చి మాకు మద్దతు ఇవ్వాలనుకుంటే, వారికి స్వాగతం" అని పేర్కొన్నారు. "దేశం మొత్తం మాతో రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. బ్రిజ్ భూషణ్‌కు మద్దతు ఇస్తున్న వారికి బహుశా ఇంట్లో సోదరీమణులు, కుమార్తెలు లేరా?" అని ప్రశ్నించారు.

అరెస్ట్ చట్ట విరుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయ పరిష్కారాల కోసం చూడాలని కోరారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు చూస్తుంటే, ఆందోళనగా, దిగ్భ్రాంతికరంగా, తీవ్రంగా కలచివేసేవిగా వున్నాయని అన్నారు. మానవ ప్రాణ నష్టమనేది హృదయ విదారకమైనదని అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. చట్టపరిధిలో నిరసనలు వుండాలని సూచిస్తూ, శాంతియుతంగా వ్యవహరించాల్సిందిగా ప్రజలను కోరారు.

నిరసనల్లో 8 మంది మృతి

ఇప్పటివరకు పాక్‌లో చెలరేగిన నిరసనల్లో ఎనిమిది మంది మరణించగా, దాదాపు 300మంది గాయపడ్డారు. దేశంలో పలుచోట్ల శాంతి భద్రతల అధికారులతో నిరసనకారులు ఘర్షణ పడ్డారు. లాహోర్, పెషావర్‌ల్లో గృహ దహనాలు, కాల్పులతో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది.

మహా ఉల్లంఘనలు

(మొదటిపేజీ తరువాయి)

భావించినట్లు గవర్నర్ ఆధారపడిన ఏ కమ్యూనికేషన్‌లోనూ సూచించలేదు." అని చంద్రచూడ్ అన్నారు. షిండే గ్రూపునకు చెందిన భరత్‌షెట్ గాగ్వాలెను

పార్టీ విప్‌గా నియమించడం కూడా చట్టవిరుద్ధమేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

షిండే గ్రూపును అసలైన శివసేనగా గుర్తిస్తూ, పార్టీ చిహ్నం విల్లు, బాణం గుర్తును ఇస్తూ ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయం పునరాలోచన ప్రభావాన్ని కలిగి లేదని సుప్రీంతీర్పు వ్యాఖ్యానించింది. పైగా ఇది, పార్టీ 2018 నిబంధనావళిలో, పార్టీ అంతర్గత ఎన్నికల ఫలితాల్లో జోక్యం చేసుకోవడమే అవుతుందని పేర్కొంది.

ఎన్నికల కమిషన్ షిండే గ్రూపునకు అనుకూలంగా నిర్ణయం వెలువరించే వరకు షిండే, ఇతర ఎంఎల్‌ఎలపై వచ్చిన అనర్హత పిటిషన్లను స్పీకర్ రాహుల్ నర్వాకర్ తన వద్ద అట్టిపెట్టుకోరాదని కోర్టు అభిప్రాయపడింది. జూన్ 25న పార్టీ ఫిరాయించినందుకు గానూ అప్పటి డిప్యూటీ స్పీకర్ నరహరి జరివాల్ మాత్రం షిండేతో సహా 39మంది ఎంఎల్‌ఎలకు అనర్హత నోటీసులు జారీ చేశారు.

షిండే ప్రభుత్వ మనుగడ ప్రస్తుతానికి కొనసాగినప్పటికీ, పార్టీని చీల్చానని, అంతేకానీ పార్టీ నుంచి ఫిరాయించలేదని ముఖ్యమంత్రి ఇప్పటివరకు చేస్తూ వస్తున్న వాదనను సుప్రీం తీర్పు తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

అక్రమాలు జరిగాయని కోర్టు భావిస్తోంది, కానీ ఫలితాన్ని మార్చడానికి మాత్రం తిరస్కరిస్తూ ఇచ్చిన తీర్పుపై సామాజిక మాధ్యమాల్లో వ్యాఖ్యలు వెల్లువెత్తాయి. జర్నలిస్టు సుహాస్ పాల్షికర్ మాట్లాడుతూ, "చాలా కచ్చితంగా మాట్లాడాలంటే, షిండే ప్రభుత్వ ఏర్పాటుకు చట్టబద్ధమైన ప్రాతిపదిక లేదని సుప్రీం కోర్టు నిజానికి చెప్పలేదా? ప్రభుత్వాన్ని తొలగించాలని ఆదేశించకపోవచ్చు, కానీ ఒకసారి చట్టబద్ధత అంటూ పోయిన తర్వాత ప్రభుత్వం కూడా తొలగాల్సిందే." అని వ్యాఖ్యానించారు.

సభలో మెజారిటీకి అవసరమైనంత మంది ఎంఎల్‌ఎలు తన వైపు లేరని భావించిన ఉద్ధవ్ థాకరే రాజీనామా చేసినందున తిరిగి ఆయనను ముఖ్యమంత్రిగా నియమించేందుకు ఆచరణాత్మక మార్గాలను సుప్రీంకోర్టు బెంచ్ గతంలో ఎనిమిది సార్లు కేసు విచారణ జరిగిన సందర్భాల్లో పరిశీలించింది.

గతేడాది జూన్‌లో బిజెపి ప్రలోభాలకు లొంగే ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో శివసేన ఎంఎల్‌ఎలు కొందరు థాకరేపై తిరుగుబాటు చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్, ఎన్‌సిపిలతో పొత్తు పెట్టుకోవాలన్న థాకరే నిర్ణయం పార్టీ హిందూత్వ సిద్ధాంతాలకు వ్యతిరేకమన్న వంకతో షిండే గ్రూపు తమ చర్యను సమర్థించుకుంది. బిజెపి నియమించిన గవర్నర్ మద్దతుతో రెబెల్ ఎంఎల్‌ఎలు విశ్వాస పరీక్షకు పిలుపిస్తారని తెలియగానే అప్పటి డిప్యూటీ స్పీకర్ నుండి షిండేకు అనర్హతా నోటీసులు వచ్చాయి.

రెబెల్స్‌ను అనర్హులుగా ప్రకటించాలా లేదా అనే అంశాన్ని పరిశీలించేందుకు ఈ విషయం మొత్తం సుప్రీంకోర్టుకు చేరింది. అదే ఏడాది జూన్ 27న షిండేకు సుప్రీం కోర్టు తాత్కాలిక ఉపశమనాన్ని కలిగించింది. అనర్హతా నోటీసులకు తమ స్పందనలను దాఖలు చేసేందుకు గడువును పొడిగించింది. తర్వాత, జూన్ 29న గవర్నర్ బలపరీక్షకు అనుమతినిచ్చింది. ఆ రోజునే థాకరే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. జూన్ 30న బలపరీక్షకు గవర్నర్ భగత్ సింగ్ కోషియార్ తీసుకున్న నిర్ణయంపై స్టే ఇవ్వడానికి సుప్రీం తిరస్కరించడంతో గంటల వ్యవధిలోనే మహా వికాస్ అఘాది (ఎంవిఎ) ప్రభుత్వం కుప్పకూలింది.

ఆయుర్వేద గుర్తింపును పెంచేందుకు ఐసిఎంఆర్, ఆయుష్ మధ్య ఎంఒఎ

న్యూఢిల్లీ : ఆయుర్వేద గుర్తింపును పెంచేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆధీనంలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్), కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ కలిసి పనిచేయనున్నాయి. ఈ మేరకు గురువారం ఒక మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ (ఎంఒఎ)పై సంతకం చేశాయి. ఆయుర్వేద గుర్తింపును పెంచేందుకు సమగ్ర ఆరోగ్య పరిశోధనా సామర్థ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ఎంఒఎ కుదిరింది. ఈ ఎంఒఎం ప్రకారం ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఐసిఎంఆర్ మధ్య ఒక జాయింట్ వర్కింగ్ గ్రూప్ ఏర్పడుతుంది. ఈ గ్రూప్ ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు, కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తుంది. సమావేశాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌ల రూపకల్పన చేస్తుంది.

ఉక్రెయిన్‌కు ఇంగ్లండ్ దీర్ఘశ్రేణి క్షిపణులు

లండన్ : రష్యాతో సంక్షోభం సమయంలో ఉక్రెయిన్‌కు ఇంగ్లండ్ లాంగ్ రేంజ్ క్రూయిజ్ మిస్సైల్స్‌ను పంపింది. ఈ విషయాన్ని బ్రిటీష్ రక్షణ మంత్రి బెన్ వాలెస్ గురువారం వెల్లడించారు. హౌస్ ఆఫ్ కామన్స్‌లో మంత్రి మాట్లాడుతూ ఉక్రెయిన్‌కు ఈ మిస్సైల్స్‌ను పంపినట్లు చెప్పారు. ఎన్ని పంపారో, అవి ఉక్రెయిన్‌కు చేరుకున్నాయో, లేదో వెల్లడించలేదు. రష్యా సైన్యంపై దాడి చేయడానికి ఈ క్షిపణులు ఉపయోగించబడతాయని వాలెస్ చెప్పారు. స్టోర్మ్ షాడో మిస్సైల్స్‌ను ఇంగ్లండ్, ఫ్రాన్స్‌లు సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. 250 కిలోమీటర్లకు పైగా దూరంలోని లక్ష్యాలను సునాయాసంగా ఛేదిస్తాయి. ఫిబ్రవరిలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌కు లాంగ్ రేంజ్ మిస్సైల్స్‌ను సరఫరా చేసే మొదటి పాశ్చాత్య మిత్రదేశం ఇంగ్లండ్ అవుతుందని అన్నారు.

ఇంగ్లండ్ నిర్ణయంపై ఆందోళన

ఉక్రెయిన్‌కు లాంగ్ రేంజ్ క్రూయిజ్ మిస్సైల్స్‌ను ఇంగ్లండ్ సరఫరా చేయడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఇంగ్లండ్ నిర్ణయం ఉక్రెయిన్-రష్యా సంక్షోభాన్ని మరింతగా పెంచుతుందని విమర్శలు వస్తున్నాయి. రష్యాకు వ్యతిరేకంగా నాటో యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఇంగ్లండ్ చర్య దోహదం చేస్తుందని వాషింగ్టన్ పోస్ట్, ది గార్డియన్ వంటి ప్రముఖ పత్రికల కథనాలు తెలిపాయి.

యుపిలో ముగిసిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికల్లో రెండో, చివరి దశ గురువారం జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటల వరకూ జరిగింది. కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం 6 గంటల వరకూ ఓటింగ్ కొనసాగింది. గురువారం రెండో దశలో ఎనిమిది డివిజన్లలోని 38 జిల్లాల్లోని పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగాయి. ఈ నెల 4న జరిగిన తొలి దశలో ఏడు డివిజన్లలోని 37 జిల్లాల్లో పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 75 జిల్లాలు ఉన్నాయి. ఈ రెండు దశల ఓట్ల లెక్కింపును శనివారం నిర్వహించనున్నారు. వచ్చే ఏడాదిలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలకు ప్రాధాన్యత ఏర్పడింది. గురువారం జరిగిన రెండో దశ ఎన్నికల్లో బిజెపి గూండాలు అక్రమాలకు పాల్పడ్డారని సమాజ్‌వాదీ పార్టీ ఆరోపించింది. దొంగ ఓట్లు వేయడం, ప్రతిపక్ష అభ్యర్థులపై దాడి చేయడం, దళిత, బిసి ఓటర్లను ఓటు వేయకుండా బెదిరించడం వంటి తీవ్రమైన చర్యలకు బిజెపి గూండాలు పాల్పడ్డారని ఎస్‌పి వరస ట్వీట్లలో తెలిపింది. కన్నౌజ్ జిల్లా గుర్‌షాహైగంజ్ పోలింగ్ బూత్‌లో బిజెపి గూండాలు దొంగ ఓట్లు వేశారని ఆరోపించింది. ఇదే జిల్లాలో మరొక పోలింగ్ బూత్‌లో బిజెపి ఎంపి సుబ్రత్ పాఠక్, ఆయన మద్దతుదారులు ఎస్‌పి కార్యకర్తలు, ఓటర్లతో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించింది. ఇదే జిల్లా ఘటంపూర్‌లోని స్వతంత్ర్య అభ్యర్థి భర్తపై కాల్పులకు తెగబడ్డారని ఎస్‌పి విమర్శించింది.

దేశ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాల ఐక్యత అవశ్యం

- పవార్, ఉద్ధవ్ థాకరేలతో భేటీ అనంతరం నితీష్



మీడియాతో మాట్లాడుతున్న శరద్‌పవార్ చిత్రంలో నితీష్ కుమార్, తేజస్వియాదవ్

ముంబయి : దేశ ప్రయోజనాలను రక్షించుకోవడానికి ప్రతిపక్ష పార్టీల ఐక్యత చాలా అవసరమని బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) నాయకులు నితీష్‌కుమార్ తెలిపారు. గురువారం ముంబయిలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధ్యక్షులు శరద్‌పవార్, శివసేన (యుబిటి) నాయకులు ఉద్ధవ్ థాకరేలతో ఆయన సమావేశమయ్యారు. బంద్రాలోని థాకరే నివాసం 'మాతోశ్రీ'లో ఉద్ధవ్ థాకరేతోనూ, సిల్వర్ ఓక్ బంగ్లాలో శరద్ పవార్‌తోనూ నితీష్ సమావేశమయ్యారు. ఈ సమావేశాల్లో నితీష్‌తోపాటు రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జెడి) ఉపాధ్యక్షులు తేజస్వీయాదవ్ కూడా పాల్గొన్నారు. అనంతరం నితీష్, పవార్, థాకరే సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. నితీష్‌కుమార్ మాట్లాడుతూ 'దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రస్తుత బిజెపి పాలన సాగుతోంది' అని విమర్శించారు. దేశ ప్రయోజనాలకు రక్షించడానికి ప్రతిపక్షాలు కలిసిరావాలని, ఇది వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తమ ఫలితాలను సాధిస్తుందని చెప్పారు. 'మనం (ప్రతిపక్ష పార్టీలు) కలిసి పోరాడితే విజయం సాధిస్తాం, దేశం సరైన దిశలో పయనిస్తుంది' అని అన్నారు. ప్రతిపక్షాల మధ్య ఎలాంటి వివాదాలు ఉండకూడదని, దేశ ప్రయోజనాల దృష్ట్యా అంతా ఐక్యంగా ఉండాలని నితీష్ సూచించారు. ప్రతిపక్షాల ప్రధానమంత్రి అభ్యర్థిగా శరద్ పవార్ ఉంటారా.. అన్న విలేకరుల ప్రశ్నకు నితీష్ సానుకూలంగా సమాధానం ఇచ్చారు. 'అంతకంటే సంతోషకరమైనది మరొకటి లేదు' అని నితీష్ చెప్పారు.

శరద్ పవార్ మాట్లాడుతూ దేశ ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతిపక్షాలు కలిసికట్టుగా పనిచేయడం చాలా ముఖ్యమని చెప్పారు. తన వద్ద ఉన్న సమాచారం ప్రకారం కర్ణాటక ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలవుతుందని అన్నారు. ఇది కర్ణాటకకు మాత్రమే పరిమితం కాదని దేశంలో అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి ఉందని చెప్పారు. బుధవారం రాంచీలో ఆ రాష్ట్ర సిఎం హేమంత్ సోరెన్‌ను, అంతకు కొద్దిరోజుల ముందు భువనేశ్వర్‌లో ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్‌ను నితీశ్ కుమార్ కలిశారు.

మోడీ మ్యాజిక్ వికటించిందా?

- అన్ని అస్త్రాలూ ప్రయోగించినా అనుమానమేనన్న ఎగ్జిట్ పోల్స్
- రేపు కర్ణాటక ఫలితాలు



బెంగళూరు : కర్ణాటకలో మరోసారి అధికారాన్ని దక్కించుకొని, తద్వారా దక్షిణాదిలో బలపడాలని కలలు కంటున్న బిజెపి భవితవ్యం రేపటితో తేలిపోతుంది. అయితే, దాదాపు అన్ని ఎగ్జిట్‌పోల్స్ కాంగ్రెస్ అతి పెద్ద పార్టీగా అవతరించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశముందని పేర్కొన్నాయి. దక్షిణాదిన పాగా వేయాలన్న ఉద్దేశంతోనే ప్రధాని నరేంద్ర మోడీ కర్ణాటకలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్ల దృష్టిని సమస్యల నుంచి మళ్లించేందుకు ఆయన చేయని ప్రయత్నమంటూ లేదు. ప్రచారం ముగిసిన తరువాత కూడా ఆయన ఓటర్లకు బహిరంగ లేఖ, వీడియో సందేశం ఇచ్చారు. అక్కడ మీడియా కూడా తన వంతు పాత్ర పోషించి మోడీ ప్రచారానికి విశేష ప్రాధాన్యత కల్పించింది. మోడీ ఆ రాష్ట్రంలో పర్యటించకపోతే మీడియా దృష్టి స్థానిక అంశాలపై కేంద్రీకృతమై ఉండేది.

ఓ వైపు మోడీ, ఇతర బిజెపి నేతలు సుడిగాలి పర్యటనలతో రాష్ట్రాన్ని హోరెత్తించినా కార్మికులు, రైతులు, యువకులు తమ సమస్యలను, ఇబ్బందులను మరచిపోలేదు. బిజెపికి ఎందుకు ఓటు వేయాలని దినసరి కార్మికురాలు కవిత ప్రశ్నించారు. బియ్యం, పప్పులు, నూనెలు, సబ్బులు, షాంపూలు, వంటగ్యాస్... ఒకటేమిటి ? అన్నింటి ధరలూ పెరిగాయని ఆమె వాపోయారు. మోడీ పువ్వుల సువాసనలు ఆస్వాదిస్తూ స్నానం చేస్తారని, ఖరీదైన కొత్త బట్టలు కట్టుకుంటారని, దానివల్ల ఎవరికి ప్రయోజనమని నిలదీశారు. బిజెపి హయాంలో ఉద్యోగాలు దొరకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కనీసం రేషన్ అయినా లభించేదని ఇప్పుడు మోడీ రోడ్‌షోలతో కడుపు నిండుతుందా అని ప్రశ్నించారు.

మాండ్యా ప్రాంతంలో ఆటోవాలా శ్రీనివాస్ కూడా మోడీపై నిప్పులు చెరిగారు. ఇప్పుడు అన్నింటిపైనా పన్నులు వేస్తున్నారని, తాగునీటికి కూడా మీటర్లు బిగించారని చెప్పారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే తాము పీల్చే గాలిపై కూడా పన్ను వేస్తుందేమోనని ఎద్దేవా చేశారు. 'మోడీ ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలే. జీరో బ్యాలెన్స్ అకౌంట్ తెరవమని చెప్పారు. అయినా బ్యాంకులు ఐదు వందల రూపాయలు వసూలు చేశాయి. ఖాతా తెరిచినా ఒక్క రూపాయి కూడా అందులో పడలేదు. పైగా సంవత్సరం తిరిగే సరికి సర్వీస్ ట్యాక్స్ కింద నా ఖాతా నుండి కొంత మొత్తం కట్ చేశారు. కడుపు నిండిన వారికి, వ్యాపారులకు మాత్రమే మోడీ దేవుడు' అని ఆయన మండిపడ్డారు. ఈసారి మోడీ గ్రాఫ్ కొంచెం పడిపోయిందని బిజెపి మద్దతుదారు అనుపమ అంగీకరించారు.

మోడీ మాత్రం ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు కొనసాగించారు. ఆయన కేవలం 'హిందూత్వ' ప్రచారానికే పరిమితం కాలేదు. తనపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యక్తిగత విమర్శలను ప్రస్తావిస్తూ ప్రజల సానుభూతి పొందే ప్రయత్నం చేశారు. బజరంగ్‌దళ్, పిఎఫ్‌ఐల నిషేధంపై కాంగ్రెస్ మాట్లాడగానే బజరంగ్‌బలిపై నిషేధం గురించి మోడీ ప్రస్తావించారు. ఓటు వేయడానికి వెళ్లినప్పుడు 'జై బజరంగబలి' అని నినదించాలంటూ పిలుపునిచ్చి ప్రజలలో భావోద్వేగాలు రేకెత్తించారు. ఆ విధంగా అందివచ్చిన అవకాశాలన్నింటినీ ఎన్నికల ప్రయోజనం కోసం బిజెపి వాడుకుంది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అయితే తన ఎన్నికల ప్రచారం సందర్భంగా అన్ని దేవాలయాలనూ సందర్శించి హిందూ కార్డును ప్రయోగించారు. తెలంగాణకు చెందిన రాజాసింగ్ సైతం ముస్లిలపై విషం చిమ్మారు. తామేమీ తక్కువ తినలేదన్నట్లు కర్ణాటక బిజెపి నేతలు అగ్నికి ఆజ్యం పోశారు. ఎన్నికల ప్రచారంలో బిజెపి ఏ ఒక్క అంశానికో పరిమితం కాలేదు. విజయం కోసం అనేక అడ్డదారులు తొక్కింది.

ఎన్నికల ప్రచారం సందర్భంగా బిజెపి 400 ర్యాలీలు, 130 రోడ్‌షోలు నిర్వహించింది. ఇందుకోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. నేతలపై పూల వర్షం కురిపించడానికే కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు. మోడీ సైతం 19 బహిరంగ సభల్లో ప్రసంగించారు. ఆరు రోడ్‌షోలు నిర్వహించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నేతలను కలవరపాటుకు గురిచేస్తున్న విషయం ఒకటి ఉంది. రాష్ట్రంలో కులపరంగా నాయకులు బలోపేతం కావడం వారికి సుతరామూ ఇష్టం లేదు. లింగాయత్ నేత యడియూరప్పకు ఈసారి అంతగా ప్రాధాన్యత ఇవ్వలేదు. కుర్బుల నాయకుడు ఈశ్వరప్పను పక్కన పెట్టారు. బిఎస్ సంతోష్, ప్రహ్లాద్ జోషీ వాంటి వారే అంతా తామై నడిపించారు. ఈ వైఖరి పార్టీకి నష్టదాయకమని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

ఎస్‌సి, ఎస్‌టిల ప్రణాళికల విలీనం సరికాదు

- కేంద్ర బ్లూప్రింట్‌పై ఎస్‌టి కమిషన్ అభ్యంతరం

న్యూఢిల్లీ : ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమం కోసం కేంద్రం ప్రారంభించబోయే నూతన కార్యక్రమానికి సంబంధించిన బ్లూప్రింట్‌పై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికను, షెడ్యూల్డ్ తెగల ప్రణాళికను విలీనం చేయాలని కేంద్రం యోచిస్తోంది. ప్రధానంగా వేర్వేరు ప్రణాళికలను విలీనం చేయడంపై ఎస్‌టి కమిషన్ అభ్యంతరం తెలిపింది. ఎస్‌సిలు, ఎస్‌టిలు ఎదుర్కొంటున్న సమస్యలు భిన్నంగా ఉంటాయని, వాటిని వేర్వేరుగా పరిష్కరించాలని, ఈ రెండింటినీ ఒకే పద్దు కింద కలగలపడం సబబు కాదని కమిషన్ వ్యాఖ్యానించింది. త్వరలో ప్రారంభించబోయే ఈ కార్యక్రమానికి రెండున్నర లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఎస్‌సి, ఎస్‌టిల కోసం లక్షిత పథకాల అమలుకు ఈ మొత్తాన్ని వెచ్చిస్తారు. స్కాలర్‌షిప్పులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వంటి పథకాల కోసం నేరుగా నిధులు అందిస్తారు. ఎస్‌సి, ఎస్‌టిల జనాభా యాభై శాతానికి పైగా ఉన్న గ్రామాలు, శివారు ప్రాంతాలలో ఈ నిధులు ఖర్చు చేస్తారు. లక్షిత పథకాల కోసం 41 కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు తమ బడ్జెట్‌లో కొంత మొత్తాన్ని కేటాయించాల్సి ఉంటుంది. ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలు భిన్నమైనవని, అసమానతలను గుర్తించేందుకు వేర్వేరు వ్యూహాలను రూపొందించుకోవాలని, పాలనాపరమైన ఏర్పాట్లు కూడా భిన్నంగా ఉంటాయని జాతీయ ఎస్‌టి కమిషన్ అభిప్రాయపడింది. పైగా ఎస్‌టిల సంక్షేమం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించే బాధ్యత నుండి కొన్ని మంత్రిత్వ శాఖలను మినహాయించడంపై కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎందుకు మినహాయింపు ఇచ్చారో తెలపాల్సిందిగా కేంద్రాన్ని కోరింది.

తమిళనాడు ఆర్థిక మంత్రిగా తంగమ్ తెన్నరసు

కేబినెట్‌లో కీలక మార్పులు


చెన్నై : తమిళనాడు మంత్రివర్గంలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ గురువారం కీలక మార్పులు చేశారు. ఆర్థిక, మానవ వనరుల నిర్వహణ శాఖలను సీనియర్ మంత్రి తంగమ్ తెన్నరసుకు కేటాయించారు. ఇప్పటి వరకూ ఈ బాధ్యతలు నిర్వహిస్తున్న పళనివేల్ త్యాగ రాజన్‌కు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజిటల్ సేవల శాఖలను కేటాయించారు. తెన్నరసు నిర్వహించిన పరిశ్రమల శాఖను టిఆర్‌బి రాజాకు అప్పగించారు. టిఆర్‌బి రాజా గురువారం ఉదయమే మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తంగమ్ తెన్నరసు ఇప్పటి వరకూ ఐదుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కరుణానిధి పాలనలోనూ పాఠశాల విద్యా శాఖ మంత్రిగా పనిచేశారు.

ఆర్‌ఎస్‌ఎస్ అసలు స్వరూపమిదీ!

- పాక్‌కు రహస్య సమాచారం కేసులో అరెస్టయిన కురుల్కర్ సంఘ్ కార్యకర్త
- మోడీ, అమిత్‌షా సమాధానం చెప్పాలి
- కాంగ్రెస్ డిమాండ్



న్యూఢిల్లీ : పాకిస్తాన్ ఏజెంట్‌కు రహస్య సమాచారం అందించారనే ఆరోపణలపై అధికార రహస్యాల చట్టం కింద అరెస్టయిన డిఆర్‌డిఒ శాస్త్రవేత్త ప్రదీప్ ఎం.కురుల్కర్ ఆర్‌ఎస్‌ఎస్ క్రియాశీల కార్యకర్త అని కాంగ్రెస్ విమర్శించింది. కురుల్కర్ పోలీస్ కస్టడీని ఈ నెల 15 వరకూ ప్రత్యేక కోర్టు పొడిగించిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా మాట్లాడారు. కురుల్కర్ అరెస్టు చాలా తీవ్రమైన విషయమని, ఇది ఆర్‌ఎస్‌ఎస్ జాతి వ్యతిరేక వైఖరిని బయటపెడుతుందని అన్నారు. 'ప్రదీప్ కురుల్కర్ ఆర్‌ఎస్‌ఎస్ క్రియాశీల కార్యకర్త. డిఆర్‌డిఒ ఆర్ అండ్ డి (ఇంజనీరింగ్) డైరెక్టర్ అయిన అతను పాకిస్తాన్‌కు రహస్య సమాచారం చేరవేసినందుకు మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అరెస్టు చేసింది. జాతీయవాద సంస్థగా గొప్పలు చెప్పుకునే ఆర్‌ఎస్‌ఎస్ అబద్ధాలను, నిజస్వరూపాన్ని ఇది బట్టబయలు చేస్తుంది' అని ఖేరా అన్నారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం కాబట్టి కురుల్కర్ ఆర్‌ఎస్‌ఎస్ సంబంధాలపై ప్రశ్నలకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తప్పనిసరిగా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్‌ఎస్‌ఎస్‌తో తమ అనుబంధం తరతరాలుగా కొనసాగుతుందని, తన తాత, తండ్రి కూడా ఆ సంస్థ కోసమే పనిచేశారని గత ఏడాది ఒక యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కురుల్కర్ వెల్లడించిన విషయాన్ని ఖేరా గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో ఈ వీడియోను ప్రదర్శించారు. పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్ మహిళా ఏజెంట్‌కు డిఆర్‌డిఒలో దాదాపు మూడు దశాబ్దాలుగా కీలక విధుల్లో ఉన్న కురుల్కర్ వాట్సాప్, వీడియో కాల్స్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు గుర్తించి, ఆయనను గత వారం ఎటిఎస్ అరెస్టు చేసింది.



పుస్తక బోధ

హాయ్ ఫ్రెండ్స్!

వేసవి సెలవుల్లో చదివేందుకు నేను కొన్ని పుస్తకాలు సెలెక్ట్ చేసుకున్నా. వాటిని చదువుతున్నా. అప్పుడు అనిపించింది నాకు. పుస్తకం తన గురించి తాను మనకు చెబితే ఎలా ఉంటుందీ అని. ఇదిగో.. ఇలా ఉంటుంది అనిపించింది.

"నేను పుస్తకాన్ని. నాలో ఎన్నో రకాలు ఉన్నాయి. ఎలా అంటే కథల పుస్తకాలు, నవలలు, సైన్సు, ఆత్మకథలు ఇలా చాలా రూపాల్లో ఉన్నాను. నేను మంచి కాలక్షేపానికి ఉపయోగపడతాను. కానీ ఈ కాలపు పిల్లలు ఫోన్ పట్టుకొని వదలడం లేదు. దాని వల్ల ఏం ఉపయోగమో... నాకు తెలీదు. కానీ నన్ను చదివితే తెలివితేటలు పెరుగుతాయి. జీవితంలో ఎలా ఉండాలో అని ఒక అవగాహన వస్తుంది. మంచి, చెడు తెలుస్తుంది. ప్రతి విషయంపై ఒక అనుభవం తెలుస్తుంది. ఎదుటి వారిని ఎలా అర్థం చేసుకోవాలో... సంస్కారం వస్తుంది. అందుకే చెబుతున్నా. పుస్తకాలు చదవండి".



- కె. వరుణ్,
7వ తరగతి,
అరవింద మోడల్ స్కూల్
మంగళగిరి, గుంటూరు జిల్లా.

సెకెండ్ లాంగ్వేజ్



ఓ ఎలుక తన పిల్లల్తో కలిసి విహారానికి బయల్దేరింది. ఇంతలో ఓ గండు పిల్లి ఎదురొచ్చింది. మ్యావ్..మ్యావ్ అంటూ మీదకి దూకబోయింది.


ఎలుక తన పిల్లలతో... "భయపడకండి. నేను ఉన్నాను." అని ధైర్యం చెప్పింది. పిల్లి వైపు తిరిగి 'భౌ..భౌ..' అని అరిచింది. పిల్లి కంగారుపడి పారిపోయింది.


ఎలుక తన పిల్లల వైపు తిరిగి ... 'అందుకే చెప్పాను. సెకెండ్ లాంగ్వేజ్ కూడా ఇంపార్టెంటని' అని అన్నది.



- కె. భవాని,
9 వ తరగతి,
ఎన్ఆర్ఐ గ్లోబల్ హైస్కూలు,
హైదరాబాద్.

బొమ్మరిల్లు





-ఎస్కె మహవీన్,
7వ తరగతి,
అరవింద హైస్కూలు,
కుంచనపల్లి, గుంటూరు జిల్లా.



మా మంచి మాష్టారు

హాయ్ ఫ్రెండ్స్,

నా పేరు కౌశిక్. మా స్కూలు ప్రధానోపాధ్యాయులు బాల సుబ్రమణ్యం సార్ అంటే మాకు చాలా ఇష్టం. ఆయన అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్తారు. ఆకట్టుకునేలా ఆయన మాటలు ఉంటాయి. ఆయనంటే నాకే కాదు, నా స్నేహితులందరికీ ఇష్టం. గేయాలు రాసి మా చేత పాడిస్తారు. కథలు రాసి మాకు చెబుతారు. సందర్భాను సారంగా బొమ్మలు గీయించి మాలో చైతన్యం కలిగిస్తారు. ప్రతి సంవత్సరం మమ్మల్ని విహార యాత్రకు తీసుకుని వెళతుంటారు. అక్కడ వింతలు, విశేషాలు వివరిస్తారు. అట్ట ముక్కలతో బొమ్మలు తయారు చేయిస్తారు. ప్రముఖుల జీవిత చరిత్రలు చెపుతుంటారు. ఇంకో ముఖ్యమైన విషయం. మా సార్ మిమిక్రీ కూడా చేస్తారు. ముఖ్యమైన రోజుల్లో అనేక కార్యక్రమాల్లో మమ్మల్ని పాల్గొనేలా చేస్తారు. అందుకని మా మాష్టారంటే మాకెంతో ఇష్టం.



- కౌశిక్, 4వ తరగతి,
ఎంపీ ప్రాథమిక పాఠశాల, పెన్నలపాడు,
తొట్టంబేడు మండలం, తిరుపతి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మీకోసం

నూనె జిడ్డు బాగా అంటుకున్న పాత్రలను మొదట వేడినీటితో కడగాలి. ఆ తర్వాత అంట్ల సబ్బుతో తోమాలి.



జీవన సౌరభం

దురలవాట్లు మొదట్లో సాలెగూళ్లుగా ఉంటాయి. వాటిని గమనించి త్వరగా తొలగించుకోవాలి. లేకుంటే ఇనుప గొలుసులుగా మారతాయి.

అండమాన్ నర్సమ్మకు అంతర్జాతీయ ఖ్యాతి

శాంతి థెరిసా లక్రా ... ఓ మామూలు నర్సు. అండమాన్ నికోబార్ దీవుల్లోని ఓ ఆదివాసి తెగ ఆరోగ్య సంరక్షణ కోసం తన జీవితాన్నే త్యాగం చేశారు. రెండు దశాబ్దాల్లో ఆమె చేసిన సేవలకు గాను భారతీయ ప్రభుత్వం 'ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు', 'పద్మశ్రీ' బిరుదులతో సత్కరించింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే 'అస్తర్ గార్డియన్స్ గ్లోబల్ నర్సింగ్ అవార్డు-2023 ఫైనల్ జాబితాలో ఆమె చోటు దక్కించుకున్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవమైన ఈ రోజు ఆ అవార్డు ప్రకటన లండన్‌లో జరుగుతోంది.

ఈ రోజు ప్రకటించే అవార్డుల ఉత్సవంలో శాంతితో పాటు భారత మూలాలున్న కేరళలో జన్మించిన ఐర్లాండ్‌కు చెందిన నర్సు జిన్సీ జెర్రీ కూడా షార్ట్ లిస్ట్‌లో ఉన్నారు.



శాంతి విధులు చేపట్టిన మూడేళ్లకు ... అంటే 2004లో సునామీ దెబ్బకు అండమాన్ దీవులు చిగురుటాకులా వణికిపోయాయి. 'సునామీ వల్ల ఆదివాసీలు నివసించే డుంగాంగ్ క్రీక్ ప్రాంతం తుడిచి పెట్టుకుపోయింది. దీంతో మేమంతా చాలా దూరం ప్రయాణించి అడవిలోకి వెళ్లి తాత్కాలిక గుడారాలు వేసుకుని జీవించాం. చాలా రోజులపాటు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. సునామీ తనతో పాటు అనేక అంటువ్యాధులను మోసుకొచ్చింది. మందులు దొరకడం చాలా కష్టమైంది. తెగవాసులకు తక్షణ ఔషధాలు పంపమని వైద్య కేంద్రాలకు సందేశాలు పంపేదాన్ని. ఆ దూతలు సుమారు 12 నుంచి 15 కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లేవారు. రోజులు చాలా కష్టంగా గడుస్తున్న ఆ సందర్భంలోనే ఓ గర్భిణీ బిడ్డను కన్నది. ఆ శిశువు కేవలం 900 గ్రాముల బరువే ఉంది. వైద్య సదుపాయాలు లేని అక్కడ తల్లీబిడ్డను రక్షించడం కష్టతరమైన విషయం. కాని నేను అలా అనుకోలేదు. అత్యవసర పరిస్థితుల్లో అవలంబించే 'కంగారు తల్లి చికిత్స'ను ప్రారంభించాను. వెచ్చదనం కోసం కొన్ని కట్టెలతో మంట ఏర్పాటు చేశాను. కమ్యూనికేషన్ సౌకర్యాలు మెరుగుపడిన వెంటనే మేము ఉంటున్న ప్రాంతానికి చార్టెడ్ హెలికాప్టర్‌ను పంపమని అధికారులను అభ్యర్థించాను. తల్లీ బిడ్డను ఎలాగైనా బతికించుకోవాలని ఎంతో తపన పడ్డాను. ఆరు నెలల చికిత్స తరువాత బిడ్డ క్షేమంగా ఇంటికి తిరిగివచ్చింది. అలా సునామీ సమయంలో ఒక్క రాత్రే నాలుగు ప్రసవాలు చేశాను. ఒక్కోటి ఒక్కో అనుభవం' అంటూ అప్పటి సంఘటనను గుర్తుచేసుకుంటారు శాంతి.

కన్నబిడ్డను వదిలి ..

ఇతరుల బిడ్డల కోసం ఇంతలా తపించే శాంతికి తన కన్నబిడ్డకు కడుపునిండా అన్నం పెట్టడానికి సమయం ఉండేది కాదు. దీంతో బిడ్డ పోషకాహార లోపంతో చాలా ఇబ్బంది పడేవాడు. భర్త వ్యాపారరీత్యా మరో ఐలాండ్‌లో ఉండేవారు. రోజూ అక్కడి నుంచి ప్రయాణించడం చాలా కష్టమయ్యేది. ఆమె బాధను అర్థం చేసుకున్న అత్తవారింటి కుటుంబం బిడ్డ సంరక్షణ బాధ్యతలు తీసుకున్నారు. ఇక అప్పటి నుంచి భర్త సహకారంతో తన పూర్తి కాల సమయం రోగుల సేవలోనే గడిపారు శాంతి. 'మూడేళ్ల పాటు బిడ్డను చూడకుండా కుటుంబానికి దూరంగా ఓంగీ తెగవారితోనే ఉండిపోయాను' అంటూ చెబుతున్నప్పుడు ఆమె కళ్లల్లో కన్నీటి పొర కనిపిస్తోంది.

దట్టమైన అడవుల్లో ...

ప్రమాదకర పరిస్థితుల్లో ఓంగీ తెగ వాసులు తమ స్థావరాలను మార్చుకుంటూ దట్టమైన అడవిలోకి వెళ్లిపోయేవారు. దీంతో వాళ్లను వెతుక్కుంటూ సముద్రతీరం వెంబడి గంటల తరబడి కాలినడకన ప్రయాణించేవారు శాంతి. 'వారికి ఆరోగ్య సంరక్షణ, పునరావాసం కల్పించడం కోసం ఒక్కోసారి నా ప్రయాణం దట్టమైన అడవిగుండా సాగేది. కొండలు, గుట్టలు ఎక్కుతూ.. వాగులు, వంకలు దాటుకుంటూ వెతికేదాన్ని. ఎటువంటి సాయం లేకుండా ఎక్కడో దూరంగా వారిని అలా వదిలి వేయడం నాకు ఇష్టం ఉండేది కాదు' అంటూ ఆమె చెబుతున్నప్పుడు బిడ్డ సంరక్షణలో ఓ అమ్మ పడే తపన కనిపిస్తుంది.

ఐదేళ్లపాటు ఓంగీ తెగకు వైద్యసేవలు అందించిన శాంతి బ్లైర్ తీరప్రాంతంలో ఉన్న జిబి పాంట్ హాస్పటల్‌కు 2006లో బదిలీ అయ్యారు. అక్కడ కూడా ఆమె సేవలు ఆదివాసీల ఆరోగ్య సంరక్షణకే కేటాయించారు. 'నాతో పాటు నియమించిన నర్సుల బృందం 24/7 వారి సేవలోనే గడిపేవాళ్లం. ఓసారి ఓ అమ్మాయి వచ్చి నా కాళ్లకు దండం పెట్టింది. ఆ పాప సునామీ సమయంలో నేను ప్రసవం చేసిన బిడ్డ అని తెలిసి చాలా సంతోషమేసింది. కోవిడ్ సమయంలో కూడా వివిధ ఆదివాసీ ప్రాంతాలకు వెళ్లేవాళ్లం. వెళ్లిన వాళ్లం తిరిగి వస్తామన్న నమ్మకం కూడా ఉండేది కాదు. అంత ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించేవాళ్లం. మేము ఇచ్చిన మద్దతుతో చాలామంది వైద్యం చేయించుకునేందుకు ముందుకు వచ్చేవాళ్లు. ఆదివాసీలతో మాట్లాడేందుకు మా బృందం నుంచి నేనే ముందుకు వచ్చేదాన్ని. ఓంగీల నుంచి దూరంగా వచ్చేసినా ఆదివాసీలకు సేవ చేయడమంటే చాలా ఇష్టంగా ఉండేది. వారికి భాష రాదు.. వారి సంస్కృతి మనకు అర్థం కాదు. మనలాంటి వాళ్లతో మాట్లాడేందుకే ముందుకు రారు. అటువంటి వారికి వైద్య సేవల గురించి అవగాహన కల్పించేదాన్ని. క్రమంగా ఆదివాసీ మహిళలు ఆరోగ్యకరమైన బిడ్డలను ప్రసవిస్తున్నారు. ఒకప్పుడు కేజీ బరువు కూడా లేని పిల్లలను ప్రసవించడం చూసిన నేను ఇప్పుడు రెండు నుంచి మూడు కేజీల బరువుతో పిల్లలు పుడుతుంటే చాలా సంతోషంగా ఉంటుంది. వారిలో ఈ మార్పు ఒక్క రోజులో రాలేదు. ఎంతో ఓపిక, సహనంతో ఇది సాధించాం' అంటున్న శాంతి పేరు ఈ రోజు లండన్‌లో జరిగే అవార్డు కార్యక్రమంలో ప్రతిధ్వనించాలని మనసారా కోరుకుందాం.



శాంతి థెరిసా లక్రా

జిన్సీ జెర్రీ

'ఉస్తాద్ భగత్‌సింగ్' ఫస్ట్‌లుక్




హీరో పవన్ కల్యాణ్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే అదిరిపోయే ఆల్బమ్ రెడీ అవుతోందని అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. తాజాగా చిత్రంలో పవన్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. పవన్ స్టైలిష్ మాస్ లుక్‌లో నెట్‌లో ట్రెండింగ్ అవుతోంది. కొన్ని గంటల వ్యవధిలో చిత్రం ఫస్ట్ గ్లింప్స్ లాంచ్ చేశారు. ఉస్తాద్ భగత్‌సింగ్ పాత్రలో పోలీస్‌గా కనిపిస్తున్నారు. ఎవరికో వార్నింగ్ ఇస్తూ కనిపించారు. పవన్ కల్యాణ్ మరోవైపు సుజిత్ దర్శకత్వం వహిస్తున్న ఓజీ షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాడు. కల్యాణ్ ఒకదాని తర్వాత మరొక షెడ్యూల్ ప్లాన్ చేసుకుంటూ చిత్రాలు తీస్తున్నారు.



జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం

టాలీవుడ్ యువ హీరో పంజా వైష్ణవ్ తేజ్ నటిస్తోన్న తాజా చిత్రం PVT4. శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకత్వంలో పక్కా మాస్ యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రీలీల, బీస్ట్ ఫేం అపర్ణా దాస్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ టీంలోకి అపర్ణాదాస్‌కు స్వాగతం పలుకుతూ.. ఆమె వజ్ర కాళేశ్వరి దేవి పాత్రలో కనిపించబోతుందని తెలియజేశారు మేకర్స్. కోలీవుడ్ యాక్టర్ కమ్ టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నట్లు తెలిపారు. వాథి/ సార్ సినిమాలో కంపోజ్ చేసిన ఆయన ట్రాక్స్ ఎలా ఉంటాయో ప్రేక్షకులకు తెలిసిందే. ప్రాజెక్టును సితార ఎంటర్‌టైన్ మెంట్స్- ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ప్రొడక్షన్ నంబర్ 16గా తెరకెక్కుతున్న ఈ మూవీని సంక్రాంతి కానుకగా విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ మూవీని నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.

జులై 7న 'రంగబలి'




హీరో నాగశౌర్య చేస్తున్న కొత్త సినిమా 'రంగబలి'. ఎస్.ఎల్.వి. సినిమాస్ బ్యానర్‌లో సుధాకర్ చెరుకూరి నిర్మించిన సినిమాతో పవన్ బాసింశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. సినిమా షూటింగ్ పూర్తి పూర్తి అయ్యింది. ఈ నేపథ్యంలో చిత్రం జులై 7న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా నాగశౌర్య ట్రెండీ గెటప్‌తో ఉన్న పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కానీ కథ ఏ జోనర్‌తో తెలపలేదు. సిహెచ్ పవన్ సంగీతాన్ని అందిస్తున్నారు. దివాకర్ మణి సినిమాటోగ్రాఫర్ కాగా కార్తీక్ శ్రీనివాస్ ఎడిటర్, ఎ.ఎస్. ప్రకాశ్ ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

9 ఏళ్ల తరువాత..



తెలుగు, తమిళం, మలయాళం ఇండస్ట్రీలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన మీరాజాస్మిన్ 9 ఏళ్ల తరువాత మళ్లీ హీరోయిన్‌గా రాబోతున్నారు. తాజా సమాచారం ప్రకారం ప్రస్తుతం ఆమె తమిళంలో ఓ సినిమా చేసేందుకు సిద్ధమయ్యారు. ఇందులో నయనతార కూడా నటిస్తున్నట్లు తెలుస్తోంది. వైనాట్ స్టూడియోస్ పతాకంపై శశికాంత్ మెగాఫోన్ పట్టి నిర్మిస్తున్న చిత్రం టెస్ట్ క్రికెట్ నేపథ్యంలో రూపొందుతోందని సమాచారం. ఇందులో మాధవన్, సిద్దార్థ్, నయనతార ప్రధాన పాత్రల్లో నటించనున్నారు. గాయని శక్తి శ్రీ సంగీత దర్శకురాలిగా మీరా జాస్మిన్ కనిపించనున్నారు.

'ఇండియన్-2' పైనే ఫోకస్



రామ్‌చరణ్‌తో తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్' చిత్ర క్లైమాక్స్ సన్నివేశాలను ఇటీవల హైదరాబాద్‌లో చిత్రీకరించారు. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన సెట్‌లో 1200 మందికిపైగా ఫైటర్లు, జూనియర్ ఆర్టిస్టుల నేపథ్యంలో ఈ కీలక సన్నివేశాల్ని తెరకెక్కించారు. తాజాగా ఈ క్లైమాక్స్ సన్నివేశాల చిత్రీకరణ పూర్తయిందని దర్శకుడు శంకర్ ట్వీట్ చేశారు. 'ఎలక్ట్రిఫైయింగ్ క్లైమాక్స్ పూర్తయింది. ఇకపై ఫోకస్ అంతా ఇండియన్-2 పైనే! బుధవారం నుంచి సిల్వర్ బులెట్ సీక్వెన్స్‌లో నిమగ్నం' అని పోస్ట్ చేశారు. కమల్‌హాసన్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రమిది. ఇప్పటికే ఈ చిత్రం చిత్రీకరణ 50 శాతం పూర్తయింది. ఇటీవల తిరుపతి, టోక్యో ప్రాంతాల్లో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించారు. దాదాపు 27 ఏళ్ల తర్వాత భారతీయుడు చిత్రానికి సీక్వెల్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు శంకర్. కాజల్, రకుల్‌ప్రీత్ సింగ్ నాయికలు.



'హరోం హర' వీడియో విడుదల

సుధీర్ బాబు తాజా చిత్రం 'హరోం హర'. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మిస్తున్నారు. 'ది రివోల్ట్' అనేది సినిమా ట్యాగ్‌లైన్. ఈ రోజు సుధీర్‌బాబు పుట్టినరోజు సందర్భంగా గురువారం చిత్రం నుంచి ఓ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్ర కథ 1989లో చిత్తూరు జిల్లా కుప్పంలో జరుగుతుంది. గ్లింప్స్ ద్వారా ఈ ఏడాది డిసెంబర్ 22న ఈ చిత్రాన్ని విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.

బౌలింగ్‌లో చాహల్ బ్యాటింగ్‌లో జైస్వాల్ రికార్డులు

- **కోల్‌కతాపై తొమ్మిది వికెట్ల తేడాతో రాజస్తాన్ గెలుపు**



కోల్‌కతా: బౌలింగ్‌లో యజ్ఞేంద్ర చాహల్.. బ్యాటింగ్‌లో యశస్వి జైస్వాల్ రికార్డులు నెలకొల్పడంతో రాజస్తాన్ జట్టు 9 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత చాహల్ స్పిన్ మాయాజాలానికి కోల్‌కతా జట్టు నిర్ణీత నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్లు 149పరుగులు చేసింది. ఛేదనలో రాజస్తాన్ ఓపెనర్ జైస్వాల్ రికార్డు అర్ధసెంచరీతో మెరవడంతో ఆ జట్టు 13.1 ఓవర్లలో వికెట్ నష్టపోయి 151పరుగులు చేసి ఘన విజయం సాధించింది. దీంతో రాజస్తాన్ జట్టు పాయింట్ల పట్టికలో 3వ స్థానానికి ఎగబాకి ప్లే-ఆఫ్ ఆశలు సజీవం చేసుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతాకు ఓపెనర్ జేసన్ రాయ్(10) మరోసారి నిరాశపరిచాడు. ఆ తర్వాత గుర్బాజ్(18) కూడా త్వరగా పెవీలియన్‌కు చేరడంతో ఆ జట్టు 29పరుగులుకే 2వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో వెంకటేశ్ అయ్యర్ అర్ధసెంచరీకి తోడు కెప్టెన్ నితీశ్ రాణా(22) కొద్దిసేపు క్రీజ్‌లో పాతుకుపోయారు. వీరిద్దరినీ చాహల్ పెవీలియన్‌కు పపండం, ఆ తర్వాత శార్దూల్, రింకూలను కూడా ఔట్ చేయడంతో కోల్‌కతా జట్టు కోలుకోలేకపోయింది. ఆండీ రస్సెల్(10), రింకూ సింగ్(16), రెండంకెల స్కోర్ చేయగా.. శార్దూల్(1), నరైన్(6) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. చాహల్‌కు నాలుగు, బౌల్ట్‌కు రెండు, సందీప్ శర్మ, ఆసిఫ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో రాజస్తాన్ ఓపెనర్ జైస్వాల్(98నాటౌట్; 47బంతుల్లో 13ఫోర్లు, 5సిక్సర్లు), సంజు శాంసన్(48నాటౌట్; 29బంతుల్లో 2ఫోర్లు, 5సిక్సర్లు) మ్యాచ్‌ను ముగించారు. మరో ఓపెనర్ జాస్ బట్లర్(0)ను ఆండీ రస్సెల్ రనౌట్ చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జైస్వాల్‌కు లభించింది.

చాహల్ రికార్డు

యజ్ఞేంద్ర చాహల్ ఐపిఎల్‌లో ఓ రికార్డును తన పేర లిఖించుకున్నాడు. ఐపిఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా చాహల్ నిలిచాడు. కోల్‌కతా కెప్టెన్ నితీశ్ రాణాను ఔట్‌చేసి ఐపిఎల్‌లో అత్యధిక వికెట్లు(184వికెట్లు) తీసిన బౌలర్‌గా నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డు వెస్టిండీస్‌కు చెందిన డ్వైన్ బ్రేవో (183 వికెట్లు) పేరిట ఉండేది. చాహల్ 143మ్యాచుల్లోనే 184వికెట్లు తీశాడు. కోల్‌కతాపై 4ఓవర్లలో 25పరుగులిచ్చి 4వికెట్లు తీసి 187 వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. అలాగే ఈ సీజన్ -16లోనూ 23 వికెట్లతో పర్పుల్ క్యాప్ అందుకున్నాడు. ఇక ఐపిఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో పియూష్ చావ్లా(ముంబయి ఇండియన్స్- 174 వికెట్లు), అమిత్ మిశ్రా (లక్నో సూపర్‌జెయింట్స్- 172 వికెట్లు), ఆ తర్వాత రవిచంద్రన్ అశ్విన్ (రాజస్తాన్ రాయల్స్-171వికెట్లు) టాప్-5లో ఉన్నారు.

13బంతుల్లోనే జైస్వాల్ అర్ధసెంచరీ

రాజస్తాన్ యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ 13 బంతుల్లోనే అర్ధసెంచరీ చేసి రికార్డు నెలకొల్పాడు. కోల్‌కతాపై జైస్వాల్ 13బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లు సాయంతో 50పరుగులు చేశాడు. దీంతో ఐపిఎల్ చరిత్రలో వేగంగా అర్ధసెంచరీ చేసిన తొలి బ్యాటర్‌గా జైస్వాల్ రికార్డు సృష్టించాడు. అంతకుముందు ఈ రికార్డు కేఎల్ రాహుల్ ఢిల్లీపై, పాట్ కమ్మిన్స్‌ముంబయి ఇండియన్స్‌పై 2022లో 14బంతుల్లోనే అర్ధసెంచరీ చేశారు. తాజాగా ఆ రికార్డును జైస్వాల్ అధిగమించాడు.

స్కోర్‌బోర్డు..

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్: జేసన్ రాయ్ (సి)హెట్‌మైర్ (బి)బౌల్ట్ 10, గుర్బాజ్ (సి)సందీప్ శర్మ (బి)బౌల్ట్ 18, వెంకటేశ్ అయ్యర్ (సి)బౌల్ట్ (బి)చాహల్ 57, నితీశ్ రాణా (సి)హెట్‌మైర్ (బి)చాహల్ 22, ఆండీ రస్సెల్ (సి)అశ్విన్ (బి)ఆసిఫ్ 10, రింకూ సింగ్ (సి)రూట్ (బి)చాహల్ 16, శార్దూల్ (ఎల్‌బి) చాహల్ 1, అనుకుల్ రాయ్ (నాటౌట్) 6, సునీల్ నరైన్ (సి)రూట్ (బి)సందీప్ శర్మ 6, అదనం 3. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 149పరుగులు. **వికెట్ల పతనం:** 1/14, 2/29, 3/77, 4/107, 5/127, 6/129, 7/140, 8/149 **బౌలింగ్:** బౌల్ట్ 3-0-15-2, సందీప్ శర్మ 4-0-34-1, అశ్విన్ 4-0-32-0, రూట్ 2-0-14-0, చాహల్ 4-0-25-4, ఆసిఫ్ 3-0-27-1.

రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: జైస్వాల్ (నాటౌట్) 98, బట్లర్ (రనౌట్) రస్సెల్ 0, సంజు శాంసన్ (నాటౌట్) 48, అదనం 5. (13.1ఓవర్లలో వికెట్ నష్టానికి) 151పరుగులు. **వికెట్ల పతనం:** 1/30 **బౌలింగ్:** నితీశ్ రాణా 1-0-26-0, హర్షిత్ రాణా 2-0-22-0, శార్దూల్ ఠాకూర్ 1.1-0-18-0, వరణ్ చక్రవర్తి 3-0-28-0, సునీల్ నరైన్ 2-0-13-0, సుయాశ్ శర్మ 3-0-22-0, అనుకుల్ రాయ్ 1-0-20-0.

భారత్‌కు సంక్లిష్టం

ఎఎఫ్‌సి ఆసియాకప్ ఫుట్‌బాల్ టోర్నీ డ్రా విడుదల



దోహా: ఈ ఏడాది జరిగే ఎఎఫ్‌సి ఆసియాకప్-2023 ఫుట్‌బాల్ టోర్నీలో భారత్‌కు క్లిష్టమైన గ్రూప్‌లో చోటు దక్కింది. కతారా ఒపేరా హౌస్‌లో జరిగిన ఎఎఫ్‌సి టోర్నీ గ్రూప్స్‌లో భారత్ బిలో చోటు దక్కింది. ఇదే గ్రూప్‌లో పటిష్ట సిరియా, ఉజ్బెకిస్తాన్, ఆస్ట్రేలియా జట్లు ఉన్నాయి. భారత జట్టు తొలిసారి వరుసగా రెండోసారి ప్రధాన టోర్నీకి అర్హత సాధించింది. అర్హత టోర్నీలో భారత్ హాంకాంగ్‌పై గెలిచి ఎఎఫ్‌సి ప్రధాన టోర్నీకి అర్హత సాధించిన విషయం తెలిసిందే. దోహా వేదికగా తీసిన డ్రా షెడ్యూల్‌లో అంతర్జాతీయ రిఫరీ యోషిమి యమషిత, మాజీ ఫుట్‌బాల్ ఆటగాడు టిమ్ కాహిల్, హసన్ అల్ హెడోస్, పార్క్ జీ-సింగ్, సర్వర్ జెపరోవ్, సన్ వెన్ మరియు భారత మహిళలజట్టు కోచ్ మేమోల్ రాకీ పాల్గొన్నారు. భారత్ 1964, 1984, 2011, 2019లలో ప్రాతినిధ్యం వహించగా.. మొత్తం ఆరు గ్రూపుల్లో 24జట్లు టైటిల్‌కై పోటీ పడనున్నాయి.

ఎఎఫ్‌సి ఆసియాకప్-2023 గ్రూప్‌లు..

గ్రూప్-ఏ : కతార్, చైనా, తజికిస్తాన్, లెబనాన్
గ్రూప్-బి : ఆస్ట్రేలియా, ఉజ్బెకిస్తాన్, సిరియా, ఇండియా
గ్రూప్-సి : ఇరాన్, యుఏఇ, హాంకాంగ్, పాలస్తీనా
గ్రూప్-డి : జపాన్, ఇండోనేషియా, ఇరాక్, వియత్నాం
గ్రూప్-ఇ : కొరియా, మలేషియా, జోర్డాన్, బహ్రెయిన్
గ్రూప్-ఎఫ్: సౌదీ అరేబియా, థాయ్‌లాండ్, కిర్గిజ్ రిపబ్లిక్, ఒమన్

ఐపిఎల్‌లో నేడు..

ముంబయి × గుజరాత్
(వేదిక: ముంబయి; రా.7.30గం॥లకు)

పాయింట్ల పట్టిక

ఫ్రాంచైజీ	మ్యా	గె	ఓ	ర	పా	నె.ర.
గుజరాత్	11	8	3	0	16	+0.95
చెన్నై	12	7	4	1	15	+0.49
రాజస్తాన్	12	6	6	0	12	+0.63
ముంబయి	11	6	5	0	12	-0.25
లక్నో	11	5	5	1	11	+0.29
బెంగళూరు	11	5	6	0	10	-0.34
కోల్‌కతా	11	4	7	0	10	-0.35
పంజాబ్	11	5	6	0	10	-0.44
హైదరాబాద్	10	4	6	0	8	-0.47
ఢిల్లీ	11	4	7	0	8	-0.60

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర: నెట్‌రన్‌రేట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68